నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
బుధవారం నవంబర్ 27, 2024
www.navatelangana.com

మండలంలో ఎర్రజెండా ఎగురవేయాలి

మహాసభలో జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య నూతన కమిటీ ఎన్నిక..



నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో సీపీఐ(ఎం) మండల మూడవ మహాసభ గ్రామ కార్యదర్శి బోడిగే సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య, కడియాల మనోహర్‌లు హాజరై పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా నాయకులు సమ్మయ్య మాట్లాడుతూ మండలంలో గ్రామ గ్రామాన ఎర్రజెండా ఎగురవేసే విధంగా ప్రతి ఒక్క నాయకుడు పనిచేయాలన్నారు. దేశంలో మతాలను రెచ్చగొట్టే విధంగా బిజెపి పాలన కొనసాగుతుందన్నారు. సీపీఐ(ఎం) పార్టీ ప్రశ్నించే విధంగా ఉంటుంది కాని పదవులను కోరుకోదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సంవత్సరం కావస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు ఉందన్నారు. పాలకులు ప్రజలను ఆకర్షించడానికి పథకాలను పెట్టి మోసం చేస్తున్నారని విమర్శించారు. సీపీఐ(ఎం) పార్టీ అనేక ప్రజా ఉద్యమాలను చవిచూసిన పార్టీ ప్రజా ఉద్యమాలు పార్టీకి కొత్త కాదని, మండలంలో ఉద్యమాలు చేసే సమయం వచ్చే అవకాశం ఉందని, ప్రతి నాయకుడిని కలుపుకొని పోయి పార్టీ ఎదుగుదలకు సహకరించాలన్నారు. . సీపీఐ(ఎం) మండల మహాసభలో నూతన మండల కార్యదర్శిగా కడియాల మనోహర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ తీర్మానించింది. కమిటీ సభ్యులుగా బోడిగె సమ్మయ్య, విస్లావత్ రవి, లింగయ్య, ఖల్నాయక్, వీరాచారి, సారయ్య, నెహ్రూ, రాములును ఎన్నుకున్నట్లు బాధ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, రైతు కూలి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



నవతెలంగాణ-పర్వతగిరి

ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో హార్టికల్చర్ ప్లాంటేషన్ పనిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి మొక్కలు నాటారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో మాలోతు శంకర్‌నాయక్, ఎంపీవో పాక శ్రీనివాస్, ఏపీవో సుశీల్ కుమార్, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి మొహినోద్దీన్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రచించిన రూపకర్త బీఆర్ అంబేద్కర్

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



నవతెలంగాణ-వర్ధన్నపేట

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు కల్పించిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడిందని, సామాజిక న్యాయం విలువలకు పెద్దపీటవేసి ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన రూపకర్తలను సేవలు మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజిరెడ్డి నాయకులు పోశాల వెంకన్న, సతీష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్‌కుమార్, స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి

ఐద్వా, ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశంలో స్త్రీల జీవితాలను అల్లకల్లోలం చేస్తూ లైంగిక వేధింపులకు హింసలకు పాల్పడుతున్న మతోన్మాద శక్తులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని ఐద్వా వరంగల్ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల అన్నారు. మంగళవారం మహిళా హింస వ్యతిరేక దిన సదస్సును నగరంలోని కృష్ణ కళాశాలలో ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల మాట్లాడుతూ ఆసియా దేశంలో మహిళలపై హింస ఎక్కువగా ఉంటుందన్నారు. దేశంలో మహిళలపై, విద్యార్థినిలపై, పసిపిల్లల నుండి ముసలి వాళ్ళ వరకు వయసుతో తేడా లేకుండా స్త్రీలపై హింసలకు పాల్పడుతున్న వారందరిని శిక్షించాలని 1999లో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళా ఉద్యమాల వల్ల కొన్ని చట్టాలు వచ్చినప్పటికీ వాటిని అమలు పరచడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. స్త్రీలకు సమాన అవకాశాలు కల్పించాలని, గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు, కుటుంబం నుండి పబ్లిక్ స్థలాలలో పనిచేసే మహిళల వరకు లైంగిక వేధింపులు ఆగడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి మహిళలపై జరుగుతున్న దాడులను, హింసలను అరికట్టాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ శరదతి మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుంచే సమాజంలో స్త్రీలపై జరుగుతున్న దాడులు హింసపై అవగాహన తెలుసుకోవాలన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని కోరారు. స్త్రీలు అన్ని పనులలో నేర్పరితనం కలిగి ఉండి, తమను తాము రక్షించు కోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు విజయ జిల్లా సహాయ కార్యదర్శి అనిత ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్, ఈశ్వర్ ఎన్ఎస్ఎస్ అధికార ప్రతినిధి వనమాల ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

పీడీ చట్టం కింద నాటు సారా నేరస్తుల నిర్బంధం

నవతెలంగాణ-వరంగల్/నర్సంపేట

నాటు సారా అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు నేరస్తులపై పిడి చట్టం ప్రయోగించి వారిని చర్లపల్లి సెంట్రల్ జైలులో నిర్బంధించారు. ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాటు సారా నిర్మూలించడం కొరకు విస్తృతమైన దాడులు చేస్తున్నారు. అయినప్పటికిని కొందరు వ్యక్తులు తమ ప్రవర్తన మార్చుకోకుండా మళ్లీ మళ్లీ నాటు సారా తయారీ, రవాణా, అమ్మకాలకు పాల్పడుతన్నారు. వరంగల్ జిల్లా పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన ధరావత్ ధన్ సింగ్, నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నెక్కొండ మండలం చెరువు ముందరి తండాకు చెందిన బానోతు సరియా అనే వ్యక్తులు తరచుగా నాటు సారా తయారీ, రవాణా, అమ్మకం చేస్తూ పట్టుబడినారు. ఇలాంటి వ్యక్తులు తమ ప్రవర్తనను మార్చు కోవడం లేనందున వీరిపై నమోదైన కేసుల వివరాలతో వరంగల్ రూరల్ జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్ జిల్లా కలెక్టర్‌కి నివేదిక సమర్పించగా జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ఈ పీడీ చట్టం కింద నిందితులను నిర్బంధించడానికి కృషిచేసిన జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళీధర్, పరకాల సీఐ, తాతాజీ, నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి, స్టేషన్ల ఎస్సైలు, సిబ్బందిని ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు అభినందించారు.

కట్టుకాలువ పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన..



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం బండవుతాపురం గ్రామ సమీపంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కట్టు కాలువ మరమ్మతుల పనులకు రెండు దఫాలుగా రూ.16లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఉపాధి హామీ కూలీలతో కాసేపు మాట్లాడారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజిరెడ్డి, పోశాల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు శ్రీపాద సతీష్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి..

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

సైన్స్ ఫేయిర్ ద్వారా విద్యార్థుల ప్రతిభాపాటవాలు వెలికి తీయవచ్చు..

ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు

జిల్లా సైన్స్ ఫేయిర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి





నవతెలంగాణ-నర్సంపేట:

వరంగల్ జిల్లా స్థాయి సైన్స్‌ఫేయిర్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నర్సంపేటలోని శివాని పబ్లిక్ స్కూల్‌లో మూడురోజుల పాటు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, అలుగుబెల్లి నర్సిరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి, వనరుల పెంపునకు సైన్స్ దోహదం చేస్తుందన్నారు. సైన్స్ ఫేయిర్ లాంటి ఎగ్జిబిషన్లు నిర్వహించడం వల్ల విద్యార్థులలోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందన్నారు. బాలలు అనారోగ్యం బారిన పడకుండా సేంద్రీయ వ్యవసాయం ద్వారా తయారైన ఆహారం తినాలని తెలిపారు. భారతదేశం వ్యవసాయ ప్రధాన దేశమని, నూతన టెక్నాలజీని విద్యార్థులు ఆవిష్కరించి భావి శాస్త్రవేత్తలుగా తయారై ఉత్పత్తిని పెంపొందించే పనిముట్లు, వంగడాలను కనిపెట్టాలని కోరారు. అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దకృథాన్ని పెంపొంది ంచుకోవాలని, సైన్స్ ఫేయిర్ ద్వారా విద్యార్థుల్లోని అంతర్గత నైపుణ్యాలు వెలికి వస్తాయన్నారు. ఈదిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను శాస్త్రీయ దృక్పథంపై అవగాహన పెంపొందించడానికి తీర్చిదిద్దాలని సూచించారు. పాఠశాలల్లో కూడా తాము నేర్చుకున్న విషయాల పైన మిగతా విద్యార్థులకు తెలియజేయాలని కోరారు. భారతదేశ అభివృద్ధి, శాస్త్ర సాంకేతికత వల్లనే సాకారం అవుతు ందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే శాస్త్రీయ విషయాలపైన ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ విషయాల పైన ఆసక్తి పెంపొందించుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్ర సాంకేతికతపైన విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్లు, ఇన్‌స్పైయిర్ కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంస నీయమన్నారు. సైన్స్ ఫెయిర్ వలన విద్యార్థులలోని ప్రతిభా పాటవాలని వెలికి తీయవచ్చని, వారిలో నైపుణ్యాలను పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్ ఒక మంచి అవకాశమన్నారు. ఈకార్య క్రమంలో ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి , వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్, జిల్లా పరిషత్ సీఈవో రాం రెడ్డి, సీపీవో గోవిందరాజన్, ఆర్‌డిఓపి ఉమారాణి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాలేజీయేట్ ఎడ్యుకేషన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, దుగ్గొండి తహసిల్దార్ రవిచంద్రారెడ్డి, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు కొల్లూరి ఫ్లోరెన్స్, ఉండ్రాతి సుజన్ తేజ, కె.సుభాష్, నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య, శివాని పబ్లిక్ స్కూల్ మోతే సమ్మిరెడ్డి, కరస్పాండెంట్ రాహుల్ వర్మ, ట్రస్మా నాయకులు నాగార్జునరెడ్డి, రమేష్, నిర్వహణ కమిటీ సభ్యులు పట్టాభి, వివిధ కమిటీల బాధ్యులు, ప్రెస్ కమిటీ కన్వీనర్ ఎల్.సుధాకర్ రావు, కో-కన్వీనర్ పిన్నింటి బాలాజీరావు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 147 ఇన్‌స్పైయిర్ ప్రాజెక్టులను, 450కి పైగా ఆర్‌బీవీ ఎగ్జిబిట్లను విద్యార్థులు ప్రదర్శించారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చేసిన ప్రారంభ నీత్యం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. శివాని పబ్లిక్ స్కూల్ విద్యార్థులు స్వాగతం నృత్యాన్ని చేశారు. మొదటిరోజు 1500 మందికి పైగా విద్యార్థులు సైన్స్ ఫేయిర్‌ను సందర్శించారు. 27న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సందర్శకులు వీక్షించడానికి తరలిరావాలని డీఈవో మామిడి జ్ఞానేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్‌లు కోరారు.

రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పెంపొందించుకోవాలి..

కలెక్టర్ డాక్టర్ సత్యశారద

కేంద్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-వరంగల్

భావిభారత పౌరులైన విద్యార్థులు రాజ్యాంగ స్ఫూర్తిని తెలుసుకోవడంతో పాటుగా పాటిస్తూ ముందుకు సాగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా సూచించారు. రాజ్యాంగం ఆమోదింపబడి 75 ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా వేడు కలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఈస్ఫూర్తి పెరుగుతుందని ఆమె కొనియాడారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ ఆధ్వర్యంలోని ఏవీవీ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవ ఛాయా చిత్ర ప్రదర్శనకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. వ్యాసరచన, వక్తృత్వ వికాస సహ వివిధ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన అనంతరం సభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారత ప్రత్యేకత అని, రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పాటించడమే కాకుండా ఇతరులు నిర్వర్తించేలా సైతం చేయాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతదేశం ప్రత్యేకత అని పేర్కొంటూ మన దేశ రాజ్యాంగం ప్రపంచంలో అనేక దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను దూరంగా ఉంచడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందన్నారు. విద్యార్థులు రాజ్యాంగానికి సంబంధించిన ప్రాథమి క సూత్రాలు, ఆదేశిక సూత్రాలు హక్కులు విధుల గురించి చదవడంతో పాటుగా ఆచరించడంపై సైతం దృష్టి సారించాలని సూచించారు. పౌరులు గా రాజ్యాంగ పరిమితులకు లోబడి ప్రశ్నించే అవకాశం ఈమేరకు ముందుండాలని తెలిపారు. ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్లు విద్యార్థులలో రాజ్యాంగం పట్ల మరింత గౌరవభావం పెంపొందించేందుకు దోహద పడు తాయన్నారు. పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో బూత్ వద్ద విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ ఫోటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమ నిర్వాహకులైన కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు అవడాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఏడాది పాటు వేడుకలు నిర్వహిస్తు న్నదని తెలి యజేశారు. 1949, నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని పేర్కొంటూ, రాజ్యాంగ రచనలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రధాన భూమిక పోషించారన్నారు. అనంతరం కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠికచే భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో పాటుగా వేదికపై రాజ్యాంగ పీఠిక ప్రత్యేకంగా ప్రదర్శింపచేశారు. ఈకార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పీఠికలోని అంశాలతో హాజరైన వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు, కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ అధికారి శ్రీధర్ సూరునేని, డీపీఆర్ఓ ఆయుబ్ అలీ, ఎంఈఓ అశోక్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, వివిధ కాలేజీల బోధన సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి రవాణా కేసులో.. ఇద్దరు నిందితుల అరెస్ట్



నవతెలంగాణ-నర్సంపేట

గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ డి.రాంమూర్తి మాట్లాడుతూ నిందితుల పట్టుకున్న కేసును వెల్లడించారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రానికి చెందిన కిచెన్ వర్క్ చేస్తున్న పుల్లూరి రాజేష్ , గొట్టుల నవీన్ అనే విద్యార్థి ఇద్దరు చిన్న నాటి నుండి స్నేహితులు కొన్నాళ్ల క్రితం హైదరాబాద్ లోని బోడుఉప్పల్ లోని ఒక వాటర్ ప్లాంట్ లో పని చేసేవారని, అక్కడ గంజాయి తాగుడుకు వ్యసనానికి బానిస అయ్యారు. అప్పటి నుండి వీరిద్దరూ తరుచు గంజాయి తాగుతుండేవారు. ఈ ఇద్దరు కలిసి తమ సొంత గ్రామం ఖానాపురం నుండి హైదరాబాద్‌కి వెళ్లి అక్కడ ఒక గుర్తు తెలియని మహిళ వద్ద నుండి గంజాయి కొనుగోలు చేశారు. తిరిగి ఖానాపురం గ్రామానికి వస్తున్నారు. అదే సమయంలో నర్సంపేట పట్టణం మీదుగా మహబూబాబాద్ రోడ్ లో భైరవ వైన్స్ వద్ద వాహనాలు పోలీసులు తనిఖీ చేస్తున్నారు. అనుమానం వచ్చి తనిఖీ చేయగా నిందితుల వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు. 440 గ్రాముల ఎండు గంజాయి, సెల్ ఫోన్, ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం పర్చుకున్నారన్నారు. గంజాయి విలువ రూ. 11వేల విలువ చేయనుందని తెలిపారు. కేసు నమోదు చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపించినట్లు సీఐ చెప్పారు. కేసును చేధించడంలో ప్రతిభ కనబరిచిన సీఐ డి.రమణ మూర్తి, ఎస్ఐ సీహెచ్. రవి కుమార్, హెడ్‌కానిస్టేబుల్ ఎం.బాబు, కానిస్టేబుళ్లు కె.రవి, టి.రమేష్, జి.నాగరాజు, బి.మాన్ సింగ్, రవీందర్, హోంగార్డు సిబ్బందిని వరంగల్ సీపీ అభినందించినట్లు తెలిపారు.

ఏకశిల సంఘం భీమా నగదు అందజేత.



నవతెలంగాణ-సంగెం

మండలంలోని కుంటపల్లి గ్రామంలో ఏకశిలా పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార (పరిమిత)సంఘంలోని సభ్యులుగా ఉన్న చిర్ర యాకయ్య ఇటీవల మృతి చెందారు. నామిని భార్య చిర్ర మరియమ్మకు అభయ నిధి ఇన్సూరెన్స్ తో పాటు ఒక్కటి క్లైమ్, రెండు క్లైమ్, బోనస్, పొదుపు డబ్బులు కలిపి మొత్తం, ఇన్సూరెన్స్ రూ. లక్ష రెండు వందల పందొమ్మిది సంఘ కార్యాలయంలో మంగళవారం ఆర్థిక చేయూత డబ్బులు మృతుని కుటుంబానికి అధ్యక్షుడు కాగితాల జగన్నాథచారికి అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిర్ర మొగిలి, డైరెక్టర్లు చిర్ర ప్రకాష్, చిర్ర చంద్రకాంత్, గాదె ఇంద్రయ్య, చింతాకుల సురేందర్, మాచ పత్రి వీరభద్రయ్య, చిర్ర స్వరాజ్, రావుల శ్రీనివాస్, మెట్టి పెల్లి బాబు, రావుల రమేష్, పెంతల సంపత్,సంఘ గణకుడు కూచన కుమారస్వామిలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

పొలంబాట పనులకు ఎమ్మెల్యే రేవూరి శంకుస్థాపన..



నవతెలంగాణ-సంగెం

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం ఉపాధి హామీ పథకంలో పొలంబాట పనులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసుకున్న కూలీలను సత్కరించారు. ఉపాధి హామీ కూలీల పనిదినాలు, తదితర వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలను 100 రోజుల పనులను పూర్తి చేసుకోవాలని తెలిపారు. పనుల్లేని కూలీలకు ఉపాధి హామీ పనులు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. ఉపాధి పనులపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పనులకు ఎక్కువ మంది కూలీలు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి పనులు చేసే ప్రాంతంలో సౌకర్యాల కల్పన, పని వేళలు తదితర అంశాలపై కూలీలతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో రవీందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, అధికార ప్రతినిధి జనగాం రమేష్, కందకట్ల నరహరి, హరిబాబు మెట్టుపల్లి రమేష్, పాషా, రవికుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐలయ్య, యుగేందర్ రెడ్డి, వల్లేపు కుమార్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం..

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. పర్వతగిరి మండల పరిధిలోని కల్యాణలక్ష్మి, షాదిముభారక్ 39 మంది లబ్ధిదారులకు సుమారు రూ.39 లక్షల 4వేల 524 విలువ గల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం పర్వతగిరి మండల పరిధిలోని పలు గ్రామాలలో అనారోగ్యానికి గురైన వారు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 64 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సుమారు రూ.20 లక్షల 20 వేల 500 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలను అభివద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల వరకు ఉన్న రుణమాఫీని మన ప్రజా ప్రభుత్వం చేసిందన్నారు. రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వం లక్ష్యమన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్‌కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ టి.వెంకటస్వామి, ఎంపిడిఓ శంకర్‌నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రావు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరింత పక్కాగా... ఉపాధి హామీ పథకం..

ఉపాధి హామీతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మేలు

ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి

గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనకరమైన ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మరింత పక్కాగా అమలవుతుందని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఊరిలో పనుల జాతర కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని రాగన్నగూడెం గ్రామంలో ప్రారంభించారు. రూ.3 లక్షల 9వేల ఫామ్ పౌండ్ పనిని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని కొనియాడారు. పేద ప్రజల పక్షాన నిలిచే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని ఉపోద్ఘాటించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఊరిలో పనుల జాతర పనులు విజయవంతంగా అమలవుతాయని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాల్గొని వారికి అండగా ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్, ఏపీఓ కుమార్ గౌడ్, ఏపీఎం ప్రకాష్, పీఆర్ ఏఈ శ్రీప్రియ, ఈఎంసీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమ్యానాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల నాయకులు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, మాచర్ల ప్రభాకర్, మహేందర్‌రెడ్డి, ఉస్మాన్, ఆఫ్రోస్‌ఖాన్, మహమూద్, గౌస్ ఖాన్, కోతి కళ్యాణ్, పీరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
బుధవారం | నవంబర్ 27, 2024 | www.navatelangana.com

సుందరీకరణ పనులను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

కుడా ఆధ్వర్యంలో చేపట్టిన ఎల్కతుర్తి బస్టాండ్ కూడలీ సుందరీకరణ పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం పరిశీలించారు. కరీంనగర్, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల మూడుకూడళ్ల సరిహద్దు ఎల్కతుర్తి మండలాన్ని అందంగా తీర్చిదిద్దడానికి రవాణాశాఖ, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సూచనల మేరకు పనులను ఏ మేరకు చేయాలని పరిశీలించారు. ఎస్సై గోదరిరాజకుమార్‌ను బస్టాండ్ కూడలిలో రాపర్స్ పెట్టి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరణ చేయాలనిఆదేశించారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం చుట్టూ స్థలాన్ని కొలిచి మార్కింగ్ చేయాలన్నారు. భవిష్యత్ లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగుచర్యలు తీసుకోవాలన్నారు. రూ. 2.72 కోట్లతో పనులను చేపట్టనున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కలెక్టర్ వెంట కుడా ప్లానింగ్ అధికారి అజిత్‌రెడ్డి, ఏపీఓ రామ్ రవీందర్‌రావు, ఈఈ భీమ్రావు, డిప్యూటీ ఈఈరఘు, ఏఈఈ వరుణ్,ఎంపీడీవో విజయ్‌కుమార్, తహసిల్దార్ జగత్‌సింగ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్ర సేనారెడ్డి, మాజీ అధ్యక్షులు సుక్కిన సంతాజి, డాక్టర్ రమేష్, బక్కి శ్రీకాంత్, ముప్పు మహేందర్, శనిగరం వెంకటేష్ తదితరులున్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-ఐనవోలు



ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ఇందిరా మహిళా శక్తి, ఉపాధి భరోసా ద్వారా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ మండల పరిధిలోని కక్కిరాలపల్లి గ్రామ సమీపంలో కింద రూ.1.50 లక్షల అంచనా వ్యయంతో కట్టు కాలువ మరమ్మతు పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపనచేశారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సేవలను స్మరించుకుంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 అభ్యర్థులకు మాక్ టెస్ట్

నవతెలంగాణ-సుబేదారి

గ్రూప్-2 రాస్తున్న మైనార్టీ అభ్యర్థులకు తెలంగాణ మైనార్టీ సంక్షేమ శాఖ, మైనార్టీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మాక్ టెస్ట్ నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి డి.మురళీధర్‌రెడ్డి తెలిపారు. అర్హులైన మైనార్టీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 29లోగా దరఖాస్తులను హనుమకొండ సుబేదారి కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో రెండో అంతస్తులో గల కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

ఓటర్ల సవరణకు ఫిర్యాదు చేయాలి

నవతెలంగాణ-శాయంపేట



స్థానిక సంస్థల ఎన్నికల కోసం తయారుచేసిన ఓటర్ జాబితాలో ఓటర్లు వార్డులలో జంపింగ్ జరిగినట్లయితే, ఈ నెల 30 లోగా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే సవరణ చేస్తామని ఎంపీడీవో ఫణీచంద్ర అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఓటర్ జాబితాపై అవగాహన సమావేశాన్ని ఎంపిడివో ఫణి చంద్ర నిర్వహించారు. ఓటర్ జాబితాలో జనవరి 1 2025 వరకు 18ఏళ్ల పైబడిన వారందరిని ఓటరుగా నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్ల తుది జాబితా పంచాయతీ కార్యదర్శుల వద్ద ఉంటుందని, ఓటర్లనమోదులో వార్డులలో జంపింగ్ జరిగినట్లయితే లిఖితపూర్వకంగా ఈనెల 30 వరకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. జనవరి ఒకటి వరకు ఓటర్ల నమోదు జరుగుతూనే ఉంటుందన్నారు.

ఈ సమావేశంలో ఎంపీ ఓ రంజిత్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, సిపిఐ నాయకులు వంగరి సాంబయ్య, మాజీ ఎంపిటిసి వినుకొండ శంకరాచారి, నాయకులు చిందం రవి, మారపల్లి కటయ్య, వరదరాజు, తదితరులు పాల్గొన్నారు.

కుడా చైర్మన్ ఇనుగాలను కలిసిన ఇన్నర్‌రింగ్ రోడ్డు బాధిత రైతులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ అభివృద్ధిలో భాగంగా ఇన్నర్‌రింగ్‌రోడ్డు కోసం భూ సేకరణలో ఖిలా వరంగల్, తిమ్మాపూర్, చింతల్, ఏనుమాముల ప్రాంతాల రైతులు మంగళవారం కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించారు. పదేళ్లక్రితం చేపట్టిన భూసేకరణలో భూములు కోల్పోయి పరిహారం కోసం ఏళ్ల తరబడి ఎదురు చూసిన రైతన్నలకు ప్రభుత్వం ఏర్పడిన తక్కువ కాలంలోనే కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఇంచార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపి కడియం కావ్య ప్రత్యేక చొరవ తీసుకొని త్వరితగతిన సు మారుగా 250 మంది రైతులకు గాను 107 కోట్ల రూపాయలను ప్రభుత్వం ద్వారా ఇప్పించిన సందర్భంగా రైతులందరూ కుడా చైర్మన్‌ను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.



ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు రాకుండా చూడాలి : కలెక్టర్

నవతెలంగాణ-భీమదేవరపల్లి



ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మండలంలోని కొత్తపల్లి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె మంగళవారం పరిశీలించారు. కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులకు ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. ముల్కనూర్ ఆదర్శ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించే బోధన విధాలను అడిగి తెలుసుకున్నారు. మోడల్ స్కూల్లో రూ.30 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన అనంతరం మండల రెవెన్యూ కార్యాలయంలో కులగణన డాటా ఎంట్రీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఎంఈఓ వెంకటేశ్వరరావులతోపాటు అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వం

- కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ మహాధర్నా
- బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం
- కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-సుబేదారి

కేంద్రంలో మూడోసారి అధికారం లోకి వచ్చిన బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్, ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకులు వల్లెపు ఉపేందర్ అన్నారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట కార్మిక సంఘాల ఐక్య వేదిక సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో మహాధర్న కార్యక్రమాన్ని చేపట్టారు. ధర్నాకు ముందు ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి ప్రదర్శనగా హనుమకొండ కలెక్టరేట్‌కు వందలాదిమంది కార్మికులు చేరుకుని కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా పెద్దఎత్తున నినాదాలుచేస్తూ లోపలికి వెళ్లడానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కలెక్టరేట్ ముందు జరిగిన మహాధర్నాకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్, ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకులు వల్లేపు ఉపేందర్ మాట్లాడుతూ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక కేంద్రబడ్జెట్‌ను సవరించాలని దేశంలోని అత్యధిక ధనవంతుల ఆదాయంపై సంపద పన్నులు పెంచి విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు కేటాయించా లని వారు డిమాండ్ చేశారు.

నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లు - 2022ను రద్దు చేయాలని 73వ షెడ్యూలు పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అనేక త్యాగాలు రక్త తర్పణాలతో పోరాడి సాధిస్తున్న 29కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్పుపై పార్లమెంటులో ఎలాంటి చర్చజరగకుండా ఏకపక్షంగా బీజేపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తీవ్రంగా మండిపడ్డారు.ఈ లేబర్ కోడ్స్‌కార్మికవర్గానికి గుదిబండలుగా మారుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలని ఉపాధిహామీ పథకం పని దినాలు 200రోజులకు పెంచి రూ.600లు కూలీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాములు, ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.చుక్కయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య, బీకేఎంయూ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, ఏఐకేఎస్ ఉట్నూరి రాములు, పుల్లా అశోక్, మొగిలి, బి.మహేష్, యాకయ్య, రజితలతోపాటు వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

శాంతి భద్రత పరిరక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా

నవతెలంగాణ పరకాల టౌన్



శాంతి భద్రతల విషయంలో పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం పరకాల పట్టణంలోని ఏసీపీ కార్యాలయాన్ని కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయానికి చేరుకున్న కమిషనర్‌కు పోలీసు అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా పోలీసులు గౌరవ వందనం చేశారు. ఏసీపీ కార్యాలయమునకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించడంతోపాటు దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై ఆయన ఆరా తీశారు. గ్రేవ్‌కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును ఏసీపీ కిషోర్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులు, ఇతర గ్రేవ్‌కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.

అనంతరం సీపీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ అధికారి పోలీస్ స్టేషన్ తో పాటు, బ్యాంకులు, ప్రధాన కూడళ్లల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా అధికారులు చొరవ చూపించాలని, నేరాల కట్టడి కోసం పోలీసులు నిత్య శ్రమించి పని చేయాలని, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వెంటనే స్పందించాలని చట్టాలను అతిక్రమించిచర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదన్నారు. సమాజంలో ఏం జరుగుతుందని ముందస్తు సమాచార సేకరణ అవసర మని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ, ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను సహనంతో పరిశీలించాలని సూచించారు.

ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ కిషోర్‌కుమార్, పరకాల సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు, సీఐ క్రాంతి కుమార్, ఎస్సైలు రమేష్, శివకృష్ణ, అశోక్, ప్రమోద్ కుమార్, పరమేష్, ఎండి.యాకుబ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర గ్రామీణాభివృద్ధే ప్రజా ప్రభుత్వం లక్ష్యం : రేవూరి

- గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-దామెర

సమగ్ర గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా కింద మహిళలకు పచ్చి రొట్ట ఎరువుల తయారీ కోసం వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, బెడ్లనిర్మాణం, కోళ్ల ఫారాల నిర్మాణానికి అవకాశం ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ పొలాలకు బాటల నిర్మాణం, వన మహోత్సవంలో భాగంగా నర్సరీలు, పండ్లతోటల పెంపకానికి అవకాశం ఉందని తెలిపారు. భూగర్భ జలాలు పెంపొందించే ప్రక్రియలో భాగంగా చెక్‌డ్యాంల నిర్మాణం, ఊటకుంటల నిర్మాణ, ఫాంపాండ్స్‌వంటి వాటిని నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశా లలో మరుగుదొడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, సీసీ రోడ్ల నిర్మాణం అంగన్వాడి భవనాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో మహిళా సమైక్య భవన నిర్మాణానికి ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మానించారు. రైతు వేదికలో ఏర్పడిన పగుళ్లను ఆయన పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మిదేవి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఏపీవో శారద, ఇంజనీరింగ్ అధికారులు లింగారెడ్డి, ఏవో రాకేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్‌రెడ్డి, నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, బిల్ల రమణారెడ్డి, పోలేపాక శ్రీనివాస్, దురిశెట్టి బిక్షపతి,మార్కెట్ డైరెక్టర్ దామెర శంకర్, రవి, సొప్పరిరాజేష్, దుబాసిరాజేందర్, పుచ్చకాయల లింగారెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పౌల్ట్రీఫామ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నడికూడ : ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం నడికూడ గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లిలో ఈజీఎస్ నిధులతో మంజూరైన పౌల్ట్రీఫామ్ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మలహల్రావు, సీనియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి, పాడి కల్పన ప్రతాపరెడ్డి, వివేక్, తిరుపతి రెడ్డి, సదానందం, దేవరాజు అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

గ్రామాల్లో ప్రభుత్వంఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రైతులు పండించిన వరి ధాన్యాన్ని తీసుకువస్తే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యాన్ని తూకంవేసి వెంట వెంటనే రైస్ మిల్లుల కు ధాన్యాన్ని తరలించాలని అడిషనల్ కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. మండలంలోని పెద్దకోడపాక, జోగంపల్లి గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం అడిషనల్ కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కేంద్రంలో ధాన్యాన్ని ఆరబోసుకుంటున్న రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు టోకెన్లు ఎలాజారీ చేస్తున్నారని ఏఈవో అన్వేష్‌ను అడిగి తెలుసుకున్నారు. 17శాతంలోపు తేమ ఉన్న ధాన్యం రైతులకు మాత్రమే టోకెన్లు జారీచేయాలని సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు కూడా వరి క్షేత్రాలలోనే పంటను ఆరబెట్టుకొని,17శాతంలోపు తేమ ఉండేలా చూసుకోవాలని, ధాన్యాన్ని తూర్పారపట్టి కేంద్రానికి తీసుకురావాలన్నారు. టోకెన్ నెంబర్ ఆధారంగా నిర్వాహకులు ధాన్యాన్ని తూకం వేసి వెంట వెంటనే మిల్లులకు తర లించాలని ఆదేశించారు. ట్యాబ్‌లలో ఎప్పటికప్పుడు నమోదుచేయాలన్నారు. లారీల కొరత ఏర్పడినా, రవాణదారులు సహకరించకపోయినా, మిల్లుల్లో ధాన్యం దిగుమతి చేసుకోకపోయినా తనకు సమాచారం అందించాలని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తూకం వేసిన ధాన్యాన్ని రైస్‌మిల్లుకు పంపిం చగానే ఓపిఎమ్మెస్‌లో రైతుల పేర్లునమోదు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ, సివిల్ సప్లై డిటి సదానందం, ఎంఆర్ఐ రమేష్‌ఖన్నా, సిబ్బంది నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

టాక్సీ, మోటార్ క్యాబ్ సబ్సిడీ నిలిపివేత

నవతెలంగాణ-సుబేదారి

టాక్సీ,మోటార్‌క్యాబ్ సబ్సిడీ నిలిపివేశారని హనుమకొండ జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం నవీన్‌కుమార్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు అవుతున్న టిప్రైడ్, తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, దళిత కులాలకు, పిహెచ్‌సీ లబ్దిదారులకు టాక్సీ, మోటార్ క్యాబ్ లకు అందిస్తున్న సబ్సిడీని గవర్నమెంట్ ఉత్తర్వుల మేరకు 2024 డిసెంబర్ 1 నుంచి నిలిపివేస్తున్నటఉల తెలిపారు. 1వ తేది డిసెంబర్ 2024 డిసెంబర్ 1 తరువాత కొనుగోలుచేసిన టాక్సీ, మోటార్‌క్యాబ్‌లకు సబ్సిడీ వర్తించదని జీఎం తెలిపారు.

సెయింట్ థెరిసా హైస్కూల్లో ఘనంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

నవతెలంగాణ-ఆత్మకూరు





ఆత్మకూరు మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా హైస్కూల్లో సిల్వర్ జూబ్లీ కార్యక్రమం ప్రిన్సిపాల్ సిస్టర్ జోయ్ ఆధ్వర్యంలో కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ బడుగు బలహీన విద్యార్థులకు రాష్ట్రంలోనే ఉత్తమ విద్యను అందిస్తున్న మిషనరీ సంస్థ ఎంతో చాలా గొప్పదని యాజమాన్యాన్ని అభినందించారు. విద్యను వ్యాపారం చేస్తూ ఎన్నో ప్రైవేట్ పాఠశాల పుట్టుకొస్తున్నప్పటికీ వాటికి ధీటుగా తక్కువ ఫీజులతో ప్రాంతీయ విభేదాలు లేకుండా కుల, మతాలకతీతంగా బడుగు బలహీన విద్యార్థులకు తక్కువ ఫీజులతో విద్యనందిస్తూ మండలంలోనే ఆదర్శంగా నడుస్తున్న పాఠశాల సెయింట్ థెరిస్సా స్కూల్ అని కొనియాడారు.

విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు ఎన్నో సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న యాజమాన్యానికి ఎంతో అభినందనీయమన్నారు. పాఠశాలకు వచ్చే మార్చి బడ్జెట్లో తర్వాత రోడ్డువేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల చరిత్రను వివిధ కల్చర్ ప్రోగ్రాంతో తల్లిదండ్రులు, అతిథులకు కళ్లకుకట్టినట్టుగా చుపించారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ రోషిణి, కరస్పాండెంట్ సిస్టర్ లీసమ్మెరీ, పాఠశాల యాజమాన్యం అధ్యాపక బృందం, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలములో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలను లక్ష్యంగా చేసుకుని చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ,శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్‌వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్దిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం అదనపు డీసీపీ రవి పోలీసు అధికారులు,సిబ్బంది చేత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఆర్ఐలు, ఇన్స్‌స్పెక్టర్లు పరిపాలన విభాగం అధికారులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



టీజీఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో...

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్, నక్కలగుట్ట, విద్యుత్ భవన్, కార్పొరేట్ కార్యాలయంలో 75 వసంతాల రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి సంస్థ ఉద్యోగుల చేత భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం భిన్నత్వ సమ్మిళతమైన దేశంలో కుల, మత, భాష, లింగ ప్రాంత, జాతి తారతమ్యాలు లేకుండా అన్నిరంగాల్లో సమాన అవకాశాలు కలిపించేందుకు ఒక కరదీపిక అని అన్నారు. రాజ్యాంగం అందరికి అన్నిహక్కులు కల్పించినం దువలన అన్నింటిలో స్వేఛా, స్వాతంత్రం పొందగలుగుతున్నామని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ డైరెక్టర్లు టి.సదర్ లాల్, బి.అశోక్ కుమార్, తిరుపతిరెడ్డి, మధుసూదన, బి.జనార్ధన్, సిఈలు కె.తిరుమల్ రావు, అశోక్, కెఎన్.గుట్ట, బికంసింగ్, రవీంద్రనాథ్, జియంలు, డిఈలు తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ విశ్వవిద్యాలయంలో...



మహోన్నతమైనది భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో ఉదయం రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన 'సంవిధాన్ దివస్ కానిస్టిట్యూషన్ డే' సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భారత దేశ అభివృద్ధి మన రాజ్యాంగ విని యోగంపై ఆధారపడి ఉంటుందన్నారు. గొప్ప లిఖిత పూర్వక రాజ్యాంగం ను అందించిన డాక్టర్ బాబా సాహెబ్ గడిపిన 'దీక్షా భూమి'ని గుర్తుచేసారు. భారత ప్రజాస్వామ్యమనుగడ మన రాజ్యాంగ‌పై ఆధారపడి ఉందన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన విశ్రాంత న్యాయశాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య టి.విజయచంద్ర 'ఇండియన్ కాన్స్టిట్యూషన్ అండ్ డెమోక్రాటిక్ గవర్నెన్స్' అంశంపై మాట్లాడుతూ సామాజిక ప్రజాస్వామ్యంతోనే రాజకీయ ప్రజాస్వామ్యం సాధ్యం అని, మన స్వేఛను సరెండర్ చేయవద్దు అని అన్నారు.

స్వేచ్ఛ కోల్పోతుంది అనుకున్ననాడే మనకు స్వేచ్ఛ విలువు తెలుస్తుంది అన్నారు. స్వేచ్ఛ అనేది పవిత్రమైనది అని గుర్తు చేసారు, రాజకియలల్లో జవాబుదారితనం ఉండాలి అన్నారు, ప్రశ్నించడంతో ప్రజాస్వామ్యం అన్నారు, పౌరులు బాధ్యత, క్రమశిక్షణ, జాతీయ స్ఫూర్తి, నైతిక విలువలు కలిగి ఉండలి అన్నారు, అంతకు ముందు వైస్ ఛాన్సలర్ విశ్వవిద్యాలయ మొదటే గేటు వద్ద విద్యార్థులు పాదయాత్ర ను జెండా ఊపి ప్రారంబించారు.

అనంతరం దూర విద్య కేంద్ర ప్రాంగణం లోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, ఉద్యోగులు, విద్యార్థులు చేత రాజ్యాంగ పీఠిక ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ బి.రమ, దూరవిద్య కేంద్ర సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం, జాతీయ సేవ పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ తో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
బుధవారం నవంబర్ 27, 2024

కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో వైద్య శిబిరం



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని కొరికిషాల గ్రామంలోని కస్తూర్బా బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్, కాలేజ్‌లో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి నాగరాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇద్దరు విద్యార్థుల జ్వర పీడితులను గుర్తించి రక్తన నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు. పరిసరాల పరి శుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. పాఠశాలలోని భోజనశాలను, తాగు నీటిని, పాఠశాలలోని చుట్టూ ఆవరణాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ, రాకేష్, సూపర్వైజర్ సునీత, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం శ్రీలత, ఆశా కార్యకర్తలు పాఠశాల సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఏడుగురు వ్యక్తులు అరెస్ట్

బైక్, 1.54 కిలోల ఎండు గంజాయి స్వాధీనం : కాటారం సిఐ నాగార్జునరావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ నిషేధిత గంజాయి అమ్ముతున్న మండలంలోని కొయ్యూరు, కొండంపేట,ఇప్పలపల్లి గ్రామాలకు చెందిన 7గురు వ్యక్తులను అరెస్ట్ చేసిన వారిపై కేసు నమోదు చేసి జైలుకు తరలించినట్లుగా కాటారం సిఐ నాగార్జున రావు, కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేశ్ తెలిపారు. మంగళవారం కాటారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు మండలంలో అక్రమంగా గంజాయి విచ్చలవిడిగా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు కొయ్యూర్ పోలీసులు విస్త తంగా దాడులు నిర్వహించి పలువురిని పట్టుకున్నట్లు తెలిపారు. యువత గంజాయి, గుట్కా లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా గంజాయి సేవించిన, అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి విక్రయిస్తున్న వారి నుంచి 1.54 కిలోల ఎండు గంజాయి, ఒక కాగ్స్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ హరి, రఘు,సుధాకర్,సాగర్,నరేష్, మురళి, సురేష్, హెూంగార్డు మల్లేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి చేరాలి : మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జీఎస్సార్



నవతెలంగాణ-గణపురం

అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి చేర్చాలనే తపనతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివ ద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండలకేంద్రంలో జరిగిన ప్రజాపాలన విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొని మాట్లాడారు. భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కష్టపడుతున్న వ్యక్తి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రాజ్యాంగం ఏర్పాటై నేటికి 75ఏండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో విజయోత్సవ సభ నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. రాజ్యాంగం లేకుంటే ప్రశ్నించే, జీవించే హక్కులు లేకుండా పోయేవని తెలిపారు. మహిళా సంఘాల అభివృద్ధితోపాటు, మహిళ సర్వతోముకాభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు. డిసెంబర్ 9వ తేదీన నుండి మహిళలు హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం అని చెప్పి ఊరుకో ఉద్యోగం కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరంలోపే 53 వేల ఉద్యోగాలు కల్పించిందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రైతులకు రుణమాఫీ చేయలేదని, కానీ రూ.18వేల కోట్ల రుణమాఫీ కాంగ్రెస్ చేసినట్లు తెలిపారు. రూ.2.లక్ష లకు పైబడిన మిగిలిన రుణాలను కూడా లెక్కలు వేయడం జరిగిందని దాదాపు 10 వేల కోట్లు ఖర్చుతోందని అంచనా వేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో సమీకత మోడల్ పాఠశాలలు నిర్మించనున్నామని అన్నారు. గుర్రంపేట రోడ్డు దాటేందుకు వంతెన నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరు చేసి పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. గణపురం నుండి గుర్రంపేట, చెల్పూర్ వరకు రెండు వరసల రహ దారిగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గణపురం మండలంలో మహిళాశక్తి భవన నిర్మాణం చేస్తామని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రిని తీసుకొచ్చి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పేదలందరికీ ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఇందిరమ్మ ఇల్లు కట్టించి తీరుతామని పేర్కొన్నారు. కోటగుళ్ల, పాండవుల గుట్ట, బుగులోని వేంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధితో పాటు గణపురం రిజర్వాయర్‌ను టూరిజం హబ్ గా తీర్చి దిద్దేందుకు రూ.5కోట్లతో పనులు చేస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో మెడికల్ కాలేజీకి భవనం తప్ప రహదారి సౌకర్యం లేదని, గత పాలకుల హడావుడిగా ప్రారంభించి సౌకర్యాలు కల్పన లేకుండా వదిలేసారని ఆరోపించారు. తాము జిల్లాకు 203 వైద్య సిబ్బంది పోస్టులు అదనంగా మంజూరు చేసినట్లు తెలిపారు. గాంధీనగర్ గుట్ట వద్ద 60 ఎకరాలలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత పాలకులు 170 ఎకరాలు తమ స్వార్థం కొరకు ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే తాను తిరిగి భూమిని వెనక్కు తీసుకొని 60 ఎకరాలలో ఇండస్ట్రియల్ పార్క్, 40 ఎకరాల్లో అంత ర్జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇలా అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గత సంవత్సరం వరదలకు మోరంచపల్లి చిన్నాభిన్నం అయిందని, నేడు సీతక్క సహకారంతో రూ.50 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. మరో రూ.46 కోట్లు మంజూరు కావాల్సి ఉందని అన్నారు. ధర్మారావుపేట తదితర 124 చెరువులను పునరుద్ధరణ పనులు చేపట్టి సాగుకు అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. గణపురం మండలానికి మండల సమాఖ్య భవనం భేస్మెంట్ స్థాయిలో ఉందని కోటి రూపాయలు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. వచ్చే నెల 9వ తేదీ వరకు ప్రజ పాలన ప్రజా విజయోత్సవ, కళా యాత్ర కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. కాగా అబద్దాలు కెసిఆర్ కుటుంబంలోనే మొదట పుట్టాయని, నేడు కేటీఆర్, హరీష్ రావు ఎం చేశారని ధర్నా చేస్తున్నారని, ఆ హక్కు వారికి లేదన్నారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేపించారు. అంతకు ముందు వెల్తుర్లపల్లి క్రాస్ రోడ్ నుండి గుర్రంపేట (వయా కొండాపూర్) వరకు రూ.15కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు, హై లెవెల్ వంతెన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి పీఏసీఎస్ చైర్మెన్ కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రేపాక రాజేందర్, నాయకులు పాల్గొన్నారు

ఇచ్చిన హామీలు అమలు చేస్తాం : మంత్రి సీతక్క



నవతెలంగాణ - ములుగు

ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసి తీరుతామని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారని రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క అన్నారు. మంగళవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామ శివారు లోని జాతీయ రహదారి నుండి సిఆర్పిఎఫ్ బెటాలియన్ వరకు రూ.35లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, రూ.50లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, ఇంచర్ల గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించ తలపెట్టిన గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్‌తో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... ఇచ్చిన హామీలలో కొన్ని పథకాలను ఇప్పటికే అమలు చేస్తున్నామని, రానున్న రోజులలో రైతుబంధు, రైతు భరోసా, మహిళలకు 2500 రూపాయల పింఛన్ పెంపు పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. పేదలందరికీ జనవరి నుండి సన్న బియ్యం పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సన్న వడ్లు పండించిన రైతులకు రూ.500 బోనస్ ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. మహిళా సంఘాల వారు ఆర్థికంగా ఎదగడానికి వ్యాపారులు చేసుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదన్నారు. ఇటీవల 150 బస్సులను మహిళా సంఘాలకు కేటాయించినట్లు వివరించారు. రానున్న రోజులలో ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకంలో కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు అందిస్తామని అన్నారు. రానున్న రోజులలో ఇంచర్ల గ్రామంలో రూ.5కోట్లతో జిల్లా సమాఖ్య భవనాన్ని నిర్మిస్తామని అన్నారు. జిల్లా పర్యాటక ప్రాంతంగా పురోగతికి అనుగుణంగా అబివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. భవన, రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని హాజరైన అధికారులతో గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉపాధి హామీలో వంద రోజులు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు, గ్రామాన్ని నిత్యం శుభ్రంగా ఉంచిన గ్రామపంచాయతీ సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంపత్‌రావు, డిప్యూటీ కామాండెంట్ ఎస్‌పి రజిత, అసిస్టెంట్ కామాండెంట్ చామి నారాయణ, సుబేదార్ మేజర్ మని బాబు, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీఓ రహీం, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-గణపురం

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం చెల్పూర్ ప్రాథమిక వ్యవసాయ స హకార సంఘం అధ్యక్షుడు గండ్ర సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడారు. వరి ధా న్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ వరి ధాన్యానికి క్వింటాల్ రూ.2320 ఇస్తుందని, సాధారణ రకానికి రూ.2300 ఇస్తున్నట్లు తెలిపారు. క్వింటా సన్న ధాన్యానికి అదనంగా మరో రూ.500 బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కావాటి రజిత రవీందర్, మాజీ ఎంపిటిసి సుధర్మ మలహలరావు, సూరనేని సంపత్‌రావు, మాధవరావు, బైర గాని తిరుపతి గౌడ్. తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని అప్పయ్య పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. అధికారులు రైతులకు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించాలన్నారు. నిర్దేశిత ప్రమాణాలను పాటించడం మరియు చెల్లింపుల్లో ఆలస్యం లేకుండా చూడాలన్నారు. 17 శాతం తేమ వచ్చిన ధాన్యం కొనుగోలులో జాప్యం చేయొద్దని కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలను ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడితే కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలే భాద్యత ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకు పంపాలని, ధాన్యం రవాణా సమాచారం మిల్లర్లుకు ఇవ్వాలని తద్వారా హమాలీలను సిద్ధంగా ఉంచడానికి, దిగుమతులు జాప్యం కాకుండా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, ఎంపీడీవో ఎల్ భాస్కర్ తహసిల్దార్ సత్యనారాయణస్వామి, సీఈఓ పుట్ట సురేష్, ఇన్‌చార్జి ఎలకపల్లి ఓంకార్ పాల్గొన్నారు

కాంట అయిన వెంటనే రైతుకు రశీదు

పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వరిదాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు కాంట నిర్వహించిన వెంటనే నిర్వాహకులు ధాన్యం విక్రయించిన రైతుకు రశీదు ఇవ్వడం జరుగుతుందని తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఆన్ సాన్ పల్లి,నాచారం, దుబ్బపేట గ్రా మాలల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలల్లో విక్ర యించి మద్దతు ధర పొందాలన్నారు. ఆన్‌సాన్‌పల్లి మాజీ సర్పంచ్ గుగులోత్ జగన్ నాయక్, మాజీ ఎంపీటీసీ దూలం సులోచన, స్పెషల్ ఆఫీసర్ హరిత, పంచాయతీ కార్యదర్శి వెన్నెల, కారొబార్ శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్యకు ఘన సన్మానం



తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం చైర్మన్ ఇప్ప మొండయ్య ఇటీవల బాధ్యతలు చేపట్టి తొలిసారిగా ఆన్‌సాన్‌పల్లి గ్రామానికి వచ్చాడు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గుగులోత్ జగన్ నాయక్ ఆధ్వర్యంలో చైర్మన్‌కు బొకే అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. మాజీ ఎంపీపీ దూలం సులోచన, స్పెషల్ అధికారి హరిత, పంచాయతీ కార్యదర్శి వెన్నెల, కారొబార్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

'బాలుడికి ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందిస్తాం'



నవతెలంగాణ-చిట్యాల

అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందిస్తామని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులు అన్నారు. చిట్యాల మండల కేంద్రానికి చెందిన మాడుగుల వీరేంద్ర (9) అనే బాలుడు తల వెన్నెముక, కడుపులో క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. చికిత్స అందించి వీరేంద్రను కాపాడాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకున్నారు. విషయం తెలసుకున్న రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులు స్పందించారు. మంగళవారం రాజీవ్ ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ విక్రమ్, టీం లీడర్ అనిల్ సూచనల మేరకు మండల కేంద్రంలోని సిహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న ఆరో గ్య మిత్ర గుర్రపు రాజమౌళి వారి ఇంటికి వెళ్లి బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. జిల్లా మేనేజర్ టీం లీడర్ సూచన మేరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా నిమ్స్ ఆస్పత్రి లో ఏ విధంగా చికిత్స అందించాలో బాలుడి తల్లి మాడుగుల సం ధ్యకు వివరిం చారు. బాలుడి పరిస్థితిని తెలియజేస్తూ ఆరోగ్యశ్రీ రాష్ట్ర కార్యాల యానికి పంపి స్తామని తెలిపారు.

విజయోత్సవ వేడుకలు కాదు.. హామీలు నెరవేర్చాలి

29న జరిగే దీక్ష దివాస్‌ను విజయవంతం చేయాలి : మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-భూపాలపల్లి

గడిచిన సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేశారని విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారని, ముందుగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా ఇన్చార్జి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈనెల 29న జరిగే దీక్ష దివస్ సన్నాహక సమావేశం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డితో కలిసి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి విజయోత్సవ వేడుకలు నిర్వహించాలన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలోనే జిల్లా సమగ్ర అభివృద్ధి జరిగిందని అన్నారు. అలాంటి అభివృద్ధి మీ జీవితకాలం అంతా చేస్తారా అని ఎద్దేవా చేశారు. జిల్లాలో కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు మెడికల్ కళాశాల బీఆర్ఎస్ ప్రభుత్వంలోని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న మంత్రులు యధా రాజా తథా ప్రజా అన్న చందంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి స్థాయి మరిచి వీధి రౌడీలా మాట్లాడుతున్నారని అన్నారు. హైడ్రా పేరుతో ముఖ్యమంత్రి వసూళ్ల పర్వానికి దిగాడని ఢిల్లీకి కప్పం కట్టడానికి వెళుతున్నాడని ఆరోపించారు. హైడ్రాను ముఖ్యమంత్రి ఏటీఎం లాగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. కేసీఆర్ చచ్చు డో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో నవంబర్ 29న దీక్ష దివస్ నిర్వహించడంతో కేంద్రం తెలంగాణ ప్రకటన చేయడం జరిగిందని అన్నారు. నాటి దీక్ష దివస్ నిర్వహించడం కోసం ఈనెల 29న దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, నాయకులు కళ్లెపు రఘుపతిరావు, మందల విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్ లు కొత్త హరిబాబు నూనె రాజు, ముంజంపల్లి మురళి, మౌనిక, బద్ది సమ్మయ్య, బానోత్ రజిత జుమ్ములాల్, తెలంగాణ జాగ తి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి పాల్గొన్నారు.

వికలాంగుల సామర్థ్యాలు వెలికితీసేందుకే క్రీడలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

వికలాంగుల్లో ఆత్మవిశ్వాసం, సామర్థ్యాలను వెలికి తీయడం క్రీడల ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా మహిళా, శిశు వయోవ ద్దులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా మహోత్సవ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఊపి క్రీడ లను ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంగ వైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదని అన్నారు. వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొన్న దివ్యాంగులు ప్రతిబ చాటగా విజేతలకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సన్మానాలు, బహుమతులు అందచేయనున్నట్లు తెలిపారు. అనం తరం దివ్యాంగులతో ఫొటోలు దిగి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు వయోవ ద్దుల, జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య, ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ



నవతెలంగాణ-గణపురం

అంగన్వాడీ, పాఠశాలల్లో బియ్యం, సరుకుల నాణ్యతను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని జడ్పిఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులను భోజనం ఎలా ఉంటుంది, కూరలు బావుంటున్నాయా అ డిగి తెలుసుకున్నారు. బియ్యం, సరకులు స్టోర్‌ను పరిశీలించారు. తప్పనిసరి నాణ్యత పాటించాలని సూచించారు. ఆహార తనిఖీలు చేయాలని మండల ప్రత్యేక అధికారులను, తహసీల్దార్లను, ఎంపీడీవోలకు సూచించారు. సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజన పథకాల ద్వారా అందిస్తున్న ఆహారం శుభ్రత, పోషకాహార విలువలు కలిగి ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. మెనూ పాటించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించే విధంగా తనిఖీలు నిర్వహించి, నివేదికలు సమర్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు మొక్కను అందించి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి మండల ప్రత్యేక అధికారి కుమారస్వామి, డీఆర్డీఓ నరేష్, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

బుగులోని జాతర మిగులు బడ్జెట్ రూ.3,50000

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఏటా నవంబర్ కార్తీక పౌర్ణమికి ఐదు రోజుల పాటు జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలు ఈ నెల 18న ముగిసాయి. దీంతో జాతర హుండీ ఆదాయం, జాతర ఆదాయం మొత్తం ప్రతి ఏటా లెక్కించగా జాతర ఖర్చులు పోను ఒక్క రూపాయి కూడా ఆదాయం మిగిలేది కాదని, కానీ జాతర చరిత్రలో తొలిసారిగా ఎన్నడూ లేని విధంగా అన్ని ఖర్చులు పోను రూ.3లక్షల50వేల మిగులు బడ్జెట్ వచ్చిందని జాతర చైర్మెన్ రొంటాల వెంకటస్వామి తెలిపారు. మొత్తం ఆదాయం రూ.12 లక్షలు కాగా జాతర అన్ని ఖర్చులు,దేవాదాయ శాఖ కాంట్రిబ్యూషన్ చెల్లింపు రూ.1,90,000 అయిందన్నారు. ఇంకా జాతర నిల్వకు రూ.3,50,000 మిగిలాయని తెలిపారు. జాతర ఇంత పెద్ద విజయం సాధించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జాతర డైరెక్టర్లకు, తిరుమలగిరి గ్రామ నాయకులకు, ప్రజలకు చైర్మెన్ వెంకటస్వామి ధన్యవాదాలు తెలిపారు.

పోరాటానికి సంసిద్ధం కావాలి


తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా
ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య



నవతెలంగాణ - ములుగు

సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కార్మిక సంఘాల జాతీయ కమిటీల పిలు పులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు కార్మిక వ్యవసాయ కూలీల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి సంసిద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా, ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలో వచ్చిన నాటి నుండి రైతు, కార్మిక, వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతోందన్నారు. మోడీ తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలు రైతు ఉద్యమంతో రద్దు చేశారన్నారు. పోరాడి సాధించుకున్న 47 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులుగా మార్చి కార్మికుల హక్కులు కాలరాస్తోందన్నారు. అలాగే ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించాలని, పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తుంటే బీజేపీ మాత్రం బడ్జెట్ కేటాయింపుల్లో వివక్ష చూపుతోందన్నారు. 200 రోజుల కూలీ పని దినాలు కల్పించాలని, రోజువారీ కనీస కూలీ వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, రుణ విమోచన చట్టం తీసుకురావాలని, సమగ్ర పంటల బీమా చట్టా న్ని రూపొందించాలని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా వానకాలం యాసంగి నిధులను రైతుల ఖాతాలో తక్షణ మే జమ చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, సమగ్ర పంటల బీమా పథకాన్ని రూపొందించాలని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నాయకులు రత్నం ప్రవీణ్, జన్ను దేవేందర్, ఎండి సద్దాం హుస్సేన్, కలువల రవీందర్, మధ్యమైన కొమురయ్య, బోయిని సాంబయ్య, వడ్లూరి వెంకన్న, కామ రాయమల్లు, కొమురయ్య, భరత్, సంతోష్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నా



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

కేంద్ర ప్రభుత్వ ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై మంగళవారం సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ జిల్లా నాయకులు తుమ్మల వెంకటరెడ్డి, బీరెడ్డి సాంబ శివ, ఎండీ దావుద్ మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయో జనం కోసం దేశ సంపదను తాకట్టుబెడుతోందన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. వ్యవసాయరంగం,ఆహార ఉత్పత్తులకు సబ్సిడీలో కోతలు విధించి హక్కులను కాలరాస్తున్నాయన్నారు. అత్యంత కీలకమైన వ్యవసాయం, పారిశ్రామికం, అసంఘటితరంగా కార్మికులకు కేంద్ర బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదని, ఉద్యోగ భద్రత కల్పించడం లేదన్నారు. ప్రజా డిమాండ్లను పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, పొదిల్ల చిట్టిబాబు, కొప్పుల రఘుపతి, గొంది రాజేష్, జగటి చిన్నా, దుగ్గి చిరంజీవి, చిటమట రమేష్, మల్లారెడ్డి , యాకూబ్, కృష్ణ బాబు, జిట్టబోయిన రమేష్, పాండు రంగా, రవితేజ, రవి, పాషా తదితరులు పాల్గొన్నారు.



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

నవతెలంగాణ- ములుగు

మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు అని మంత్రి డాక్టర్ సీతక్క రైతులకు సూచించారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో సహకార సంఘం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. సన్న ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ బోనస్ 500 రూపాయలు చెల్లిస్తున్నామని అన్నారు. ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతిపక్షాలు విషంచిమ్ముతూ విమర్శలు చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ అరాచకాలకు విసుగు చెందిన ప్రజలు బుద్ధి చెప్పిన వారి తీరు మారడం లేదన్నారు. రైతు ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ,జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుంది : మంత్రి సీతక్క

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో మంగళవారం మంత్రి సీతక్క పర్యటించారు. ఏటూరునాగారంలో కోటి రూపాయలతో నిర్మించే బిటి రోడ్డును జిల్లా కలెక్టర్ దివాకరతో కలిసి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ రాజ్ ద్వారా రూ.2వేల700 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన చేయడం జరిగిందని మంత్రి అన్నారు. ఇచ్చిన హామీలలో కొన్ని పథకాలను ఇప్పటికే అమలు చేస్తున్నామని, రానున్న రోజులలో రైతు బంధు, రైతు భరోసా, మహిళలకు 2500 రూపాయల పింఛన్ పెంపు పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఉపాధి హామీలో భాగంగా 100రోజులు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు, గ్రామాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచిన గ్రామపంచాయతీ సిబ్బందిని మంత్రి సత్కరించారు.



5వ బెటాలియన్‌లో రోడ్డు పనులను శంకుస్థాపన

నవతెలంగాణ - ములుగు

గోవిందరావు పేట మండలం బుస్సాపూర్ ఆర్అండ్ బి రోడ్డు నుండి 5వ బెటాలియన్ వరకు రూ.50 లక్షల అంచనాతో సీసీ రోడ్డు పనులను జిల్లా కలెక్టర్ దివాకర మంగళవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. మంత్రి సీతక్క కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ కార్యక్రమానికి హాజరు కాలేక పోయారని, వారి సూచన మేరకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ టి.అలెక్స్, అడిషనల్ కమాండెంట్, ఎన్.పెదబాబు,అసిస్టెంట్ కమాండెంట్లు అనిల్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి , పంచాయితి రాజ్ ఈఈ అజయ్‌కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసులు, రాంప్రసాద్, రెవెన్యూ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలి

- తాడిచెర్ల జెన్కో భూ నిర్వాసితుల వినతి



నవతెలంగాణ-మల్హర్‌రావు

కాలుష్యమైన వాతావరణంలో జీవిస్తున్నాం,సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని తాడిచెర్ల, కాపురం గ్రామాల భూ నిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేశారపు రవి ఆధ్వర్యంలో మంగళవారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. బొగ్గు తవ్వకాల వ్యవసాయ భూములు తీసుకున్న జెన్కో డేంజర్ జోన్‌లో తమ ఇండ్లకు పరి హారం, ప్యాకేజీ చెల్లించి సురక్షిత ప్రాంతాలకు తరలిం చాలని కోరారు. తమ ఇళ్లను సర్వే చేసి నెంబర్లు వేసి అధికారులు చేతులు దులు పుకున్నట్లుగా ఆవేదన వ్యక్తం చేశారు. ఓసి ప్రారంభమై ఏడు సంవత్సరాలు గడుస్తున్న జెన్కో అధికా రులు పట్టించుకోవడం లేదని వాపోయారు. బాంబు బ్లాస్టింగ్ వల్ల ఇండ్లు బీటలు మారడమే కాక అనారోగ్యాల బారిన పడుతు న్నామని, తమను సురక్షిత ప్రాం తాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. భూ నిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ కార్యదర్శి తాండ్ర సంతోష్, కొమ్ము సమ్మయ్య పాల్గొన్నారు.

కేంద్రం విధానాలపై కలిసికట్టుగా ఉద్యమించాలి

● స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-జనగామ



కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కలిసి ఉద్యమించాల్సిన అవసరం ఉందని మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తు న్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నానిర్వహించారు. ఈ ధర్నాకు కడియం శ్రీహరి వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలో వచ్చిన నాటి నుండి రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ నిరంతరాయంగా పోరాడుతున్నది ప్రజాసంఘాలు ఎర్రజెండా సంఘాలు మాత్రమే అన్నారు. అదేవిధంగా ఈ పోరాటానికి సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమ లు చేయడం కోసం కట్టుబడి నిబద్దలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచే స్తు న్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివ ద్ధి పనులకు సహకరించవలసింది పోయి కేంద్ర బీజేపీ ప్రభుత్వం దానిని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. జనగామ జిల్లాలో ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలి ఇప్పించి ఇండ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

30న జిల్లా సదస్సు జయప్రదం చేయాలి

● కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ఈనెల 30న జిల్లా కేంద్రంలోని గాయత్రి పంక్షన్ హాలులో కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో గౌడ సంఘం కమ్యూనిటీ భవనంలో మండల అధ్యక్షులు మాచర్ల రఘురాములుతో కలిసి కరపత్రాల్ని విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేజీకేఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే కల్లుగీతా కార్మిక సంఘం 67వ వార్షికోత్సవానికి జిల్లా నలుమూలల నుండి గౌడ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు గట్టు రమేష్, మండల అధ్యక్షులు మాచర్ల రఘురాములు, ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు గట్టు ఉప్పలయ్య, బంగ్లా శ్రీనివాస్, ఇల్లందుల శ్రీను పాల్గొన్నారు.

నమోదు ప్రక్రియ ఎంతో కీలకం

● కలెక్టర్‌ను కలిసిన క్వాలిటీ చెక్ మేనేజర్ రవిచంద్ర

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రఘునాథపల్లి మండలంలోని ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన సర్వే డేటా ఆన్లైన్ కంప్యూటరీకరణ కేంద్రాన్ని సందర్శించి, డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను మంగళవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి ఉపముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జిల్లాకు విచ్చేసిన క్వాలిటీ చెక్ మేనేజర్ రవిచంద్ర పరిశీలించారు. అనంతరం ఆయన కలెక్టరేట్లో కలెక్టర్ ను కలిసి నివేదించారు. ఈ సందర్భంగా సమగ్ర సర్వేలో సేకరించిన వివరాలను ఏ విధంగా డేటా ఎంట్రీ ఆపరేటర్ లు ఆన్లైన్ నమోదు చేస్తున్నారో పర్యవేక్షించి, సంబంధిత వివరాలపై ఆరా తీశారు. వివరాల నమోదులో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే అధికారుల దృష్టికి తీసుకురావాలని, సకాలంలో ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా కృషి చేయాలన్నారు. డేటా ఎంట్రీలో ఎటువంటి తప్పులు జరగకుండా సరిచూసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. ఈ పరిశీలనలో క్వాలిటీ చెక్ మేనేజర్ వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బిర్సా ముండా చిత్రపటానికి ఘన నివాళి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధ్యక్షతన నవంబర్ 15న ధర్తి ఆబా భగవాన్ బిర్సాముండా జయంతి సందర్భంగా ఈ నెల 26 వరకు జిల్లాలోని ఎంపిక చేసిన ఆరు మండలాల్లోని తొమ్మిది గ్రామాలలో ఈ వేడుకలను నిర్వహించగా, నేడు ముగింపు రోజు నేపథ్యంలో బిర్సా ముండా చిత్రపటానికి వారు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ప్రేమకళ, కలెక్టరేట్ ఏఓ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన అంగన్‌వాడీ కేంద్రానికి ఎమ్మెల్యే భూమిపూజ

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల కేంద్రంలో కమ్మరిపేట గల అంగన్వాడి నాలుగవ సెంటర్ సొంత భవన నిర్మాణం కోసం 12 లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో కేటాయించిన భవనానికి అంగన్వాడి సూపర్వైజర్ రంగమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం హాజరై భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సన్మానం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో మండలంలోని చాగల్లు గ్రామంలో వందరోజులు మించిన ఉపాధిహామీ కూలీలు కత్తెరశాల ధర్మయ్య, చేపూరి లింగమ్మను వేర్వేరుగా మంగళవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి సత్యం, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణితో కలిసి శాలువాతో సత్కరించి, అభినందించారు. ముందుగా రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామంలో కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి.రాధిక, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కుల యాదగిరి, చేపూరి ప్రభాకర్, పొన్న రాజేష్, వీఓఏ కవిత, అంగన్ వాడీ కార్యకర్తలు గీత, మరియ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

● స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ జి.వేణు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



సైబర్ నేరాలపట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని స్టేషన్ ఘనపూర్ సీఐ జి.వేణు అన్నారు. స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు పలువిషయాలపై అవగాహన కల్పించారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరాలకు పాల్పడు తున్నారన్నారు. ఇంజనీరింగ్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులైనందున సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. అంతేకాక సైబర్ మోసాలకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, చుట్టూ సమాజాన్ని విద్యార్థులు జాగృతం చేయాలన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే 90శాతానికి పైగా సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని లక్ష్యంగా చేసుకుని నేరగాళ్ళు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. వాటి కట్టడికి అప్రమత్తత ఒక్కటే మార్గమన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వైపు వెళ్తే జీవితాలు నాశనం అవుతాయన్నారు. విద్యార్థులు క్షణిక ఆవేశాలకు దూరంగాఉండాలన్నారు.

ఈకార్యక్రమంలో ఎస్సైలు బొల్లం వినయ్ కుమార్, గూడెపు రమేష్, పోలీస్ సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ

నవ తెలంగాణ-జనగామ కలెక్టరేట్



భారత రాజ్యాంగం ఆవిర్భవించి 75 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, జనగామ ఆర్డీఓ గోపీరామ్, జనగామ ఏసీపీ పార్థసారథి, ఘనపూర్ (స్టేషన్) ఏసీపీ భీమ్ శర్మ లతో కలిసి ముఖ్య అతిథి ఘనపూర్ (స్టేషన్) ఎంఎల్ఏ కడియం శ్రీహరి భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలలో స్వాతంత్ర్యాన్ని, అంతస్థుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చుటకు, వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ, సౌభ్రాత త్వాన్ని పెంపొందించడానికి 1949 నవంబర్ 26న మన రాజ్యాంగ పరిషత్ లో ఎంపిక చేసుకొని శాసనముగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేమే ఇచ్చుకుంటున్నాం అని భారత రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, యువతీయువకులు, పోలీసు అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక : ఎమ్మెల్యే కడియం





● కత్తి కంటే పదునైనది ఓటు - ధూంధాంగా కళా ప్రదర్శనలు

● సంక్షేమ పథకాలను ఆట, పాటలతో ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భారతదేశమంటే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ఘనపూర్ (స్టేషన్) ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి కావస్తున్న సందర్భంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్‌హాల్‌లో ప్రజాపాలన ప్రజావిజయోత్సవ వేడుకలను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధ్వర్యంలో ధూం..ధాంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జనగామ ఆర్డీఓ గోపీరామ్, జనగామ ఏసీపీ పార్థసారథి, ఏసీపీ భీమ్ శర్మలతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ఆరంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కడియం మాట్లాడుతూ నేడు భారత రాజ్యాంగం ఆవిర్భవించి 75 ఏళ్ల పూర్తి చేసుకోవడం మనకు ఎంతో గర్వ కారణమన్నారు. ఈరోజు మన అందరికి ఎంతో ప్రత్యేకమైన రోజన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం 1949, నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రచించారని, రాజ్యాంగ రచనలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రధాన భూమిక పోషించారన్నారు.

దేశంలో సమసమాజం ఏర్పడాలనే లక్ష్యంతో రాజ్యాంగం మనకు కత్తి కంటే పదునైన ఓటు హక్కును కల్పించిందన్నారు. ఆ ఓటును ప్రజలు అమ్ముకోకూడదని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. 75 ఏళ్ల గణతంత్రంలో 106సార్లు రాజ్యాంగ సవరణలు జరిగాయని, రాజ్యాంగ పీఠికను, మూల సూత్రాలను మార్చకూడదని ధర్మాసనం కూడా చెప్పిందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు పెద్దపీట వేయాలన్నారు. 50వేల కొత్త ఉద్యోగాలను ఇచ్చిన మొదటి ప్రభుత్వం తెలంగాణ అని, రైతులకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో పంట రుణాలను మాఫీ చేసినట్లు తెలిపారు.

ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పథకాల అమలు....

ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం, ఎటువంటి వివక్ష లేకుండా భావ ప్రకటన స్వేచ్ఛాహక్కు, సౌభ్రాతృత్వ స్వేచ్ఛా హక్కులను అనుసరించాలని, ప్రభుత్వం నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.

జిల్లాలో ఇప్పటివరకు 1,29,29,323 మంది మహిళలు ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించున్నారని, దీని ద్వారా మహిళలకు రూ.61 కోట్ల57 లక్షల 55 వేలలబ్ధి చేకూరిందని, గృహజ్యోతి పథకం కింద 87,630 జీరో బిల్లులు జారీ చేయడం జరిగిందని, 87,630 కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని, దీని ద్వారా రూ.19 కోట్ల 8లక్షల రాయితీ అందజేసిందన్నారు. రైతు రుణమాఫీ పథకం కింద 57,347 మంది రైతన్నలకు రూ.487 కోట్ల 13లక్షల 59వేల రుణ మాఫీ జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద 3,750 మంది పేదలకు రూ.5 నుంచి రూ.10లక్షల వరకు చికిత్సలు పొందారన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకం కింద 1,19,58 మందికి లబ్ధి చేకూరిందని, ఇందుకు గాను రూ.4 కోట్ల 52 లక్షల సబ్సిడీ అందించిందన్నారు. యువ వికాసం పథకం కింద జిల్లాలో 58 నర్సుల ఉద్యోగాలు, 198 డీఎస్సి టీచర్ ఉద్యోగాల నియామక పత్రా లు అందజేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

ఆహ్లాదకర వాతావరణంలో సాగిన కళాయాత్ర ప్రదర్శనలో జిల్లా కి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు చక్రాల రఘు బృందం ఆటపాటలు, నాటికలతో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పాలనను ఆవిష్కృతం చేశారు. అనంతరం సాంస్కృతిక కళాకారులను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. అలాగే జిల్లాకు చెందిన తెలంగాణ సాంస్క తిక సారధి కళాకారులు పిన్నింటి సత్యం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలపై రచించి, పాడిన పాట సీడీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, యువతీయువకులు, పోలీసు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి





● సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న

● జనగామ జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా

నవతెలంగాణ-జనగామ

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల రైతు కార్మిక వ్యవసాయ, కూలీల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటానికి సంసిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి యాటల సో మన్న పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు భార్య రాధిక నిర్వహించారు అనంతరం కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా తెలంగాణ రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, గంగాపురం మహేందర్ లు అధ్యక్షత వహించగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగరపు రమేష్ లు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చిన నాటి నుండి రైతు, కార్మిక, వ్యవసాయ కూలీ, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అమ్మివేస్తూ అంబానీ అదానివంటి బడా కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ వేస్తూ స్వాగతిస్తుందన్నారు. రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల చేతుల్లో ఉన్న భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించే కుట్రని కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు. ఈ కుట్రలను 13 నెలలపాటు ఢిల్లీ నడిబొడ్డున మోడీ ప్రభుత్వాన్ని అష్టదిగ్బంధనం చేస్తే ప్రజా రైతు వ్యతిరేక చట్టాలను గత్యంతరం లేక మోడీ ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా దేశ రైతాంగానికి క్షమాపణ చెప్పి నల్ల చట్టాలను రద్దు చేసిందన్నారు. చికాగో నగరంలో పోరాటం చేసిన కార్మికుల స్ఫూర్తితో సాధించుకున్న 47 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోర్డ్ లను మార్చి పని గంటల పద్ధతిని ఎనిమిది గంటలకు కాకుండా 12 గంటలకు తీసుకువచ్చే కుట్రలు చేసిందన్నారు. యూపీఏ వన్ హయాంలో వామపక్షాల మద్దతుతో నాడు తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించాలని పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ క్రమంలో బిజెపి ప్రభు త్వం మాత్రం ఉపాధిహామీ చట్టానికి బడ్జెట్లో నిధులు కేటాయింపుల్లో వివక్ష చూపుతోందన్నారు. 200 రోజుల కూలీ పని దినాలు కల్పించాలని, రోజువారీ కనీస కూలీ వేతనం రూ.600 లు ఇవ్వాలనిడిమాండ్ చేశారు. రుణ విమోచన చట్టం తీసుకురావాలని, సమగ్ర పంటల బీమాచట్టాన్ని రూపొందించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని కోరారు. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా వానకాలం యాసంగి నిధులను రైతుల ఖాతాలో తక్షణమే జమ చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, సమగ్ర పంటల బీమా పథకాన్ని రూపొందించాలని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఆది సాయన్న, జిల్లా కార్యదర్శి చొప్పరి సోమయ్య, ఏఐకెఎఫ్ జిల్లా కార్యదర్శి రవీందర్‌గౌడ్, మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, యాదలక్ష్మి, భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జోగు ప్రకాష్, తాండ్ర ఆనందం, రమావత్ మీట్యా నాయక్, అన్నబోయిన రాజు, పయోవుల బిక్షపతి, పుత్తనూరి ఉపేందర్, యాకన్న, రైతులు కార్మికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే





నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివ ద్ధి చెందుతాయని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వల్మీడీలో అంగన్వాడి కేంద్రానికి, మల్లంపల్లిలో గ్రామపంచాయతీ భవనానికి, బమ్మెరలో సిసి రోడ్ల నిర్మాణానికి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన నాటినుండి ప్రజా పాలనతో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిలగాని కుమార స్వామిగౌడ్, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి, మల్లంపల్లి తాజా మాజీ సర్పంచ్‌లు వీరమనేని యాకాంతరావు, గిరగాని హేమలత, జలగం నాగభూషణం, మాజీ ఎంపీపీలు గడ్డం యాక సోమయ్య, కే శ్రీనివాస్, జలగం కుమార్,గుగ్గిళ్ళ ఆదినారాయణ, నీరటి చంద్రయ్య, చింతం వెంకన్న, బత్తిని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కాంగ్రెస్ సంకల్పం

కొడకండ్ల : పాలకుర్తి నియోజకవర్గంలోని పల్లె గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ సంకల్పమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన నర్సింగాపురంలో రూ.20లక్షలతో నిర్మాణం చేపట్టే నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ రంగాపురంలో రూ.12లక్షలతో చేపట్టే అంగన్వాడీ నూతన భవనానికి భూమిపూజచేశారు. కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు చెప్పే కల్లిబల్లి మాటలు తిప్పి కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్, యూత్ నాయకులు రాజేష్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్, సీనియర్ నాయకులు వెంగళరావు, సోమ నరసయ్య, వివిధ గ్రామాలకు చెందిన గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాంత్ గౌడ్‌ను కలిసిన సీపీఐ(ఎం) నేత తమ్మినేని



నవతెలంగాణ-దేవరుప్పుల

హైదరాబాద్ లో గల జనగామ జిల్లా బిఆర్ఎస్ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపి తమ్మినేని వీరభద్రం లు మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ ఆహ్వానం మేరకు వచ్చిన తమ్మినేనిని ఆప్యాయంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. వారివెంట సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జీ. నర్సింహారావు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.సత్యం, బీఆర్ఎస్ నాయకులు గూడురు మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని వాణిజ్య, వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకోవాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ



జనగామ జిల్లాలో ఫైర్ నిబంధనలు పాటించని వేద వాణిజ్య వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్లో మంగళవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషాకు అందజేశారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లాలో వాణిజ్య, వ్యాపార సంస్థలు కనీస ఫైర్ నిబంధనలు పాటించకపోవడం వల్ల వరుస అగ్ని ప్రమాదాలు జరుగుతుండడంతో ఆస్తినష్టంతో పాటు ప్రజల ప్రశాంతమైన జీవనానికి భంగం వాటిల్లుతుందని తెలిపారు. వ్యాపారులకు కనీస నిబంధనలు తెలియక పోవడం వీటికి కారణమవుతుందన్నారు. జిల్లాలోని షాపింగ్‌మాల్స్, సూపర్ మార్కెట్లు, బట్టల దుకాణాలు, వైన్‌షాపులు, బార్‌అండ్‌రెస్టారెంట్లు, ప్రైవేటు ఆసుపత్రులు, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ఫంక్షన్ హాలు, కాటన్ మిల్లులు, ఇలా అనేక వ్యాపార విద్య వైద్యరంగాలకు సంబంధించిన వారు కనీస ఫైర్ నిబంధనలు ఎవరు పాటించడం లేదని విమర్శించారు. సంబంధిత అగ్నిమాపక శాఖ అధికారులు మామూళ్లమత్తులో పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అగ్ని ప్రమాదాల నివారణకు పోలీసు,రెవెన్యూ అగ్నిమాపకశాఖ విభాగాలను సమన్వయం చేసి టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసి విరివిగా తనిఖీలు నిర్వహించాలన్నారు. నిబంధనలు పాటించని వాటిపై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విస్తరిస్తున్న జనగామ జిల్లా కేంద్రంలో అధునాతనమైన 5ఫైర్ ఇంజన్లనుఅందుబాటులో ఉంచాలనికోరారు. అలాగే మంటలను ఆర్పే కార్బండయాక్సైడ్ రసాయనాలను అందుబాటులో ఉండే విధంగా చూడాలని ప్రభుత్వానికి నివేదించాలని కలెక్టర్‌ను కోరారు.

ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని వాటర్ ప్లాంట్లను సీజ్ చేయాలి

● సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణంలో ఐఎస్ఐ అనుమతి లేని వాటర్ ప్లాంట్ ను సీజ్ చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) కార్యాలయంలో శాఖ కార్యదర్శుల సమావేశానికి కల్యాణము లింగం అధ్యక్షత వహించగా జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్, చైర్మన్, పాలకవర్గం నిర్లక్ష్యం వీడి వాటర్ ప్లాంట్లను సీజ్ చేసి జనగామ పట్టణంలో మంచినీటిని అందించాలని డిమాండ్ చేశారు. జనగామ పట్టణంలో ఐఎస్ఐ మార్కులేని వాటర్‌ప్లాంట్లు పుట్టగొడుగుల పుట్టు పుట్టుకొస్తున్నప్పటికీ మున్సిపల్ చైర్మన్ తో పాటు పాలకవర్గం ఏంచేయలేకపోతుందన్నారు. చీటకోడూర్ డ్యాం దగ్గర కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం వాటర్ ఫిల్టర్ బెడ్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రతీనెల నీటి శుద్ధి చేసేందుకు లక్షలు ఖర్చు చేస్తున్న ప్పటికీ పట్టణ ప్రజలకు శుద్ధమంచినీరు అందించలేక పోతున్నారన్నారు. దీంతో పట్టణంలో ప్రతీ వీధికో వాటర్‌ప్లాంట్ పుట్టుకొస్తున్నాయన్నారు. కనీస నిబంధనలు లేకుండా నీటి శుద్ధికి వాడవలసిన పదార్థాల సక్రమంగా వాడకపోవడంతో వాటర్ ప్లాంట్ల ద్వారా సక్రమమైన మంచినీరు అందక పోవడంతో ప్రజలు కీళ్ళు,కాళ్ల నొప్పులతో ప్రజలు బాధపడుతున్నారన్నారు. అధికారులు స్పందించనిపక్షంలో ప్రజలందరినీ ఐక్యం చేసి మున్సిపల్ ముట్టడికి సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం) పట్టణ కమి టీ సభ్యులు పగిడిపల్లి బాలమణి, బండ సౌందర్య, శాఖ కార్యదర్శులు దామెర అబ్రహంలింకన్, కొమ్ములోని రాజు, మాదాసి సుధాకర్, బాలస్వామి, తిప్పారపు తులసి, కొడిదాల అంజమ్మ, రజియా, నమలిపురి రమా, పరిషలక్ష్మి, లక్ష్మిలు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి

● కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత విశిష్టస్థానం కలిగి ఉందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో దళిత బహుజన విలేకరుల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం 75వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, రాజ్యాంగం పుస్తకానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న ప్రతి పౌరుడికి ఒకే విధమైన భావప్రకటన స్వేచ్ఛ ఆర్టికల్ 19 (1)ఏ పొందుపరిచి సమానత్వం చాటారని కొనియాడారు. దేశంలో సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనతో పాటు లింగ సమానత్వం కోసం అనేక చట్టాల్ని రూపొందించినట్లు వెల్లడించారు. ఇంత గొప్ప విశిష్టత కలిగిన రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మన్సూరి, డిపిఆర్ఓ పల్లవి, అదనపు పౌర సంబంధాల అధికారి శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టులు ఎండబట్ల భాస్కర్, కాసానిఉపేందర్, కన్నారపు శివశంకర్, తిప్పారపు ఉపేందర్, మాచర్ల ఆశీశ్, బొమ్మ గాని శ్రీకాంత్, సుధాకర్, మణి, జలగం రాము, ఎస్ఎఫ్ఐ ధర్మభిక్షం, జిశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మహబూబాబాద్

5

బుధవారం నవంబర్ 27, 2024 www.navatelangana.com

మహిళల ఆర్థిక స్వావలంభనే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మురళీ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ఆర్థిక వనరులు పెంచుకునేందుకు సంఘాలుగా ఏర్పడి స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మహిళ శక్తి క్యాంటీన్‌ను ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా మైనారిటీ నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని గ్రామాలకు పంచాయతీ భవనాలు

ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



దశలవారిగా మహబూబాబాద్ నియోజ కవర్గంలోని అన్ని గ్రామ పంచా యతీలకు భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ మండలం, సోమ్లా తండ గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎన్నో రోజుల నుండి గ్రామ పంచాయతీ భవనం లేక ఇక్కడ స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయం లోనే మన సోమ్లు తండా కి గ్రామ పంచాయతీ భవనాన్ని ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద సాంక్షన్‌చేయించి రూ.20 లక్షల వ్యయంతో మన సోమ్లా తండా గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించబోతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్ట కంటి రాంరెడ్డి , మాజీ సర్పంచ్ బాలాజీ, మాజీ ఎంపీటీసీ రామచంద్ర, గ్రామ అధ్యక్షులు, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన

మహబూబాబాద్ మండలం ఉత్తరతండా గ్రామపంచాయితీ పరిధిలో రాయకుంటతండాలో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ శంకుస్థాపన చేశారు . ఈకార్యక్రమంలో మహబూబాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్ట కంటి రాంరెడ్డి, గ్రామ అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

ఆదాని అవినీతిపై విచారణ జరిపించాలి

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



గౌతం అదానీ ముడుపుల వ్యవహారంపై ప్రభుత్వ విచారణ సంస్థలు ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు ఎందుకని డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈడీ), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఈ), బీఎస్ఈలు ఈ అంశంపై మౌనంగా ఉన్నాయి ఎందుకని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్నపు సోమయ్య ప్రశ్నించారు. మంగళవారం సీపీఐ(ఎం) పార్టీ టూ టౌన్ ఏరియా కమిటీ సమావేశం బానోత్ వెంకన్న అధ్యక్షతన పత్తిపాక లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సోమయ్య హాజరై మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు, బీజేపీయేతర ప్రభుత్వాల్లోని వ్యక్తులపై రూ.100 కోట్ల మోసం ఆరోపణలు వస్తేనే అడ్డగోలు విచారణలు చేపట్టే ఈ ఎజెన్సీలు, అదానీ వేల కోట్ల లంచాలు ఇచ్చారని స్పష్టమవుతోన్న నిశ్శబ్దంగా ఎందుకు ఉన్నాయనిప్రశ్నించారు . ప్రధానీ మోడీకి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన అదానీకి తాజా మోసంపైనా ఆయా సంస్థలు రక్షణ కల్పిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నప్పటికీ . సెబీ కూడా స్పందించకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే ఆదాని అవినీతిపై విచారణ జరిపించాలని లేనియెడల తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈసమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ మహబూబాబాద్ సిటీ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్, టూ టౌన్ ఏరియా కార్యదర్శి అల్లి శ్రీనివాస్ రెడ్డి, హేమానాయక్, మహమ్మద్ రజాక్, మందుల మహేందర్ ఎస్కే.తజ్జు, లాలయ్యలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ డిపో బస్సును గుండెపూడి మీదుగా నడపాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, గుండగాని మధుసూదన్

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ డిపో బస్సులు గుండెపుడి మీదుగా నడపాలని సీపీఐ(ఎం) నాయకులు డిపో మేనేజర్ శివప్రసాద్‌కి మరోసారి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని అందించారు, మంగళవారం గుండెపుడి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు మేనేజర్ ను కలిసి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బస్సు పునరుద్ధరణ త్వరగా త్వరితగతిన జరగకపోతే, పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించి బస్సు వచ్చేవరకు పోరాడుతామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల నాయకులు బాణాల రాజన్న లక్ష్మయ్య, కందాల రమేష్, బోడుపట్ల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

ప్రవేట్ అండ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి

పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబబాద్



రవాణా రంగ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రవేట్ అండ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని ఆర్తి గార్డెన్ సెంటర్ ఆటో కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో సమావేశమై ఏరియా కమిటీ వేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి పాల్గొని మాట్లాడారు. రవాణా రంగం కార్మికుల సమస్యలను ప్రభుత్వం జోక్యం చేసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిఎడలరవాణా రంగ కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నక్క వెంకన్న, కార్యదర్శిగా బొల్లెద్దు మధు, కోశాధికారిగా కొండ నరేష్, కమిటీ సభ్యులుగా షేర్ల శ్రీనివాస్, భూక్యరాజులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అంకం ధర్మయ్య, ఎస్కే. ముస్తఫా, అంతటి కోటేష్, కట్ల సుధాకర్, కేశబోయిన అశోక్, గుగులోతు నిజ్జు, లింగాల మోహనకృష్ణ, జంగం వెంకన్న, స్కైలాబ్, దిడ్డి లింగయ్య, కోడెమ్ అంజయ్య, పరకాల బాలకృష్ణ, చిలపాక సుధాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబునాయక్‌కు సన్మానం

నవతెలంగాణ-బయ్యారం:

ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబునాయక్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొట్టమొదటిసారిగా మంగళవారం మండలానికి వచ్చిన సందర్భంగా వారికి మండల హనుమాన్ స్వాములు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బానోతు రాము, ధరావత్ నాగు, భూక్య నరేష్, బానోతు రాజేష్, భూక్య రవి, గుగులోత్ నరేష్, ఆదిత్య, సురేష్, వీరన్న, చంద్రు, చంటి తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీలను బలోపేతం చేస్తాం

ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



నియోజకవర్గంలోని అంగన్‌వాడీలను బలోపేతం చేసి శాశ్వత భవనాలను నిర్మిస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని రత్తి రామ్ తండా గ్రామంలో నూతన అంగన్‌వాడీ భవన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీకి అంగన్‌వాడీ స్కూల్ భవనాలు, గ్రామపంచాయతీ బిల్డింగ్స్, గ్రామాలలో పండుగ వాతావరణానికి తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖామంత్రి సీతక్కలకు తెలియజేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గూగులోతు భాస్కర్, సత్యపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, బాలాజీ, మదన్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామ నాయకులు,కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో సంక్షేమానికి పెద్దపీట..

తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఫ్యామిలీ కార్డు..

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే

డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..

నవతెలంగాణ -మరిపెడ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా పాలనలో సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని గిరిపురంలో రూ:20 లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన, నిలికుర్తి గ్రామంలో రూ.5 లక్షల తో అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలలో జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు 53 వేల పోస్టులు భర్తీ, విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు పెంపుదల, రైతులకు రూ.500 రూపాయల బోనస్ ఇచ్చినట్లు వెల్లడి ంచారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. బడ్జెట్ సమావేశాల అనంతరం ఆసరా పెన్షన్లు పెంచుతా మన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్కే. తాజోద్దీన్, ఎంపీడీవో పి.విజయ, సీడీపీవో ఎల్లమ్మ, పంచాయతీ రాజ్ డీఈ నరసింహనాయక్, ఏఈ కె.అజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎస్కే.అఫ్జల్, కోట వెంకటరెడ్డి, వీసారపు శ్రీపాల్ రెడ్డి, గంధసిరి భిక్షపతి, అలవాల ఉపేందర్, గుండగాని వెంకన్న, కొంపెల్లి సురేందర్ రెడ్డి, గిరిపురం గ్రామ అధ్యక్షులు వల్లపు కొండయ్య, ఉపాధ్యక్షులు లింగయ్య, బాష్పంగు మైసయ్య, సైదులు పాల్గొన్నారు.

డోర్నకల్, సీరోల్ మండలాల్లో విస్తృతంగా పర్యటన

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సిరోలు మండలం మన్నెగూడెం గ్రామంలో అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయుని సేవలను స్మరించుకున్న ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రునాయక్‌ను పూలదండతో సత్కరించారు. అనంతరం డాక్టర్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీన్యాయం,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రా తృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడిన సందర్భంగా సామాజిక న్యాయం విలువలకు పెద్దపీట ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన రూపకర్తలను స్మరిస్తూ, దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈకార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం.. ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం..

ఎమ్మెల్యే మురళీనాయక్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-గూడూరు

ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని, ఆరు గ్యారంటీలను తప్పక అమలుచేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ శంకుస్థాపన చేశారు. గూడూరు గ్రామ పంచాయతీలో అదనపుభవనం, లైన్ తండాలో అంగన్‌వాడీ కేంద్రం, లక్ష్మీపురంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. తదుపరి గూడూరులో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మురళీ నాయక్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి సంవత్సరం కావస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొల్పాలని, మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పంచాయతీ రాజ్‌శాఖామంత్రి దనసరి అనసూయ సీతక్కలు అని గ్రామాల్లో అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో మన కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు, సీసీ రోడ్లు నిర్మించాలని , పేదలకు బడుగు బలహీనర్గాలకు లబ్ది జరగాలన్న సంకల్పంతో నిధులు మంజూరు చేసి అభివృద్ధికి తొడుపడుతున్న మన ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. రానున్న రోజులలో రైతు బంధు, రైతు భరోసా, మహిళలకు రూ.2500, పింఛన్ల పెంపు పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తహసీల్దార్‌శ్వేత, ఎంపీడీవో వీరస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్ల వెంకన్న, జిల్లా నాయకులు వాంకుడోతు కొమ్మాలు, బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి వివిధ గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అభివృద్ధిని ఓర్వలేకనే.. బీఆర్ఎస్ తప్పుడు వ్యాఖ్యలు..

ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

సీసీ రోడ్డు పనులు ప్రారంభం..

21 మంది లబ్ధిదారులకు

కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఇనుగుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ తప్పుడు వ్యాఖ్యలను ఇస్తున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద మండలంలోని పలు గ్రామాలకు చెందిన 21 మంది కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని ఇనుగుర్తి, లాలు తండా గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ.10 లక్షలతో మంజూరైన సిసి రోడ్లను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మండలంలోని లాలుతండా జీపీకి రూ.20 లక్షల నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ఉచిత బస్సు, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ ప్రభుత్వ అందిస్తున్న సన్న ధాన్యంకు బోనస్ రూ.500 లతోపాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఎంపీడీవో క్రాంతి, డీటీ ఆకుల రవి, ఏఈ విద్యాసాగర్, పార్టీ మండల అధ్యక్షుడు కొరిలి సతీష్, జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య తమ్మడపల్లి కుమార్, మీటు నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్‌రెడ్డి, తుమ్మనపల్లి సతీష్, మామిడి జనార్ధన్, శ్రీనివాస్‌రెడ్డి, కామినేని సురేష్, బైరు శ్రీనివాస్, కొయ్యండి యాకాంతం, కాలేరు శివాజీ, దేవులపల్లి వెంకన్న, వల్లంల మురళి, పరుపాటి రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గాన్ని రోల్ మోడల్ చేస్తా..



కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి దిశగా తెలంగాణ

ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర:

అభివద్ధి, సంక్షేమ పథకాల అమలులో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్ చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండలంలోని గంట్లకుంట, కొరిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే మంగళవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి దిశగా పయనిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు, ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకొని, వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్, తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎంపీడీవో వేణుమాధవ్, ఉపాధ్యక్షులు రంగు మురళీగౌడ్, ప్రధాన కార్యదర్శి పాడిశెట్టి సైదులు గౌడ్, బానోతు గోపాల్‌నాయక్, దాసరి శ్రీనివాస్, ముత్తినేని శ్రీనివాస్, బొమ్మెరబోయిన రాజు, ఎర్ర సబితా వెంకన్న, బీసు హరికృష్ణ, వేముల వెంకన్న, వీరారెడ్డి, బానోతు వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముత్తినేని సోమన్న, ఎండీ ముక్తార్ పాషా, మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్యగౌడ్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కొంద్రాతి శ్రీనాథ్, కన్నె సతీష్, చింతల వెంకన్న, బండి లచ్చయ్య, ఎరుకలి యాకయ్య, కొంద్రాతి కొమరమల్లు, ఈరేంటి శ్రీనివాస్, బందు వెంకన్న, చెరుకు సత్యం, కన్నెసంతోష్, చింతల యాకయ్య, చింతకింది ఆంజనేయులు, చింతల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి..

ఎమ్మెల్యే కోరం

నవతెలంగాణ-గార్ల:



గిరిజన తండాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో మండలంలోని బిఆర్ ఎన్ తండాలో సీసీ రోడ్లు నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎంపీడీవోమంగమ్మ డిప్యూటి తహశీల్దార్ సుధాకర్, డీఈ వాసు, పీఏసీఎస్ చైర్మన్ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, మాజీ ఎంపీపీ మాళోతు వెంకట్‌లాల్, మాజీ జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ నాయకులు గుండా వెంకటరెడ్డి, బానోత్ రవి, బి.నాగేశ్వర్‌రావు, బి.సురేష్, మాజీ సర్పంచ్‌లు బానోత్ ప్రవళిక, జె.రమేష్ తదితరులు ఉన్నారు.

డీసీసీబీ బ్యాంక్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-తొర్రూరు



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ)ను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు త్వరగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వవలసిందిగా ఆదేశించారు. అదేవిధంగా అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆధార్ లు గా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని సూచించారు.సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న రుణాలను కూడా లీగల్‌గా కవర్ చేసి సంఘాలను పటిష్టం చేయాలని, లోన్ రికవరీ పాలసీ మార్గదర్శకాలపై, డిపాజిట్స్ పై ఆయన బ్యాంక్ సిబ్బందికి సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో డీసీసీ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



కేజీబీవీ సమస్యలపై దశలవారీ పోరాటం

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు(కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లోని ఉపా ధ్యాయులు, ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో నిర్వహించిన సమావేశం లో మల్లారెడ్డి మాట్లాడుతూ కేజీబీవీ ఉద్యోగులకు టైమ్ స్కేల్ ఇవ్వాలని, ఏళ్ల తరబడి ఒకే వేతనంతో ప్రభుత్వం శ్రమదోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు. బేసిక్ పే సాధన కోసం దశలవారీ పోరాటం చేయాలని రాష్ట్ర కమిటీ తీర్మానించిందని, ఈ నెల 27, 28 పాఠశాల స్థాయిలో భోజన విరామ సమయంలో ఆందోళన కార్యక్రమాలను ప్రారంభించాలని, జనవరి 28న హైదరాబాద్‌లో మహాధర్నా జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ నిర్వహించాలని తీర్మానించారు. సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.యాకూబ్, కేజీబీవీ రాష్ట్ర కోశాధికారి ఎం.మంజుల, రాష్ట్ర కమిటీ సభ్యులు వె.శ్రీదేవి ఉపాధ్యాయినిలు మున్ని, ఉష, విజయ, స్వరూప, పార్వతి, సరోజ, దుర్గాలక్ష్మి, సుధా, వసంత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి విద్యా రంగంపై ప్రస్తావించిన అంశాలు-పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరి గింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గత ఐదున్నర సంవత్సరాలనుండి ఎమ్మెల్సీ గా నిరంతరం విద్య ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరం కోసమే పనిచేయడం జరిగిందని, మండలి సమావేశాలలో అన్ని రోజులు హాజరై గత ప్రభుత్వ కాలంలో ప్రతి సమస్య పై మాట్లాడటం జరిగిందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కరం కోసం నల్గొండ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. కావున మార్చి 2025లో జరుగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సింది గా కోరారు. ఈసమావేశంలో టీఎస్ యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా కోశాధికారి కె.నాగమల్లయ్య, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ యూ.వెంకటేశ్వర్లు, తొర్రూరు మండల ఉపాధ్యక్షులు చైతన్య,, కార్యదర్శి రాయలు, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి కె.వంశీకృష్ణ, ఉపాధ్యక్షులు పార్వతీ రాథోడ్, కార్యదర్శి కె.వెంకన్న, నరసింహులపేట ఉపాధ్యక్షులు నాగు మీరా, నెల్లికుదురు మండల అధ్యక్షులు రంజిత్ కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం రక్షించుకుంటే దేశాన్ని రక్షించుకున్నట్లే..

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి

నవతెలంగాణ-మహబూబాబాద్



నేటి యువత రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలని రాజ్యాంగాన్ని మనం రక్షించుకున్నట్లయితే దేశాన్ని రక్షించుకున్నట్టే అని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, సామాజిక చైతన్య వేదిక స్థాపకులు గుగులోతు కిషన్ నాయక్‌లు యువతకు పిలుపునిచ్చారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సాయి దత్త ఒకేషనల్ కాలేజీలో మల్లేష్ అధ్యక్షతన జరిగిన రాజ్యాంగం సామాజిక న్యాయం సెమినార్‌లో సంయుక్తంగా ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. భారత రాజ్యాంగం అంబేద్కర్ ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాజ్యాంగం సామాజిక న్యాయం అనే విషయంపై సెమినార్ ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని మనువాద సిద్ధాంతకర్తలు, భావాజాలం ఉన్న వ్యక్తులు మార్పులు చేర్పులు చేయాలని దురాలోచన వలన అనేక వర్గాలకు అన్యాయం చేయాలనే ఆలోచన మానుకోకుంటే ఈ దేశ యువత ఉద్యమించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నేతలు మచ్చ వెంకన్న, సోమారపు ఎల్లయ్య, నాయకులు మంగీలాల్, వాంకుడోతు కిషన్‌నాయక్, సంపత్ సోమన్న, సారమ్మ మౌనిక, సుజాత, గణేష్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని విప్‌కు వినతిపత్రం

నవతెలంగాణ-కురవి



ప్రభుత్వ సంక్షేమ పథకాల పథకాల ప్రారంభోత్సవ కార్యక్ర మంలో డోర్నకల్ నియో జకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ రాజోలు గ్రామ పర్యటన సందర్భంగా,గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను మంగళవారం సీపీఐ(ఎం) రాజోలు గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి నాళం వెంకన్న ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌ను కలిసి సమస్యలను వివరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ మండల నాయకులు షేక్ మల్సర్, రాయల మనోహర్, కేదాసు మాధవరావు, గుండా వెంకటేశ్వర్లు, గోపి రామ్మూర్తి, బసనబోయిన వెంకటరాములు, పాశం వెంకన్న, షేక్ సైదులు, గొల్లపల్లి భిక్షపతి, గొల్లపల్లి కృష్ణ, బూరుగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:





కేసముద్రం స్టేషన్ హైస్కూల్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే. యాకుబ్ ఎన్నికల అధికారిగా విచ్చేసి మండల కమిటీ ఎన్నికలను నిర్వహి ంచారు. వారు ఏకగ్రీ వంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎల్.భద్రాసిం, ఉపాధ్యక్షులుగా జె.వీరస్వామి, మేరీ, కోశాధికారిగా టి.కళ్యాణ్ ,కార్యదర్శులుగా ఎ.నాగరాజు, బి.బద్రు ,ఎస్కే.నిజామీయా, ఎ.మధుసూదన్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా పి సూర్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధోనిపల్లి హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్‌లు పాల్గొన్నారు.

క్రీస్తు బోధలు మానవాళికి ఆదర్శం

● సీఎస్ఐ పాస్ట్రేట్ కమిటీ చైర్మన్ కనకరత్నం



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఏసు క్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శమని భూపాలపల్లి సిఎస్ఐ ఫాస్ట్రేట్ కమిటీ చైర్మన్ రెవరెండ్ ఎం కనక రత్నం కొనియాడారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనుక రత్నం మాట్లాడుతూ .. యేసు బోధలు అనుసరణీయమని పేర్కొన్నారు. ప్రేమ దయ కరుణ తో ప్రజలంతా కలిసి మెలిసి ఉండాలని అన్నారు. సండే స్కూల్ పిల్లల కల్చరల్ ప్రోగ్రా మ్స్ ఆకట్టుకున్నాయి. సిఎస్ఐ చర్చ్ ఫాస్ట్రేట్ సెక్రటరీ దుప్పటి మొగిలి, ట్రెజరర్ రవికుమార్, స్టీవార్డ్ ఇమ్మానియేల్, స్త్రీల మైత్రి కమిటీ వారు ఎం సంకీర్తన అమ్మ దానియేలు, జాన్, సంఘ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

పలిమెలలో పనుల జాతర ...



నవతెలంగాణ-పలిమెల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో పనుల జాతర కార్యక్రమం మొదలైంది. కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ నిర్మాణం కోసం మంగళవారం ముగ్గు పోశారు. అనంతరం రాజ్యాంగ దివస్ సందర్భంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించి రాజ్యాంగ ప్రవేశిక చదివి వినిపించారు. ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ సభలో ఎంపీడబ్ల్యూ సిబ్బంది కేదారి శ్రీనివాస్ పనితీరును మెచ్చుకుంటూ ఆఫీసర్లు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, పిఆర్ డిఈ సాయి, ఎంపీఓ ప్రకాష్ రెడ్డి, పి ఆర్ ఏఈ రవీందర్, ఏపిఓ సునీత, జీపి కార్యదర్శి శ్రీధర్, స్కూల్ హెచ్ఎం రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ పార్టీ లీడర్లు దందర రాజేందర్, సురేష్, దుర్గయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



హైదరాబాద్ నుండి పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి రాష్ట్ర మంత్రులు, సీఎస్ శాంతి కుమారి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్ ఇతర సీనియర్ అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎంత ధాన్యం వస్తుంది, ఇంకా ఎంత ధాన్యం రావాల్సి ఉందనే అంచనాలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. మిల్లులో ఓపిఎమ్మెస్ వేగవంతం చేసేందుకు ప్రత్యేక అధికారు లను నియమించనున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకు జాప్యం లేకుండా రవాణా చేయాలన్నారు. ధాన్యం తరలింపునకు తగినన్ని లారీలను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈనెల 30వ తేదీన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రైతు పండుగకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ మరియు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, సహకార అధికారి వాలియానాయక్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, డిఎం రాములు తదితరులు పాల్గొన్నారు.



ఆయల ప్రహరీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి ప్రహరీ గోడ నిర్మాణ పనులను మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేశారు. అలాగే రూ.50 లక్షలు ఆలయ నిర్మాణానికి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మాదాసు రవి గౌడ్. గౌడ సంఘం నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



కోటగుళ్ళకు పూజా సామాగ్రి వితరణ

నవతెలంగాణ-గణపురం

కార్తీక మాసోత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వైద్యుల బృందం, నర్సింగ్ సూపరింటెండెంట్లు, హెడ్ సిస్టర్ల ఆధ్వర్యంలో శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు రూ.30 వేల తో ధూపం, దీపం, సాంబ్రాణి పూజ సామాగ్రిని మంగళవారం అందజేశారు. దాతలు డాక్టర్ తులసి-రాంప్రసాద్ రెడ్డి ,డాక్టర్ సుప్రియ,డాక్టర్ ప్రణీత్, డాక్టర్ రమ్య ప్రియా, నర్సింగ్ సూపరిండెంట్ జయలక్ష్మి- శ్రీనివాస్ స్వర్ణ లత-రవీందర్, హెడ్ సిస్టర్ రాణి, జ్యోతి వెంకటనారాయణ, ఉమామహేశ్వరి- ధర్మ శివ సూర్యనారాయణ, వ్యాంసాని రూపశ్రీ- రాజు దంపతులు పూజా సామాగ్రిని అందజేశారు.



ఇంపాక్ట్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతి

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని టీఎస్ మోడల్ స్కూల్‌లో మంగళవారం ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్(ఐసిఐ) ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణా తరగతి జరిగింది. ఆర్‌డిఎఫ్ ఫౌండేషన్ మురారి సదానందం కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. స్కూల్ ప్రిన్సిపాల్ తిరుపతి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్స్, స్పీకర్స్ ఐసిఐ నేషనల్ జనరల్ సెక్రటరీ కే రామ చంద్రుడు, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కే మాధవి, రీజినల్ డైరెక్టర్ ఫర్ లీడర్షిప్ వరంగల్ పెద్ది పృథ్వీ, శ్రీకాంత్, శ్రీశైలం పాల్గొన్నారు. మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల సుమారు 500మంది విద్యార్థులకు విద్య, ఉన్నత విద్య, కెరీర్ పట్ల, తల్లిదండ్రులు, గురువుల పట్ల వ్యవహరించాల్సిన తీరు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

తల్లిదండ్రులకు విద్యార్థుల అప్పగింత

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

హాస్టల్ నుండి పారిపోయి తిరుగుతున్న ఇద్దరు విద్యార్థులను స్థానిక పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన మండలకేంద్రంలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 25 న రాత్రి పోలీస్ సిబ్బంది ఏఎస్సై వెంకట రత్నం, బ్లూ కోల్ట్ సిబ్బంది సారంగపాణి, రవి రంగాపూర్ గ్రామంలో పెట్రోలింగ్ చేపట్టారు. రాత్రి 3 గంటల సమయంలో ఇద్దరు అబ్బాయిలు అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు వివరాలు సేకరించారు. భూపాలపల్లి జిల్లా కాసీం పల్లె గ్రామానికి చెందిన చెక్క శ్రీ చరణ్ 9వ తరగతి, చిట్యాల గ్రామానికి చెందిన మాదాసు సాత్విక్ 10వ తరగతి పరకాలలో శారద విద్యాలయంలో చదువుకుంటున్నట్లు, స్కూల్ నుండి తప్పించుకుని వస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు సేకరించి సంబధిత స్కూల్‌కు సమాచారం అందించారు. మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

ప్రతిభ కనబర్చిన వారికి సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



భారత రాజ్యాంగ 75వ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన తాడిచెర్లలో మూడు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడారు. ఉపాధి వాచర్ గా ఎండి ఇబ్రహీం,గ్రామపంచాయతీ ఉత్తమ సిబ్బందిగా కాల్వ పోశాలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ లో వంద రోజులు పూర్తిచేసిన కూలిగా గాదనివేన రాజయ్యను సత్కారం చే యడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

డబ్బులు ఇప్పించాలి : బాధితులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రుణాల,సర్టిఫికెట్‌లు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేసిన మల్హర్‌రావు మండల పరిషత్ కార్యాలయంలో పని చేసిన జూనియర్ అసిస్టెంట్ నక్క సంపత్‌పై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడారు. ఎస్సి,ఎస్టీ, బీసీ వికలాంగుల సర్టిఫికెట్ ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకోని మోసం చేసిన మండలంలో విధులు నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. 2018లో పని చేస్తున్నప్పుడు తమ నుండి రూ.22000 తీసుకున్నాడని, తిరిగి డబ్బులు అడిగితే కాలయాపన చేస్తున్నాడన్నారు. ప్రస్తుతం పాలకుర్తి ఎంపీడీఓ కార్యాలయంలో టైపిస్ట్, జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వర్తిస్తున్నాడన్నారు. తమ డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. బాధితులు బత్తిని ఉమా, జాగారి అరవింద్, కొలకాని పుష్పలత,పల్లె రాజక్క పాల్గొన్నారు.



అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

● డీఎస్పీ సంపత్ రావు

నవతెలంగాణ-చిట్యాల

నేరాల నియంత్రణకు పోలీస్ పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్‌లు అంకిత భావంతో విధులను నిర్వహించాలని భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు అన్నారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా చిట్యాల పోలీస్ స్టేషన్‌ను సర్కిల్ ఆఫీస్‌ను తనిఖీ చేశారు. రికార్డ్స్, సిడి ఫైల్స్, ఇతర రికార్డ్స్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో ఎక్కువగా నమోదయ్యే కేసుల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను సందర్శించారు. పోలీసుస్టేషన్ నిర్వహణ, ఫంక్షనల్ వర్టీకాల్స్ గురించి కోర్ట్ డ్యూటీ, రిసెప్షన్, పెట్రోల్ మొబైల్, టెక్ టీమ్స్ పనితీరు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారం ప్రాధాన్యతగా విధులుండాలని ఆదేశించారు. ప్రతి డివిజన్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాటి ఏర్పాటు పై అవగాహన కల్పించాలన్నారు. స్టేషన్ పరిధిలో జరిగే చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాలన్నారు. భూ విషయాల్లో జోక్యం చేసుకోవద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లేష్‌యాదవ్ ఎస్ఐ శ్రవణ్ కుమార్, సెకండ్ ఎస్సై షా ఖాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మహదేవపూర్

మాదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన జూకంటి రాజన్ (41) కొంతకాలంగా మద్యానికి బానిసై కడుపునొప్పితో బాధపడుతుండేవాడు. 25.11.2024న కడుపునొప్పి ఎక్కువై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అతని కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. మృతుడు భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కే పవన్‌కుమార్ తెలిపారు



ఉపాధి హామీ మేట్ కిష్టస్వామికి సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల సందర్భంగా మహదేవపూర్ మండలంలోని రాపల్లి కోట గ్రామానికి చెందిన ఉపాధి హామీ మేట్ బత్తిని కిష్టస్వామిని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్, మాజీ ఉపసర్పంచ్లు బట్టి శ్రీశైలంయాదవ్ బొగ్గుల తిరుపతి, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

అమృత సరోవరం వద్ద రాజ్యాంగ ప్రతిజ్ఞ


నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం పాలన పాలన విజయొత్సవాలు, రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమృత సరోవరం వద్ద రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది 100 రోజులు పూర్తి చేసుకున్న ఉపాధిహామీ కూలీలను సన్మానించడం జరిగింది. ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి కల్పన మహిళ సంఘాలు గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

దమ్మూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్



అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దమ్మురు గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 42 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందించినట్లు డీఓహెచ్ సోనాజీ తెలిపారు. హెల్త్ సూపర్వైజర్ ఎండి మసుకలి, హెల్త్ సూపర్వైజర్ సత్యనారాయణ ఏఎన్ఎం పుష్ప, ఆశ వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హయంలో నాయకులు పాలకులు కాంగ్రెస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులకు మంగళవారం కోర్టుకు హాజరైనట్టు కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్,16 వార్డ్ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, తోట సంతోష్, వెంకీ యాదవ్ ఆఫీస్ రజినీకాంత్ గౌడ్, భౌతు రాజేష్, బౌతు రమేష్‌లు హాజరైనట్లు తెలిపారు.

సామూహిక దీపోత్సవ కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో మంగళవారం సాయంత్రం దేవస్థానం ప్రధాన అర్చకులు టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సామూహిక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె పాల్గొన్న మహిళ భక్తులందరికీ పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు ఆలయ అర్చకులు సిబ్బంది అందజేయడం జరిగింది.



బీరెల్లి జీపీలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

నవతెలంగాణ -తాడ్వాయి

నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా మంగళవారం మండలంలోని బీరెల్లి గ్రామపంచాయతీలో మాజీ సర్పంచ్ బెజ్జూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాలు, 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెజ్జూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా కీలక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి, రైతు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ, వరి ధాన్యం కొనుగోలు, డ్వాక్రా, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంగరి అనసూర్య సదానందం, కారోబార్ వంగరి పుల్లయ్య, కాయితి లింగాచారి, బాసాని రామక్రిష్ణ, మొక్కటి కోటి, తదితర నాయకులు పాల్గొన్నారు.



నార్లాపూర్ కొనుగోలు కేంద్రాన్ని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సందర్శన

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామంలోని ఐకెపి వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. అక్కడ విధుల్లో ఉన్న అధికారులను కొనుగోలు ప్రక్రియను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయ మాటలు చెప్పే దళారులకు అన్ని మోసపోవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అంతకు ముందు నార్లాపూర్ గ్రామంలో గ్రామస్తులతో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాల్వపల్లి క్రాస్ వద్ద కుమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్లాపూర్ గ్రామ పెద్దలు, గ్రామస్తులు, రైతులు కొనుగోలు కేంద్ర సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

● మోటివేషన్ స్పీకర్ బాసాని రమేష్

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని సూరారం జెడ్పీఎస్ హై స్కూల్ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం మోటివేషన్ స్పీకర్ వాసన్ రమేష్ ఆద్వర్యంలో మోటివేషన్ తరగతులు నిర్వహించారు. తల్లితండ్రుల బాధ్యతా ఉపాధ్యాయుల అనుభవాలు, జీవిత సత్యాలు, నైతిక విలువలు, టైం మేనేజ్మెంట్, విద్యావిలువలు, జీవన నైపుణ్యాలు, ఆరోగ్య సూత్రాలు, సమాజంలో జరుగుతున్న పరిణామాలు, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, సెల్‌ఫోన్ దుర్వినియోగం, చెడు అలవాట్ల నిర్మూలన, నైతిక విలువలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఉన్నత లక్ష్యాలను అదిరోహిం చేందుకు సామర్ధ్యాలను పెంపొందించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



కేజీబీవీ పాఠశాలను ఎంఈఓ తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని కేజీబివి పాఠశాలను మహదేవపూర్ మండల ఎంఈఓ బి ప్రకాష్‌బాబు మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి వంట సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచనలు చేశారు. అలసత్వం పనికిరాదని, విద్యార్థులకు వార్షిక పరీక్షలు దృష్టిలో పెట్టుకొని అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట స్పెషల్ ఆఫీసర్ చీర్ల లక్ష్మి ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.



'కళ్యాణలక్ష్మీ'ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మంగపేట

కళ్యాణలక్ష్మీ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క అన్నారు. ములుగు జిల్లా మంగపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 39మంది లబ్ధిదారులకు మంగళవారం మంగపేట తహసీల్దార్ కార్యాలయంలోకళ్యాణ లక్ష్మి చెక్కులును పంపిణీ చేశారు. తహసీల్దార్ తోట రవీందర్ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ కుమార్, తహసీల్ధార్ తోట రవీందర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



29న దీక్ష దివాస్ కార్యక్రమం

● హన్మకొండ మాజీ జెడ్పీ చైర్మెన్ మారపల్లి సుధీర్‌కుమార్

నవతెలంగాణ- ములుగు

దీక్ష దివాస్ కార్యక్రమాన్ని పండుగలా జరుపుకోవాలని ములుగు జిల్లా దీక్ష దివస్ కార్యక్రమ ఇన్‌చార్జి, హన్మకొండ మాజీ జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్ పిలుపునిచ్చారు. జిల్లాలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ములుగు మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, భూక్య జంపన్నతో కలిసి సుధీర్ కుమార్ హాజరై మాట్లాడారు. నవంబర్ 29న దీక్ష దివస్ కార్యక్రమాన్ని పండుగలా చేసుకోవాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గంలోని అన్ని మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ బాలల పరిరక్షణ కమిటీ బలోపేతంపై అవగాహన

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ బాలల పరిరక్షణ కమిటీ బలోపేతంపై పంచాయతీ సెక్రటరీ పోలు రాజు ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీ సభ్యులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామ బాలల పరిరక్షణ కమిటీ బలోపేతం ద్వారా పిల్లల సంక్షేమం, రక్షణకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. పిల్లల సమస్యలను పరిష్కరించడంలో కమిటీ ముఖ్య భూమిక పోషించాలన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారికి సమస్యలు ఎదురైనప్పుడు, వాటిని వెంటనే తెలియజేయడం ఎంత ముఖ్యమో వివరించారు. సమస్యలపై తగిన సమాచారాన్ని ఫోన్ ద్వారా అందించటం వల్ల పరిష్కార మార్గాలు వేగంగా లభిస్తాయన్నారు. గ్రామంలో పిల్లల విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక ద ష్టి సారించాలి. అలాగే, బాల్య వివాహాలు, శారీరక, మానసిక వేధింపులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి గ్రామం ఈ విధమైన సమావే శాలు, చర్చలను నిర్వహించాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది. ఈ సమావేశంలో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గీత సొసైటీలను పునరుద్ధరించాలి

● రంగు సత్యనారాయణ

నవతెలంగాణ-మంగపేట

ఏజెన్సీ ప్రాంతాల్లో మూత పడ్డ కల్లు గీత సొసైటీలను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు రంగు సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రావుల శ్రీనివాస్, లోడే శ్రీనివాస్ ల అధ్యక్షతన కల్లు గీత కార్మికుల సమస్య లపై సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో గౌడులకు ఇచ్చిన మాట నిలుపు కోవాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కల్లు గీత వృత్తిపై ఆధారపడిన గీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు అందించాలిని డిమాండ్ చేశాడు. డిసెంబర్ 3న జిల్లా కేంద్రం లో జరిగే కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 50 సంవత్సరాలు నిండిన గౌడ్స్‌కు గీత వృత్తి పింఛన్లు ఇవ్వాలని కోరారు. అనంతరం జిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బండపల్లి రవిగౌడ్ రావుల సత్యంగౌడ్, పూజారి రాజుగౌడ్. బూర సుధాకర్‌గౌడ్, చామకూరి కృష్ణగౌడ్, బండి కొమురయ్యగౌడ్, బోనగాని మల్లేష్‌గౌడ్, బొల్లి కొండ సాంబయ్యగౌడ్, సాయిగౌడ్, లోడే రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ధర్మసాగర్ గ్రామ యాదవ సంఘం ఎన్నిక



నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం మండలంలోని ధర్మసాగర్ గ్రామ అఖిల భారత యాదవ మహాసభ గ్రామ కమిటీని మంగళవారం కాటారం హడక్ కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా తెలిపారు.గౌరవ అధ్యక్షులుగా కల్కి కొమురయ్య కురుమ,అధ్యక్షులుగా సిద్ధి శంకరయ్య యాదవ్,ఉపాధ్యక్షుగా కాటవేన లింగయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శిగా పర్శవేని రాజయ్య యాదవ్,కోశాధికారిగా సిద్ధి మనోజ్ యాదవ్,సహ కార్యదర్శిగా కల్కి సమ్మయ్య యాదవ్,ప్రచార కార్యదర్శిగా గంగుల సతీష్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం డివిజన్ హడక్ కమిటీ సభ్యులు గడ్డం చంద్రయ్య యాదవ్, అబ్బినవేని ఐలయ్య యాదవ్, గడవేణి దేవేందర్ యాదవ్, తొట్ల శ్రీశైలం యాదవ్, మొగిలి రాజ్ కుమార్ యాదవ్ ,ఆత్మకూరు కుమార్ యాదవ్ లు పాల్గొన్నారు.

రాజ్యాంగం కరదీపిక వంటిది

ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్



నవతెలంగాణ-మహదేవపూర్

రాజ్యాంగం కరదీపిక వంటిది అని మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమం చరిత్ర, పొలిటికల్ సైన్స్‌శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. విజయకుమార్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను ముందు తరాల వారికి తెలియజే యాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ డి.శ్రీనివాస్ రమేష్ వేముల, డాక్టర్ పి, రాజు డాక్టర్ ఇ.మాధవి శాఖమూరి రవీందర్, డాక్టర్ ఫి రజిత, జీ రమేష్, కే మునయ్య, వీ పరశురాములు, శ్రీధర్, శివక ష? , కరింబీ, మరియు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.



రాజ్యాంగానికి లోబడి పనిచేయాలి

సీనియర్ సివిల్ జడ్జి కే జయరాం రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

దేశంలోని ప్రతి వ్యవస్థ రాజ్యాంగానికి లోబడి పని చేయాలని సీనియర్ సివిల్ జడ్జి , న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి తెలిపారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. జయ రాంరెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ పందొమ్మిది ప్రకారం ప్రాథమిక హక్కులు కల్పించబడినాయని అన్నారు. ఆర్టికల్ పదిహేడు ప్రకారం అంటరానితనం నిర్మూలన చేయడం జరిగిందని, అంతకు పూర్వం చాలా దుర్భర పరిస్థితులు ఉండేవని పేర్కొన్నారు. ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానం అనే హక్కును పొందడం జరిగిందని అన్నారు. చదువు అనేది మనిషిని విజ్ఞానవంతుడిగా తాయారు చేస్తుందని, చదువు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని గుర్తు చేసారు. అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీమతి కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీమతి జి. ప్రియాంక, అధ్యాపకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో రాజ్యాంగ దినోత్సవం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే జయరాం రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామ్ చంద్ర రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాజ్యాంగ ఉపోద్ఘాత పఠనం చేసారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. జడ్జి అఖిల. పరిపాలనాధికారి అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందరపు శివకుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, అన్ని కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేద్దాం : రవిగౌడ్

నవతెలంగాణ- ములుగు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో పని చేద్దామని సీపీఐ(ఎం) ఏజెన్సీ నాయకులు సోషల్ వర్కర్, గుండెబోయిన రవి గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం రాజ్యాంగం రూపొందించి 75 సంవత్సరాల సందర్భంగా సర్వాపూర్ లోని అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాల వేసి నివాళులర్పించి రవిగౌడ్ మాట్లాడారు. 18 సంవత్సరాల నుండి నా ప్రతి పౌరునికి కుల మతాల కతీతంగా ఓటు హక్కు ఉండాలని రాజ్యాంగంలో రాసిన మొదటి వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. అంబేద్కర్ కృషి వల్లే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ లు పేదలు అనుభవిస్తున్న రిజర్వేషన్లు అని అన్నారు. రాజా రాము, రాజా అనిల్, నాగేష్, బద్ది నాగరాజు, సల్లూరు వెంకట్ నర్సు, తిమ్మాపురం సాంబయ్య, పసుల రామారావు, తోట మొగిలి, లచ్చన్న,సంపత్,కన్నయ్య బిక్షపతి,దగట్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కేటీపీపీలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు


నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ ప్రకాష్ ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. 1947 ఆగష్టు 14 రాత్రి రాజ్యాంగ సభ సమావేశమై, కచ్చితంగా అర్ధరాత్రి సమయానికి స్వతంత్ర భారత శాసన సభగా అవతరించిందని ఆయన అన్నారు. .రాజ్యాంగం రాతప్రతిని తయారు చెయ్యడం కొరకు 1947 ఆగష్టు 29 న రాజ్యాంగ సభ ఒక డ్రాఫ్టు కమిటీని ఏర్పాటు చేసింద న్నారు. ప్రతినిత్యం మన హక్కులు, బాధ్యతలను గుర్తుచేస్తూ అందరికీ సమా నావకాశాలతో ప్రగతిపథంలో బాటలు వేయడానికి నిలిచే మూలస్తంభం రాజ్యాంగం అన్నారు. కేటీపీపీ అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు డివి జనల్ ఇంజనీర్లు, ఇంజనీర్ అసోసియేషన్ నాయకులు వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు, ఆర్టిజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


రాజ్యాంగంను అధ్యయనం చేయాలి : హేమ

నవతెలంగాణ-చిట్యాల



దేశ వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా అందరూ భారత రాజ్యాంగాన్ని అధ్యయనం చెయ్యాలని, నేటి యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తహశీల్దార్ హేమ అన్నారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో జయశ్రీ, కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీదేవి, వెలుగు ప్రిన్సిపాల్ గోల్కొండ భిక్షపతి ఎస్సై ఖాన్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు అన్ని రాజ్యాంగం ప్రకారం అమలు అవుతున్నా యని పేర్కొన్నారు. అనంతరంగ్రామ పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ ను సన్మానం చేశారు. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ , దొడ్డి కిష్టయ్య, అంబేద్కర్ వాదులు కట్కూరి మొగిలి పుల్ల ప్రతాప్, బొట్ల ఆనందం, గురుకుంట్ల కిరణ్, కనకం తిరుపతి గుర్రపు తిరుపతి, రాజమౌళి, విగ్రహ దాత కట్కూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ :



మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. మండల పరిషత్ అభివ ద్ధి అధికారి,కె. వెంకటేశ్వర్లు, పర్యవేక్షకులు, మండల పరిషత్ సిబ్బంది ఐకెపి ఏపిఎం రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు చొరవ చూపాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క అన్నారు. మంగళవారం 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మంత్రి మాట్లాడారు. ప్రతి ఒక్కరు ప్రశ్నించే హక్కును రాజ్యాంగం రూపొందించిందని, రాజ్యాంగం లోని ప్రతి విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. కొంతమంది వ్యక్తులు రాజ్యాంగ చట్టాలను తుంగలో తొక్కినందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటరానితనం నిర్మూలన, ప్రతి ఒక్కరు విద్య నేర్చుకోవాలనే తపనతో ముందు సాగారని అన్నారు. మహనీయులు రూపొందించిన రాజ్యాంగ చట్టాలు అమలు కాని పక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకే కాకుండా మానవులందరికీ నష్టం జరుగుతుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు జన్ను రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : కులం మతం ప్రాంతం వంటి వాటితో సంబంధం లేకుండా భారత పౌరులకు హక్కులు ప్రసాదించిన అంబేద్కర్ భారత ప్రజలందరి వాడని మంత్రి సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్లో చెరుపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు అంబేద్కర్ విగ్రహన్ని ఏర్పాటు చేశారు. కాగా మంగళవారం మండలానికి వచ్చిన సీతక్క అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారత రత్న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టమని అన్నారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ విగ్రహం ప్రతి గ్రామంలో ఉండాలని బావి తరాలకు ఆదర్శ ప్రాయుడని తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎల్బీ ముత్యాలు రాజమల్ల సుకుమార్, నాయకులు అయ్యోరి జానయ్య, ఎంఎస్ ప్రసాద్, ఎం పెళ్లి వీరస్వామి, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.













నవంబర్ 26 ని గుర్తు పెట్టు కోవాలి

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

ములుగు : దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగం నవంబర్ 26 ని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టు కోవాలనీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ తెలిపారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో 75వభారత రాజ్యాంగ దినోత్సవం, జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జంగాలపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మహేందర్ హాజరై మాట్లాడారు. భారత ప్రభుత్వం 2015లో డాక్టర్ బి. అర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా నవంబర్ 26ని భారత రాజ్యాంగం దినోత్సవంగా ప్రకటించి ఆ సంవ త్సరం నుంచే రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామ న్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని విద్యార్థు లకు సూచించారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, ప్రధాన ఉపాధ్యా యులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ని స్మరించుకోవడం మన అదృష్టం

జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్

ములుగు : అత్యంత పటిష్టమైన రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్‌ని స్మరించుకోవడం మన అదృష్టమని జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని నెహ్రూ యువ కేంద్ర, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జగ్గన్నపేట ప్రభుత్వ ఆశ్రమ కళాశాల నందు అవగాహన ర్యాలీ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షత వహించగా ఓంకార్ , పంచాయతీ సెక్రెటరీ స్వాతి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. రాజ్యాంగం దాని ఔన్నత్యం అనే అంశంపై విద్యార్థినిలకు వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందించారు. అంగన్వాడీ టీచర్, కళాశాల ఉపాధ్యాయునిలు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది జ్యోతి, రాజు పాల్గొన్నారు.

రాజ్యాంగం అత్యున్నతమైనది

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్లేశం

ములుగు : సమకాలిన సమాజంలో భారత రాజ్యాంగం అత్యున్నతమైనదని ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 'భారత రాజ్యాంగ దినోత్సవాన్ని' పురస్కరించుకొని కళాశాల రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగానికి కట్టుబడి ఉండి రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. రాజనీతి శాస్త్ర విభాగధిపతి డాక్టర్ పి ఉదయశ్రీ , కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బాలయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ భాస్కర్ కళాశాల ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కవిత వి. ఐలయ్య, కళాశాల చరిత్ర విభాగాధిపతి ఆర్ తేజోలత గణిత విభాగధిపతి డాక్టర్ జె. శంకర్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి నాగమణి, బి శిరీష, డి. రాధిక, డాక్టర్ పి. విజేత, జె. శంకర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో కేంద్రంలో

ములుగు జిల్లా కేంద్రంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఘనంగా నిర్వహించారు. బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకన్న హాజరై మాట్లాడారు. బహుజన ఉద్యమ పితామహుల పోరాటాల ఫలితంగా, బాబా సాహెబ్ భారతరత్న అంబేద్కర్ రాయబడిన భారత రాజ్యాంగంను కాపాడుకోవాలని అన్నారు. జిల్లా ఇన్చార్జి లు మైస సతీష్, పశులాది ముకేష్,జిల్లా అధ్యక్షులు కాదపాక రాజశేఖర్ వర్మ,జిల్లా ఉపాధ్యక్షులు కలువల నరేష్,మండల అధ్యక్షులు కొగిల అజయ్,బహుజన కళాకారుడు శ్యామల నాయక్,రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పతాక ర్యాలీ

వాజేడు: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే 100 అడుగుల జాతీయ పతాకాన్ని రెవెన్యూ అధికారుల సహకారంతో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో విద్యార్థులతో జాతీయ పతాకాన్ని ప్రదర్శనలతో పాటు మానవహారాన్ని నిర్వహించారు. ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులందరికీ కుల, మత, వర్గ, లింగ, విచక్షణ లేకుండా కావలసిన సకల సౌకర్యాలు కల్పించిందని అన్నారు. భారత రాజ్యాంగం విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను తెలుసుకొని జీవితంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులు ప్రముఖులచే వాజేడు కూడలిలో రాజ్యాంగ ప్రవేశిక చదివి వినిపించారు.తదనంతర ఎస్సీ బాలుర హాస్టల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల తాహసిల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎండిఓ విజయ, ఎంఈఓ వెంకటేశ్వర్లు, డాక్టర్ మధుకర్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శికాకర్లపూడి విక్రాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- చిట్యాల

మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల /కళాశాలలో ప్రిన్సిపాల్, మేకల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకల్ని జరుపుకున్నారు. ప్రజల ఆశయాల కోసం ప్రజల ఉన్నతి కోసం ప్రజల హక్కుల కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన గొప్ప త్యాగశీలి అంబేద్కర్ అని అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు రాజ్యాంగం పట్ల వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఉపాధ్యాయులు నీలం రవీందర్, ధనలక్ష్మి, వాసాల వెంకటేశ్వర్లు, వాణి, సమీరా, రాజు, ఆయేషా, జోష్న, శ్రీలత, రామస్వామి, వేల్పుల భాస్కర్, రాజు, రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్, చెబిరుద్దీన్, ప్రసన్న, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్

రాజ్యాంగ రక్షణ కోసం భారత రాజ్యాంగ రక్షణ ఆర్మీని నిర్మించాలని ,140 కోట్ల మంది భారత ప్రజలకు అమ్మానాన్న భారత రాజ్యాంగమే అని ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ అన్నారు.మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పిచారు. కొమరయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచినీళ్ల ఎల్లారి, ఎం హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు జోగులా సమ్మయ్య మాజీ జడ్పిటిసి, టీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్, అంబాల అనిల్ కుమార్ ఎం ఎస్ ఎఫ్ సీనియర్ నాయకులు,









మాజీ కౌన్సిలరు భేతోజు చారి, కందుల సంపత్ జిల్లా సీనియర్ నాయకులు నాంపల్లి కుమార్, ఓబీసీ అర్బన్ అధ్యక్షులు దూడపాక రాజయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు మొలుగూరి రవీందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ప్రసాద్, ధర్మసమాజ్ పార్టీ మండల కన్వీనర్ గుండ్ల ఓంకార్, మండల నాయకులు బండారి దశరథం పాల్గొన్నారు.

టేకుమట్ల

టేకుమట్ల మండలం లోని బూర్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నరేష్ భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తామని, రాజ్యాంగానికి కట్టుబడి నడుచుకుంటామని గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యఅతిథిగా కార్మిక శాఖ మండల అధ్యక్షుడు రామకృష్ణగౌడ్ హాజరై మాట్లాడారు. నేడు పేద ప్రజలు అన్ని రంగాల్లో రానించేందుకు అవకాశం కల్పించింది రాజ్యాంగమేనని అన్నారు. భారత రాజ్యాంగం సక్రమంగా అమలు జరిగిన నాడు భారతదేశం ప్రపంచంలోనే అభివ ద్ధి చెందిన దేశంలో నెంబర్‌వన్‌గా ఉంటుందని అన్నారు.

టేకుమట్ల :

మండలంలోని దుబ్యాల గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దివస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. మాజీ ఎంపీటీసీ సంగి రవి, బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సంగి రవి గారు, బీఎస్పీ మండల్ నాయకులు సంగి రవివర్మ , ఎమ్మార్పీఎస్ మండల్ ఉపద్యక్షులు సంగి శంకర్ , యూత్ నాయకులు మోరే పవన్, రాజు, శంకర్ బండారి వినోద్, అలగే గ్రామ పెద్దలు చెన్నూరి సంపత్ , బొల్లెని సంపత్ రావు , రాజు, రాజయ్య సంగి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజన పథకం అమలు చేయాలి : ఎంఎస్ఎఫ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చే యాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. పై చదువుల కొరకు కాలేజీల్లో సర్టిఫికెట్లు తీసుకోవడానికి కాలేజీ యజమాన్యాలన్నీ అడిగితే స్కాలర్షిప్ మంజూరు కాలేదని నగదు చెల్లించాలని ఇబ్బంది పెట్టడం జరుగుతుందని అన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలను చేపడతామని అన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు అజయ్, రామ్ చరణ్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ-చిట్యాల

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ మంగళవారం మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. వచ్చేనెల 6న వరంగల్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో జన సభను జయప్రదం చేయాలని కోరారు. వరంగల్ లో తలపెట్టిన సభకు ముఖ్య అతిథిగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దిబ్బంకర్ భట్టాచార్య కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా హాజరవుతున్నట్లు తెలిపారు. సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ మండల కార్యదర్శి పర్లపెల్లి శ్రీకాంత్ పట్టణ కార్యదర్శి చంద్రగిరి శంకర్, జిల్లా కమిటీ సభ్యుడు కుమార్ పాల్గొన్నారు.

మాలల సింహ గర్జనను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కో కన్వీనర్ రేవెల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో మాల సింహ గర్జన వాల్ పోస్టర్ మండల కేంద్రంలో మంగళవారం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ మహాదేవపూర్ మండలంలోని మాల కులస్తులు అందరూ డిసెంబర్ 1 జరిగే మాల సింహ గర్జనను విజయవంతంచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మెరుగు సమ్మయ్య మెరుగు లక్ష్మణ్, మెరుగు శేఖర్, శీను రవీందర్, విజయ్ నవీన్ నిష్కల్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న చరిత్ర సీపీఐకి ఉంది

పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్.

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర సీపీఐకి ఉందని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ తెలిపారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని కాకతీయ కాలనీలో పార్టీ సభ్యత్వం కార్యక్రమం నేరెళ్ల జోసెఫ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. డిసెంబర్ వరకు పార్టీ ఏర్పాటై వంద సంవత్సరాలు అవుతుందని తెలిపారు. కాకతీయ కాలనీ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేపడతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలుపుకోవాలని కోరారు. కాకతీయ కాలని శాఖ కార్యదర్శి కన్నూరి మహేష్, మంచినీళ్ళ వైకుంఠం, రేణిగుంట్ల రాజ్ కుమార్, దుర్గం పుష్పలత, శనిగరపు సరిత, ఒంటేరు రాజేష్, ఉడుత ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సి ములుగు మండల అధ్యక్షులుగా రామస్వామి

పట్టణ అధ్యక్షురాలుగా ఉప్పుల కోమల (యామకం

నవతెలంగాణ - ములుగు

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు మండల అధ్యక్షులుగా ఇంచర్ల గ్రామాఁకి చెందిన సామాజిక ఉద్యమకారులు వీరమల్ల రామస్వామి, ములుగు పట్టణ అధ్యక్షులుగా ఉప్పుల కోమలను నియమించినట్లు జిల్లా ఎన్నికల ఇన్చార్జి కోడిపాక రవి తెలిపారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, ములుగు జిల్లా అధ్యక్షులుపెట్టేం రాజు నియామక ఉత్తర్వులు అందించారు. నూతన ములుగు మండల అధ్యక్షులు8 వీరమల్ల రామస్వామి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన పదవి అందించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా నాయకులు బలుగూరి సంజీవయ్య, కూరాకుల బాలకృష్ణ, ఓంకారం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్సి ఎన్జీవో రాష్ట్ర కార్యదర్శిగా నాగరాజు నాయక్

నవతెలంగాణ-మల్హర్‌రావు

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీఓ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన సభవట్ నాగరాజు నాయక్ ను ఏకగ్రీవంగా నియామకం చేసినట్టు ఎన్‌హెచ్‌ఆర్సీ ఎన్జీఓ చైర్మన్ ఐలేని శ్రీనివాసరావు మంగళవారం ప్రకటించారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పజెప్పినందుకు శ్రీనివాసరావుకు ప్రత్యేకంగా నాగరాజు తెలిపారు కృతజ్ఞతలు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌హెచ్‌ఆర్సీ ఎన్జీఓ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

రిటైర్డ్ కార్మికుల సమస్యలు చర్చించాలి

రిటైర్డ్ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు సమ్మయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



సింగరేణిలో ఈ నెల 28న జరిగే స్ట్రక్చర్ సమావేశాలలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై చర్చ చేయాలని సింగరేణి కార్మిక సంఘాలను , యాజమాన్యాన్ని భూపాలపల్లి ఏరియా రిటైర్డ్ సింగరేణి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గుండేటి సమ్మయ్య డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేం ద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాజ మాన్యం, కార్మిక సంఘాలు సింగరేణిలో సుదీర్ఘకాలం పనిచేసి దిగిపోయిన విశ్రాంత కార్మికులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 11వ వేజ్ బోర్డులో దిగిపోయిన కార్మికులకు రావాల్సిన 11వ వేజ్ బోర్డ్ బేసిక్ ప్రకారం పెన్షన్ రివైజ్ చేసి ఇవ్వాలని, పెరిగిన పెన్షన్ ఏరియర్స్ కూడా వెంటనే ఏరియర్స్ చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. విశ్రాంత కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలన్నారు. గీట్ల రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి, కొండపాక సాంబయ్య సెక్రెటరీ, మాడుగుల సమ్మిరెడ్డి, గోలి మోహన్ రెడ్డి , గాజర్ల కొమురయ్య , బొట్ల స్వామి , పోషి రెడ్డి , రమేశ్ , రామస్వామి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
8
హనుమకొండ
బుధవారం | నవంబర్ 27, 2024 | www.navatelangana.com

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : రేవూరి



నవతెలంగాణ-ఆత్మకూరు

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా పని చెస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రం లోని లింగ మడుగు పల్లి గ్రామంలో రూ.20 లక్షల రూపాయలతో ఈజీఎస్ నిధులతో మంజూరైన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకి భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వివక్షత లేకుండా ప్రతి గ్రామానికి అవసరాన్ని బట్టి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ప్రాధాన్యత క్రమంలో ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. త్వరలో గ్రామ సభలు నిర్వహించి అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఎన్నికల ముందు హడావుడి చేసి ప్రజలను మోసం చేసిందన్నారు. టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అబద్ధపు తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ ఎంపిటిసిలు అర్షం వరుణ్ గాంధీ, పరికరాల వాసు, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, మాజీ సర్పంచ్లు పర్వతగిరి రాజు, కంచె రవికుమార్, రాష్ట్ర యూత్ నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు బరుపట్ల కిరీటి, అలువాల రవి, జయ పాల్ రెడ్డి, ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల వద్ద ప్రజాపాలన ఉత్సవాలు

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది సమీపిస్తుండడంతో ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా ఉపాధి హామీ పనుల జాతర కూడా ప్రారంభించింది. మంగళవారం మండల పరిధిలోని 24 గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా, పొలం బాటలు, వన మహోత్సవం, జల నిధి, గ్రామీణ పారిశుధ్యం, గ్రామీణ మౌలిక వసతుల కల్పన లో భాగంగా ఉపాధి పనులను ఏపీవో కీర్తి అనిత, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రారంభించారు. మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఈజీఎస్ పథకంలో ఇండ్లలో ఇంకుడు గుంతల నిర్మాణం కోసం ముగ్గులు పోశారు. పారిశుద్ధ కార్మికులను శాలువాతో సత్కరించారు. గంగిరేణిగూడెం, సూర్యనాయక్ తండాలో పశువుల కొట్టం నిర్మాణానికి ముగ్గు పోయగా, గ్రామనర్సరీకి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సంతోష్, తిరుపతమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ సప్పిడి రాజు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని తహరాపూర్ గ్రామంలోని శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలు మంగళవారం రెండో రోజు అంగరంగ వైభవంగా కొనసాగాయి. వేద పండితులు, రుత్వికులు కాసుల చంద్రశేఖర శాస్త్రి, గోపి కృష్ణ శర్మ, కొండే నారాయణ దత్తు శర్మ, జన్మంచి నాగరాజు శర్మ, గూడ రాఘవేంద్ర శర్మ లు వేదమంత్రోశ్చరణల మధ్య స్థాపిత దేవత మండల నిత్యపూజ, కలశస్నాపనం, మహాభిషేకం, ధ్వజస్తంభం పై పాలు నీళ్లతో అభిషేకాలు, సామూహిక హెూమాలు, అనంతరం దాన్యాదివాసము, శయ్యాదివాసము, పుష్పా దివాసము, ఫలాదివాసము, తత్వాన్యాసము కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పున్నం పురుషోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ జిన్నా రాజేందర్, పరకాల ఏఎంసీమాజీ డైరెక్టర్ నిమ్మల మహేందర్, మాజీ ఉప సర్పంచ్ కుక్కల బిక్షపతి, నాయకులు పాకాల ప్రతాపరెడ్డి, బడుగు రవీందర్, కేతిపల్లి ఆదిరెడ్డి, గాజర్ల సదానందం, నిమ్మల రమేష్, పున్నం రామ్ రెడ్డి, చందనాల సునీల్, పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-ఎస్టీవోస్ కాలనీ



కాజీపేట (జాగీర్), దర్గా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న హెల్పింగ్ హాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ నిర్వాహకులు ఎస్.రాధాకృష్ణ, సత్య నారాయణ, ఎ.రామచంద్ర రావు, ఎ.విజయ్, టి.రమేష్, ఎస్.రవిప్రసాద్,పి.నాగార్జున,ఎ.రాజన్ బాబు, భీమన్న చేతుల మీదుగా సుమారు రూ.10వేల విలువ గలిగిన స్టడీ మెటీరియల్ స్టేషనరీ పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎం ఎస్ఎస్ఎం.స్వామి అధ్యక్షత వహించగా సొసైటీ నిర్వాహకులు కె. సత్యనారాయణ,ఎస్. రాధాకృష్ణ, ఎ.రాజన్‌బాబులు మాట్లాడుతూ దాతలు అందించే స్టడీ మెటీరియల్ ఇతర సౌకర్యాలత ప్రణాళికబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. పాఠశాలకు ఎలాంటి అవసరాలు ఎన్నా తమ సొసైటీ సహాయం చేస్తుందని హామీ ఇచ్చారు.

అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, స్టేషనరీ అందచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరి కటుకూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు బి.సతీష్‌పాల్, ఎం.సుమలత, బి.సునీత, టి.రాంగోపాల్, ఎండీ. శంషుద్దీన్, టి.రామ్ గోపాల్, ఎస్.రాహుల్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జన జయప్రదం చేయాలి

ఆత్మకూరు-నవతెలంగాణ

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో డిసెంబర్ 1 తలపెట్టిన సింహ గర్జన సభను మాలల లోకమంతా వేలాది గా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నరసింహస్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం మాలల సింహ గర్జన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితులందరు కలిసి ఉంటేనే దళిత జాతి అభివృద్ధి చెందుతుందని దళితుల రిజర్వేషన్ పెంచుకో కొనుటకు దళితులు కలిసికట్టుగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంగేటి రాజమౌళి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగేటి ప్రభాకర్, మండల కన్వీనర్ పసుల లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ సిరిమిళ్ళ రవీందర్, పరమల్ల అశోక్, వంగేటి వేణు రవికుమార్ నీరు కుళ్ళు గ్రామ కన్వీనర్ న్యాత కాని వనయ్య తుప్పరి ప్రభాకర్ న్యాతకాని సారయ్య తదితరులు అందరు పాల్గొన్నారు.

కరీంనగర్ డీసీసీబీకి దక్కిన అరుదైన గౌరవం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గ సభ్యులు చండీఘర్ రాజ్‌భవన్‌లో హర్యానా గవర్నర్ తెలంగాణ రాష్ట్ర వాస్తవ్యులు బండారు దత్తాత్రేయ మర్యాద పూర్వకంగా కలసి, దేశవ్యాప్తంగా ఉన్న సహకార బ్యాంకు ల్లో కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు గత 9 ఏళ్లలో 8సార్లు అత్యున్నతమైన బెస్ట్ బ్యాంక్‌అవార్డు వచ్చిన విషయాన్ని తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలంగాణకు ఈ గౌరవాన్ని తీసుకువచ్చిన బ్యాంకు అధ్యక్షులు కొండూరు రవీందర్‌రావు, వైస్ చైర్మన్ పింగిలి రమేష్, సీఈవో సత్యనారాయణరావు, పాలకవర్గ సభ్యులందరినీ అభినందించడం జరిగింది.తదుపరి సభ్యులందరికి అల్పాహార విందు ఏర్పాటు చేసి, గవర్నర్ స్వయంగా వారందరితో కలసి కూర్చుని సహ పంక్తి భోజనం చేశారు. తర్వాత ప్రతి సభ్యుడిని వ్యక్తిగతంగా శాలువాతో సత్కరించి, మెమెంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు ఉచ్చిడి మోహన్ రెడ్డి , ముప్పాల రాంచందర్ రావు, సింగిరెడ్డి స్వామి రెడ్డి , నరేష్ రెడ్డి, శ్రీపతి రవీందర్ గౌడ్, శ్రీనివాస్, కృష్ణప్రసాద్ , రమేష్ రెడ్డి, కమలాకర్, తిరుపతిరెడ్డి, కోటి, సాగర్, గోపాలరావు, రమేష్, ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ హనుమంతరావులు పాల్గొన్నారు.



ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం నినాదంతో బస్తీబడి కార్యక్రమాన్ని ప్రేరణఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. హనుమకొండ మంగళవారం శాయంపేట సుజిత్ నగర్ 75వ రాజ్యాంగ దినోత్సవం విద్యావికాస ప్రేరణఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా లా కాలేజీ రిటైర్డ్ ప్రొఫెసర్ సుధాకర్, రిటైర్డ్ డిఎఫ్ పర్యా వరణ వేత్త కాజీపేట పురుషోత్తం, శ్రవణ్‌కుమార్, కొండ్రెడ్డి మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ సమానత్వ హక్కు, స్వాతంత్ర్య హక్కు, దోపిడీకి వ్యతిరేకంగా హక్కు, మతస్వేచ్ఛ, సాంస్కృతిక, విద్యా హక్కులు, రాజ్యాంగ పరిష్కారాల హక్కు వంటి 6 ప్రాథమిక హక్కులు ఉన్నాయన్నారు. ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యదర్శులు ఉపేందర్ రెడ్డి శ్రీలత ముందుండి ఆది వాసి పేద ప్రజలందరినీ కుటుంబాలని పిల్లలని మహిళలని అందరిని కూడా ఆహ్వానించి వారికి వారికి మనోధర్యం కల్పిం చారు. ఆహారంకు సంబంధించిన స్టేషనరీకి సంబంధించిన దాతలు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఉద్యోగి సర్కాజి వారు మానవతా ద కృథంతో పిల్లలకు సంబంధించిన ఖర్చులు అన్నీ కూడా ఉచితంగా అందజేయడం జరిగింది తెలిపారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హనుమకొండ అంబేద్కర్ సెంటర్ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయుని దేశానికి అందించిన సేవలను స్మరించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజ్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృ త్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడిన సందర్భంగా సామాజిక న్యాయం విలువలకు పెద్దపీట ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన రూపకర్తలను స్మరిస్తూ.. దేశ ప్రజలందరికీ ఎమ్మెల్యే నాగరాజు భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం అత్యున్నత విలువలతో కూడుకున్నదని ప్రజలు కుల,మత,భాష, లింగ,ప్రాంత, జాతి తారతమ్యాలు లేకుండా అందరూ సమానమే అనే విషయాన్ని రాజ్యాంగం మాత్రమే సూచిస్తుందని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ స్వేఛ్ఛ, సమానత్వం, సౌభ్రాత త్వం, సమన్యాయం,లౌకికవాదం, సమగ్రత మొదలైన అంశాల ప్రాధాన్యతను రాజ్యాంగం బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు అందించారని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు రాజ్యాంగ విలువలను కాపాడే విధంగా చైతన్యపరచాలని, రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం ఆమోదం పొంది నేటికీ 75 సంవత్సరాలు పూర్తయిందని, భారత రాజ్యాంగ ప్రపంచ దేశాల్లోని అత్యుత్తమ రాజ్యాంగంగా కొనియాడ బడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య రాంచందర్, స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ వెంకయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ, ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షాలు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు డాక్టర్ కొట్టే భాస్కర్, డాక్టర్ గోపి,డాక్టర్ మంతెన శంకర్, డాక్టర్ మంద వీరాస్వామి, డాక్టర్ కొంరయ్య, డాక్టర్ బిక్షపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : భారత రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాల వారికి సమాన పలాలు అందుతున్నాయని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రజని అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 75 వ రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా పాఠశాల, కళాశాలల ప్రిన్సిపల్ రజని, కందగట్ల కోటేష్ లు జ్యోతి ప్రజ్వలన చేసి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాజ్యాంగం విశిష్టతను తెలియజేశారు. ప్రజలందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ, న్యాయం, వివిధ రకాల స్వేఛ్ఛ సమానత్వం, ప్రజల మధ్య సౌభాత త్వం కల్పించడమే లక్ష్యంగా రాజ్యాంగం పని చేస్తుందని వారు తెలిపారు. పరిపాలన సౌలభ్యం కోసం అవసరమైన నియమాల సమాహారమే రాజ్యాంగం అని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ, సౌబాత త్వాన్ని పెంపొందించుకోవడానికి రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న శాసనంగా రూపొందించుకున్నామని గుర్తు చేశారు. పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు కల్పనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాచీన మనువాద సంస్క తి, సైదాంతిక భూమిక కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి, అంబేద్కర్ ఆలోచనలు తుద ముట్టించడానికి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మామిడి రమేష్ విమర్శించారు. భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి కేవిపిఎస్, బిఎస్ ఎస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. రాజ్యాంగం విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు బోట్ల కుమార్, మామిడి మహేష్, నవీన్, కిరణ్, సారమ్మ, బి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్, రవీందర్, ప్రసాద్, ప్రకాష్ పాల్గొన్నారు.

వేలేరు : మండలంలోని వివిద ప్రభుత్వ పాటశాలల్లో నవంబర్ 26 , భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆయాపాఠశాలల ప్రధానోపా ధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రాజ్యాంగ దినోత్సవం ఘణంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు రాజ్యాంగ ప్రవేశిక పీఠికను చదివి ప్రతిజ్ఞచేయించడం జరిగింది. భారత రాజ్యాంగ ఔనత్యాన్ని సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు వివరించారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో....

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం వేలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో 1949 నవంబర్ 26న రాజ్యాంగ ప్రవేశిక పీఠికను కెవిపిఎస్ మండల కార్యదర్శి వేల్పుల రవి కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇప్పటికీ కుల వివక్షత అంటరానితనం కొనసాగుతుందని అలాగే ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలు దాడులు రోజువారీగా పెరుగుతున్నాయన్నారు. అందువల్ల భారత రాజ్యాంగంలో ఉన్న పౌరుని యొక్క హక్కులు పౌరులకు తెలియక పోవడం వలన రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలని పాలక ప్రభుత్వాలు అర్థం చేయించకపోవడం, ఆచరణలో లేకపోవడం, వెనుకబడిన తరగతులకు సంబంధించిన ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు అనేక రకాల నిరక్షరాస్యతకు గురికావడం వలన ఈ యొక్క భారతదేశ ప్రజాస్వామ్యంలో ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజాస్వామ్య యుతంగా ప్రభుత్వాలు నడవడం లేదని అన్నారు. ప్రజాస్వామ్య యుతంగా ప్రభుత్వాలు నడపాలని డిమాండ్ చేసారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో వివక్షత రూపాలకు వ్యతిరేకంగా నిరంతరం రాష్ట్ర వ్యాప్తంగా కషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో , మునిగడిప నరసయ్య, కొయ్యాడ భద్రయ్య, పెండ్యాల భాస్కర్, యాకోబు , మోతే గణేష్, తదితరులు పాల్గొన్నారు.

దామెర : భారత రాజ్యాంగం 75 సంవత్సరాల దినోత్సవ సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో దామెర మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత రాజ్యాంగ పీఠికను చదువుతూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ ప్రజలకు స్వేఛ్ఛ సమానత్వము అందిస్తూ రూపొందించిన రాజ్యాంగాన్ని దేశ పౌరులు అందరు గౌరవించాలని పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పిస్తూ సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం రిజర్వేషన్లు పొందుపరుస్తూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎంతగానో క షి చేశారని కానీ నేటి పాలకులు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారని రిజర్వేషన్లను తొలగించే కుట్ర చేస్తున్నారని భారత రాజ్యాంగాన్ని రక్షించు ఉంటేనే దేశంలో అణగారిన వర్గాల అభివ ద్ధి జరుగుతుందని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, నాయకులు బండి రాజకుమార్,నక్క దీక్షిత్, సాదం సాయి క ష?, దుస్స వరుణ్, శివకుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకలు ఆత్మకూరు మండల కేంద్రంలో డిఎస్పి జిల్లా కమిటీ ప్రధాని కార్యదర్శి మైదం రవి ,ఉపాధ్యక్షులు షేక్ సలీం పాషా ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... డిఎస్పీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో 75 వ భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ రాజ్యాంగ నిర్మించిన క షిని స్మరించుకున్నారు. కార్య క్రమంలో సీనియర్ జర్నలిస్టు ముదిగిరి ఓదేలు, అంబేద్కర్ వది, బహుజన ఉద్యమ నాయకులు పేరుమాండ్ల శ్రీనివాస్, కోర్నల్, తనుగుల ప్రభాకర్,రవిందర్, నత్తి సుధన్ కూమార్ విద్యార్థినులు , విద్యార్థులు పాల్గొన్నారు.

ఐనవోలు : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో 1949 నవంబర్ 26 న రాజ్యాంగ ప్రవేశిక పీఠిక ప్రవేశిక సూత్రాలను మండల కార్యదర్శి గబ్బెట రామ్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ నవంబర్ 26 రోజును ఉద్దేశించి రామ్ కుమార్ మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర చరిత్ర లో భారత దేశ స్వతంత్రం వచ్చిన తర్వాత మొట్ట మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ భారత దేశంలో ఉన్న ప్రజల మాన ప్రాణ దాన ఆర్థిక అవసరాలను ఎలా నెరవేర్చాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగంలోని మొట్టమొదటి ప్రాథమిక సూత్రాలని పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు దేశ స్వతంత్రానికి 75 సంవత్సరాలు వచ్చిన నాటినుండి ఈ యొక్క ప్రాథమిక సూత్రాలలో ఉన్న విషయాలని హక్కులని స్వేఛ్ఛ సమానత్వం ప్రజాస్వామ్య విలువలని కాపాడకపోవడం భారత రాజ్యాంగంలో ఉన్న ప్రభుత్వ అధికార ప్రజా ప్రతినిధి యొక్క నిర్వహణ లోపం తప్ప మరొకటి కాదు అని ఆయన అన్నారు. భవిష్యత్తులో భారత రాజ్యాంగాన్ని కాపాడటం కోసం భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులని కాపాడటం కోసం కుల వివేక్ష వ్యతిరేక పోరాట సంఘం నిరంతరం క షి చేస్తుందని వివక్షత అంటరానితనం కుల నిర్మూలన కోసం అహర్నిశలు ఆందోళనల పోరాటాలని నిర్వహిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ రాజ్యాంగ పీఠికలో ఉన్న ప్రాథమిక సూత్రాలని విజ్ఞానవంతులకి నిరక్షరాశులకి తెలియజేసే విధంగా కెవి పేస్ ముందుకు సాగుతుందని భవిష్యత్తులో ఆర్థిక పునాది ఉండే సంక్షేమ దిశగా పరిపాలన కొనసాగిస్తున్నామన్న పాలక ప్రభుత్వాలపై నిరంతరం పోరాటానికి సిద్ధంగా ఉందని భారత రాజ్యాంగాన్ని సమూలంగా అర్థం చేయించడం కోసం మిగతా వారిని కలుపుకొని పోరాట రూపాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు బరిగేల రాములు, రాజయ్య చిదురాలబాబూ, జక్కి గోపాల్, సదానద్దం, యకయ్య, దడ్డ పల్లి సైదులు, రఘు, బాబూ రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, ఎస్సీ సెల్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు మాజీ మండల అధ్యక్షులు సుకీనే సంతాజీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాక రమేష్ , డాక్టర్ రమేష్ , కడారి సురేందర్, బొంకూరి ఐలయ్య , మాటూరి సారయ్య, జగన్ అంబాల తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : భారత రాజ్యాంగం ద్వారానే దళితులకు విముక్తి జరిగిందని హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజినీ కుమార్ అన్నారు.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలో దళితనాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, నివాళులార్పించారు.ఈ సందర్భంగా రజినీ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపోందించుకుని కుల రహిత సమాజం కోసం ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు బోడ యుగేందర్, పుల్ల నరేష్, మేకల శోభన్, రాజ్ కుమార్, బిసి నాయకులు దాది మధు తదితరులు పాల్గొన్నారు.

దేవన్నపేట గ్రామంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ ఆధ్వర్యంలో చేసిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సందెల రవిందర్, శ్రీపతి సారయ్య,బాషా నాయక్, బ్రహ్మం, చుంచు వెంకటస్వామి, అలువాల మల్లయ్య, శ్రీపతి చేరాలు, ఇసంపల్లి కిరణ్, యాదగిరి, చుంచు రాజు, నందు, సంతూ, బాబు తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : దేశంలో ప్రజలకు సామాజిక న్యాయం భద్రతను చేకూరింది రాజ్యాంగంతోనేనని ప్రిన్సిపల్ ఆసనాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం అధికారిణి,మంజుల ఆధ్వర్యంలో కళాశాలలో రాజ్యాంగను ఆమోదించిన రోజును విద్యార్థినీ,విద్యార్థులందరికీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ రాజ్యాంగం సమాజం మొత్తానికి సమానత్వం కల్పించేదిగా ప్రజలకు సామాజిక,రాజకీయ, విద్య,వైద్య రంగాలలో ప్రయోజనాలు చేకూరే విధంగా రచింపబడిందని వివరించారు. ఆనాటి రాజ్యాంగ కర్తలను స్మరిస్తూ నివాళులర్పించారు. రాజ్యాంగం రాయడంలో సహకరించినటువంటి మహానుభావులలో ఒకరైన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి, జాతీయ నేతలను గురించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపన్యాసించారు. కళాశాల నుండి ధర్మసాగర్ ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించి తదనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మంజుల కళాశాల బ ందం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులైన శ్రీ షేక్, అజ%శీ% బాబురావు, వెంకట్, గణేష్, గోపాల క ష?, ప్రభాకర్, రాజేందర్,లావణ్యరవి అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బ ందం విద్యార్థులు పాల్గొన్నారు.

నడికూడ : రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నేడు (మంగళవారం) మండలంలోని కౌకొండ గ్రామ పంచాయతీ ప్రాంగణంలో రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ కార్యదర్శి విద్యాసాగర్ గ్రామ ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పటిష్ఠ భారత్ నిర్మాణానికి కృషి చేస్తామని గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.భారత్ వంటి ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యాంగమే బలమని అన్నారు. ప్రతి వ్యక్తికి సమాన హక్కులు కల్పిస్తూ జాతీయ ఐక్యత, సమగ్రతకు పెద్దపీట వేస్తోందన్నారు. దేశ అభివ ద్ధిలో రాజ్యాంగ నిర్మాతల సహకారాన్ని స్మరించుకుంటూ ఈ వేడుకలను చేసుకుంటున్నమన్నారు. రాజ్యాంగం అంటే కేవలం వేదికలపై ప్రదర్శించే పుస్తకం కాదని.. అందులోని విషయాలను పూర్తి భక్తితో పాటించడం అత్యంత కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అల్లె శ్రీనివాస్, ఓయల భాస్కర్, మేకల రఘుపతి, జన్నారం సంతోష్, అల్లే నరేష్, అంగన్వాడి టీచర్లు కమ్రోన్, అరుణ, స్వరూప, సిఏ పద్మ, ఆశ లలిత,



















నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
హనుమకొండ
బుధవారం | నవంబర్ 27, 2024 | www.navatelangana.com

ఆర్బిట్‌లో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ శివారులో గల ఆర్బిట్ ఇ-టెక్నో స్కూలులో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. రాజ్యాంగం ఏర్పాటు చేసి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ దేశం క్రమపద్ధతిలో ప్రజలకు హక్కులు కల్పించేలా, న్యాయం జరిగేలా చేయడానికి రాజ్యాంగం ఎంతో ముఖ్యమని, అలాంటి రాజ్యాంగం ఆవిష్కరించబడిన రోజు రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాన్స్టిట్యూషన్ డే అక్షర రూపంలో ప్రదర్శన చేపట్టారు. ఇందులో భాగంగా చిత్రలేఖనము, వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్. హారిక రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి,మధుకర్, కళ్యాణి, సారంగపాణి, వహీదాబేగం, జావిద్ ఖాన్, షర్మిల, వెంకటేష్, రంజిత్, వినయ్ కుమార్, రాహుల్ రాజ్, రాజ్ కుమార్, రూపా దేవి, శ్రీకాంత్, కష్ణవేణి, శ్వేతా రెడ్డి, ప్రశాంత్, శ్వేత, ప్రవళిక, సాయికళ్యాణ్, నవీన్,శ్రీనివాస్, రజిత విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సమితి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి (టిఆర్ యుఎస్) ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా నాయకులు మేడిపల్లి శోభన్ బాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించి ఉమ్మడి పరకాల నియోజకవర్గ కన్వీనర్ గా పులుగు సాగర్ రెడ్డి, నడికూడమండల కన్వీనర్ గా లింగాల తిరుపతి తిరుపతిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండలాల కన్వీనర్లుగా గీసుగొండ. సిరీషె శ్రీకాంత్, ఆత్మకూరు అంకతి రవి (ఎర్రన్న), దామెరా పోలేపాక ఆరోగ్యం, గీసుగొండ అర్జున్ వి. విజయ్‌కుమార్, సంగెం ఉండరేలారాజు, నియోజకవర్గ సమన్వయ సభ్యులుగా ఊర రవీందర్, రవి యాదవ్, దామెరుప్పుల శంకర్, దామెర మొగిలి, కత్తెరశాల దామోదర్, భూపల్లి దిలీప్ రావు, యార బాలకృష్ణ, తరగల ప్రసాద్, జున్న రాజు, ఎన్నిక కాగా జిల్లా కమిటీకి గుర్రం రఘు ఎన్నికైనట్లు తెలిపారు.

డిసెంబర్ 31లోగా దరఖాస్తులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

విద్యార్థులు ఉపకార వేతనాల మంజూరీ కొరకు డిసెంబర్, 31 లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివ ద్ధి అధికారి బి.రవీందర్ మంగళవారం తెలిపారు. 2024-25 సంవత్సరానికి జిల్లాలోని అన్ని కళాశాలలో చదువుతున్న బిసి, ఇబిసి, ఫ్రెష్, రెన్యువల్ విద్యార్థినీ, విద్యార్థులు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్షిప్, ఫీజురియంబర్స్మెంట్ కొరకు దరఖాస్తు చేసేందుకు డిసెంబర్ 31 పేర్కొన్నారు. విద్యార్థిని, విద్యార్థులు www.telanganaepass. cgg.gov.in వెబ్సైట్ నందు వెంటనే దరఖాస్తు చేయుటకు కళాశాల ప్రిన్సిపల్స్ దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అభివ ద్ధి కొంటుపడిందని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివ ద్ధి చేసి, గిరిజనులకు అండగానిలిచింది మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అని అన్నారు. తండాలని గ్రామపంచాయతీగా చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాని దేనిని గుర్తు చేశారు. గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి పునాది వేసింది మాజీ మంత్రి అని తెలిపారు. విమర్శలు మానుకొని అభివ ద్ధిపై ద ష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి మదర్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ధారావత్ యాకుబ్‌నాయక్, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, బిఆర్ఎస్ మండల సంయుక్త కార్యదర్శి దొంతమల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గోపా అధ్యక్షునిగా రమేష్ గౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి

గోప మండలాధ్యక్షుడుగా పాలకుర్తికి చెందిన కమ్మగాని రమేష్ గౌడ్ నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు గౌడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పాలకుర్తిలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో గౌరవ అధ్యక్షునిగా వడ్లకొండ లక్ష్మీనారాయణగౌడ్, ఉపాధ్యక్షుడిగా మెరుగు మధుసూదన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బండి యాకన్న గౌడ్, సహాయ కార్యదర్శిగా మూల రాఘవులు గౌడ్, కోశాధికారిగా ముంజ రాములుగౌడ్, గౌరవ సలహాదారుగా మూల వెంకటేశ్వర్లు గౌడ్, బండి సోమన్నగౌడ్, గూడ దామోదర్, కారు పోతుల శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి ఉప్పలయ్య గౌడ్, గిరగాని సమ్మయ్య గౌడ్, భీమయ్య గౌడ్ లను నియమించారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ, 2వ డివిజన్ పరిధిలోని పెగడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గంగ్రాతి నాగరాజు అనారోగ్యంతో మతి చెందగా, వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన అనారోగ్య బారినపడ్డ గంగ్రాతి కార్తీక్, దామెర శ్రీను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవరకొండ అనిల్, రవి యాదవ్, చార్లెస్, నందకిషోర్, సారంగపాణి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీడికల్‌లో స్వామి వారి చక్రస్నానం మహోత్సవం

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయంలో కార్తీకమాసం బ్రహ్మోత్సవాలు భాగంగా మంగళవారం స్వామివారికి శ్రీ చక్రస్నాన మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మూర్తి, డైరెక్టర్లు వెంకన్న, శ్రీశైలం, అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలను సందర్శించిన కేంద్ర బృందం

నవతెలంగాణ-ధర్మసాగర్



కస్తూర్బా పాఠశాలను కేంద్ర అధికారుల బృందం సందర్శించింది. సందర్శనలో భాగంగా తరగతిగది బోధనను,పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. కష్టపడండి ఏది సాధించడం సాధ్యం కాదని ప్రతి ఒక్కరు కష్టపడి చదివి అనుకున్నది సాధించాలన్నారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా కష్ట పడి చదువుకొని ఉన్నత ఉద్యోగాలు పొందాలని సూచించారు. అనంతరం పాఠశాల తరగతి గదులను భోజనశాలను సందర్శించి సంతప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలోశ్రీధర్ యాదవ్, బసంత్ నాథ్ సైన్, రంజిత్ సింగ్, రమేష్ దేశ్వాల్, సీమ అగర్వాల్, అన్మిక గుప్తా, పంకజ్ కుమార్ జైన, ఎంపీడీవో అనిల్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ మాధవి లత, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భారత ప్రజలకు రాజ్యాంగమే రక్ష

నవతెలంగాణ-జఫర్‌గడ్

భారత ప్రజలకు రాజ్యాంగమే రక్ష అని హిమ్మత్ నగర్ జెడ్‌పిహెచ్‌హెచ్‌ఎం మంగు జయప్రకాశ్ అన్నారు. మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మాట్లాడుతూ 26 నవంబర్ 1949 న భారత రాజ్యాంగాన్ని భారత ప్రజలమైన మనం మనము సమర్పించుకున్నామన్నారు. రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న అంశాలైన ప్రజాస్వామ్యం, గణతంత్రం, సామ్యవాదం, లౌకికవాదం, సర్వ సత్తాక సార్వభౌమాధికారం, స్వేఛ్ఛ సమానత్వం, సౌభ్రాతత్వం అనే విలువలను భారతీయులుగా మనందరం పాటించాలనేదే రాజ్యాంగ కర్తల మనోగతం అని ఆయన అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మేధస్సును రంగరించి సుమారు మూడు సంవత్సరాల క షి ఫలితంగా మన రాజ్యాంగం రూపొందడం జరిగిందని అన్నారు. అందరికీ జీవించే హక్కు, అందరికీ ఓటు హక్కు, భావవ్యక్తీకరణ స్వేఛ్ఛ అందరికీ విద్యాహక్కు ఇవన్నీ మన రాజ్యాంగం మనకిచ్చిన గొప్ప అవకాశాలు అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పసునూరి కవిత, కడారి వసంత, గాదె వెంకటస్వామి, దామెర ఉపేందర్, వనజాత, పొరిక మంజుల, భూక్యా వంశీకష?, దీకొండ మాధవి, మామునూరి ప్రశాంత, విద్యార్థులు పాల్గొన్నారు.

మనువాదుల చెర నుండి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



భారత రాజ్యాంగం ఆమోదించబడి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా న్యూ శాయంపేట సెంటర్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నారు. భారత రాజ్యాంగంలోని హక్కులను కాలరాస్తూ, భిన్నత్వంలో ఏకత్వంల విభిన్న సాంస్కతిక సమ్మేళనాలతో ఒకే తల్లి పిల్లల కలిసిమెలిసి జీవిస్తున్న ప్రజానీకాన్ని, మతోన్మాద బిజెపి పాలనలో దాని మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ ఆదేశానుసారం ప్రజలను కుల మతాలవారీగా విభజించి పాలన చేస్తుందని, సనాతన ధర్మాన్ని అమలు చేసి మెజార్టీ ప్రజానీకానికి రాజ్యాంగ హక్కులు కల్పించకుండా బిజెపి కుట్రలు చేస్తుందని రాబోవు కాలంలో రాజ్యాంగంలోని హక్కుల సాధన కోసం కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికను చదివించారు. ఈ కార్యక్రమంలో కలకోటి విమాల, భవాని వెంకటేష్, చంటి, మెరుగుత్తి రాజు, సుబ్బు, కేతిరి రజిత, శ్రీను, మంద అనిత, కుంచాల రమణయ్య, రత్తమ్మ, అంగిడి సాంబలక్ష్మి, గాదే శారద, కంచర్ల సరూప, మిడిదొడ్డి సరూప, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

కోమల్లకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి





- రూ. 52 లక్షల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామానికి పూర్వ వైభవం తీసుకొద్దామని మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం 75వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామపంచాయతీ భవనం, అంగన్ వాడీ భవనం, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు సమానహక్కులు కల్పించబడ్డాయని, రాజ్యాంగం లేకుంటే విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు ఉండేవి కావన్నారు. భారత రాజ్యాంగ ప్రవేశిక భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ప్రకటించబడిందన్నారు. మండలంలో కోమల్ల గ్రామానికి చారిత్రక చరిత్ర ఉందని, గ్రామానికి పూర్వవైభవం గ్రామ ప్రజల సహకారం అవసరమని అన్నారు. రూ. 52లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కోమల్ల నుంచి కంచనపల్లి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలతో రుణాలు మంజూరీ ఇప్పిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, డీఆర్డీఓ వసంత, డీపీఓ స్వరూప, తహశీల్దార్ మౌసిన్, ఎంపీడీఓ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, ఏఎంసి డైరెక్టర్లు గాదె రమేష్, బంద కుమార్, మాజీ సర్పంచ్ బొల్లపల్లి మంజుల, డీఈ రాజేందర్, గ్రామ పంచాయితీ ప్రత్యేకాధికారి ఎస్కె. ఆసీఫా, కార్యదర్శి త్రివేణి, నాయకులు తాటికొండ వెంకటేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లపల్లి కుమారస్వామి, మల్లిఖార్జున్, పర్షరాములు, తదితరులు పాల్గొన్నారు.

రూ.52 లక్షల నూతన భవనానికి భూమి పూజ

లింగాలఘణపురం : గ్రామీణ పల్లె ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని వనపర్తి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తనను రాజకీయంగా ఎదుర్కోలేకనే తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నూతన గ్రామపంచాయతీ భవనానికి రూ.52 లక్షలతో భూమి పూజ చేశామన్నారు నియోజవర్గంలో అన్ని గ్రామాలను అభివ ద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని. బిజెపి, బిఆర్ఎస్‌లు అభివృద్ధి కార్యక్రమాలు అడ్డుకున్నారు. ఎవరిని కుట్రలు చేసినా కుతంత్రాలు చేసిన అభివృద్ధి చేసేదాకా వెనుకడు చేసేది లేదని తేలు చెప్పారు ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ శివకుమార్, డైరెక్టర్లు మోహన్, శ్రీలత , రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్, గణపతి , నాయకులు అంజనేయులు రాజు నాగేందర్ రమేష్ మధు అంజయ్య కుమారస్వామి, శంకరయ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ చరిత్రను నేటి తరానికి చెబుదాం : ఎమ్మెల్సీ వాణిదేవి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని మంగళవారం బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ వాణి దేవి మాట్లాడుతు దీక్షాదివస్ సందర్భంగా హనుమకొండ జిల్లా 14 మండలాల ముఖ్యులతో సమావేశం నిర్వహించి, ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమ విజయవంతం చేసేందుకు సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఉద్యమకారులను, పార్టీ శ్రేణులను కలుపుకొని విజయవంతం చేద్దాంఉద్యమ చరిత్రను తెలిపేలా ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహిద్దాం, అమరవీరులను, ఉద్యమకారులను సన్మానిద్దాం, అమరులకు ఘన నివాళులు అర్పించి, బీఆర్ఎస్ పార్టీ స్వరాష్ట్ర సాధన కోసం చేసిన కషిని మరోసారి ప్రపంచానికి తెలియజేసేలా కషి చేద్దాం నవంబర్ 29 న తెలంగాణ చరిత్రలో చారిత్రాత్మక రోజుఅప్పుడున్న పరిస్థితులలో కేసీఆర్ చేసినటువంటి.. దీక్షను చూసినటువంటివారు. ప్రతి ఒక్కరు కంటతడి పెడతారని అన్నారు.నాడు ఉద్యమానికి కేంద్ర బిందువుగా ఉమ్మడి జిల్లా నిలిచిందని, నాటి ఉద్యమ సహచరుల కషి మరవలేనిదని అన్నారు.దీక్షా దివస్ కార్యక్రమాన్ని పెద్దఎత్తున హనుమకొండ జిల్లాలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పరిపాలన నియంత పాలన, ఏకఛత్రాధిపత్యంలా ఉందని ఒక్క హామీని అమలు చేయలేదని , ఆర్టీసీకి ప్రభుత్వం డబ్బులు కడితేనే అది చేసినట్టు అవుతుందని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ అమ్మ అంటున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి, వొడితల సతీష్ బాబు, మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకన్న, మర్రి యాదవ రెడ్డి, సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, కార్పొరేటర్లు, నైముద్దీన్‌లు పాల్గొన్నారు.



రాజ్యాంగాన్ని కాపాడేందుకు అహర్నిశలు కృషిచేయాలి



నవతెలంగాణ-నయీంనగర్

ప్రజలందరి హక్కులు కాపాడడం కోసం, నిరంతరం రాజ్యాంగాన్ని కాపాడటం కోసం అహర్నిశలు కృషిచేయాలని కేవీపీఎస్ డిమాండ్ చేసింది. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన ప్రతిజ్ఞని చదివించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంద సంపత్ పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగ పీఠికలో ఉన్న ముఖ్యమైన అతి ప్రాథమికమైన అంశాలని 75 సంవత్సరాలుగా నిరక్షరాస్యులుగా నిర్భాగ్యులుగా ఆర్థిక పునాది లేని వారిగా ఉన్న ప్రజలకి తెలియక పోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు . 75 సంవత్సరాల స్వతంత్ర చరిత్ర కలిగిన భారత రాజ్యాంగాన్ని వ్రాసిన ప్రపంచ మేధాస్ కలిగిన వ్యక్తి అంబేద్కర్ అని అక్కడికి వెళ్లి కలవండి అని కోరగా గాంధీ విదేశీ పర్యటన తిరిగి వచ్చి నిర్మాణ సభ ఏర్పాటు చేసి అధ్యక్షుడిగా .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని చేశారు. 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చింది నాడు 395 ఆర్టికల్ 22 భాగాలుగా 9 షెడ్యూల్స్ కలిగిన తర్వాత జరిగిన మార్పులు ఇప్పటికీ 13 సార్లు సవరించడం జరిగింది. 2006 జూన్ 6న నాటికి 44 ఆర్టికల్స్ 12 షెడ్యూల్లో తోపాటు 26 భాగాలు ఏర్పడ్డాయి భారతదేశపు మారిన శాసనం చాలా ముఖ్యమైనది మూడు నాలుగు భాగాలుగా చాలా ప్రాథమిక గలవి ,మూడు ఐదు భాగాలలో పౌరుల ప్రాథమిక హక్కుల గురించి ప్రభుత్వాలు సాధించాల్సిన లక్ష్యాల గురించి వివరించి ఈ రెండు భాగాలు రాయబడినవి రాజ్యాంగానికి గుండెకాయ లాంటివి .రాజ్యాంగంలో ప్రధానంగా ప్రవేశిక ప్రాథమిక ఆదేశిక సూత్రాలు రిజర్వేషన్లకి సంబంధించిన శాసనాలు దేశంలో సర్వసత్య సామాన్య లౌకిక ప్రజాస్వామ్య ఇప్పటికీ స్వతంత్రం వచ్చిన నాటి నుంచి అమలు కాకపోవడంతో పాటు ఎలాంటి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వం లేకపోవడం వల్ల వెనుకబడిన తరగతులకు సంబంధించిన ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు అనేక రకాల వివేక్షిత రూపాలకి గురవుతున్నారు. నిరంతరం రోజువారిగా ఏదో ఒక గ్రామంలో ఏదో ఒక పట్టణంలో ఏదో ఒక మారుమూల ప్రాంతంలో అత్యాచారాలు దాడులు బహిష్కరణలు, కులబహిష్కరణలు, మతబహిష్కరణలు ,మతోన్మాదం పేరుతో అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఇప్పటికైనా రాజ్యాంగ పీఠికలో ఉన్న ప్రాథమికమైన హక్కులని పౌరుని యొక్క విధులని ప్రజాస్వామ్య పాలకవర్గ ప్రభుత్వాలలో ప్రభుత్వాలు తీసుకోవాల్సిన ప్రభుత్వాలు కల్పించాల్సిన ఆర్థిక అవసరాలని విద్య వైద్యం అభివద్ధి సంక్షేమ ఫలాల పేరుతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇంకా ప్రజల్ని మోసం చేస్తూనే ఉన్నాయి. ఈ ప్రతిజ్ఞ సందర్భంగా వెనుకబడిన నిరక్షరాశులకి భారత రాజ్యాంగం ఏర్పడిన ఆడి నుండి జరుగుతున్న న్యాయ అన్యాయాలని స్వేచ్ఛ సమానత్వాన్ని ఆర్థిక సమానత్వాన్ని 14వ అధికరణ ప్రకారంగా ప్రతి భారత దేశంలో ఉన్న పౌరుడు సమానం అనే ఆలోచనతో ముందుకు సాగడం కోసం, విద్యావంతులుగా మారడం కోసం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నిరంతరం కషి చేస్తుంది. వివేక్షత రూపాలపై నిరంతరం ఆందోళన పోరాటాలని ఉధతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్, జిల్లా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శి దూడపాక రాజేందర్, గడ్డం అశోక్, మూడుసున్నారాయణ, హర్షం రామ్ కి ,దడబోయిన రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సిరిమల్ల సుభద్ర, గడమల్ల విజయ, రేణిగుంట్ల చందర్, దాసరి నరేష్, సంపత్, సురేష్, శ్రీను, అన్వేష్, గణేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

జన సభను జయప్రదం చేయండి : సీపీఐ(ఎంఎల్)

నవతెలంగాణ-జఫర్‌గడ్



డిసెంబర్ 6న వరంగల్ నగరంలో నిర్వహిస్తున్న జనసభను జయప్రదం చేయాలని సీపీఐ (యమ్.యల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. మంగళవారం జఫర్గడ్ మండల కేంద్రంలో జన సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ఆరు గ్యారెంటీల అమలు కోసం వరంగల్ నగరంలో ర్యాలీ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందాయని తీవ్రంగా విమర్శించారు. మతతత్వ రాజకీయాలతో బిజెపి విద్వేషాలను రెచ్చగొడుతుందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చేసి మనుస్మ తిని రాజ్యాంగంగా చేర్చాలని కుట్రలు చేస్తుందని తెలిపారు. ఆదివాసి గిరిజనులపై, మైనారిటీలపై, మహిళలపై అణగారిన తరగతులపై హత్యలు, అత్యాచారాలు, దాడులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం కొనసాగించిన విధానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తుందని తెలిపారు.

వరంగల్ నగరంలో నిర్వహిస్తున్న జన సభకు సీపీఐ (యమ్.యల్) లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దీపాంకర్ భట్టాచార్య, పొలిట్ బ్యూరో సభ్యులు శంకర్, కేంద్ర కమిటీ సభ్యులు యస్. మూర్తి, రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారని, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ సందర్భంగా జనగాం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య, జిల్లా నేతలు తాళ్లపల్లి మల్లయ్య జీడి సోమయ్య అనంతోజు రజిత, సోమయ్య, కొనకటి కళింగ రాజు, గాయాల బాబు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ తాలూకా అధ్యక్షునిగా మహేష్‌యాదవ్

నవతెలంగాణ-పాలకుర్తి



టీఎన్జీవోస్ యూనియన్ తాలూకా అధ్యక్షునిగా మండలంలోని తొర్రూరుకు చెందిన తీగారం గ్రామ కార్యదర్శి బక్క మహేష్ యాదవ్ ను నియమిస్తూ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఖాజాషరీఫ్, జిల్లా కార్యదర్శి పెండేలా శ్రీనివాస్‌లు ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం జనగామ టీఎన్జీవోస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాలకుర్తి, కొడకండ్ల దేవరుప్పుల మండలాల తాలూకా అధ్యక్షునిగా మహేష్ నియమించామని తెలిపారు. ఉపాధ్యక్షులుగా పాలకుర్తి దేవస్థాన సూపరిండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, కోశాధికారిగా యుగంధర్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి ముత్తినేని వెంకటేష్ లను నియమించామని తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగస్తులను ఐక్యం చేసి ప్రభుత్వం ద ష్టికి తీసుకువెళతానని అన్నారు. నా నియామకానికి సహకరించిన ప్రతి ఉద్యోగికి క తజ్ఞతలు తెలిపారు.

అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం

అంగన్వాడి కేంద్రాల సేవలను సద్వినియం చేసుకోవాలని డిడబ్ల్యుఓ ఫ్లోరెన్స్ అన్నారు. మంగళవారం మండలం లోని వనపర్తి గ్రామంలో అంగన్వాడి కేంద్రం రెండవ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మెను ప్రకారం ఉందా లేదా అన్ని పరిశీలించారు. సహపంక్తి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో పుష్ప, హంసమ్మ ,టిచర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-పరకాల టౌన్



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు మంగళవారం పరకాల మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో 20 లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో మంజూరైన గ్రామపంచాయతీ భవన నిర్మాణ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు. ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలోని పారిశుద్ధ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివక్షతకు తావు లేకుండా ప్రతి గ్రామాన్ని అభివద్ధి చేయడం జరుగుతున్నది అన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసే విధంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అర్హత కలిగిన కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూస్తానన్నారు. ఎస్ఆర్ఈజీఎస్ లో మండలానికి 1 కోటి 90 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, పరకాల వ్యవసాయ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు

నవతెలంగాణ-పాలకుర్తి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఎంసిపిఐ (యు) ఆధ్వర్యంలో సమరసిల పోరాటాలు నిర్వహిస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనే కుమారస్వామి అన్నారు. మంగళవారం పాలకుర్తిలో కుమారస్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలను ఉద తం చేసేందుకు ఈనెల 29 30 తేదీలలో పాలకుర్తిలో ఎం సిపిఐ యు రాష్ట్ర కమిటీ సమావేశాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మనువాద ఫాసిస్టు కార్పోరేట్ శక్తులకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరించిందని అన్నారు. పోరాటాల పురిటి గడ్డ పాలకుర్తిలో రెండు రోజులపాటు రాష్ట్ర కమిటీ సమావేశాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఇన్చార్జి మంద రవి, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి గుగులోతు అరుణ్ నాయక్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రామాల అభివద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కషి చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం హసన్ పర్తి మండలంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా పంచాయతీ రాజ్,గ్రామీణ అభివద్ధి, ఇందిరా మహిళా శక్తి,ఉపాధి భరోసా ద్వారా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మడిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కొరకు 20 లక్షల వ్యయంతో, సూదన్ పల్లి గ్రామంలో 12లక్షల వ్యయంతో అంగన్వాడీ కేంద్రం, సీసీ రోడ్డు నిర్మాణం కొరకు 5లక్షల వ్యయంతో చేపట్టిన అభివద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఈ గ్రామ రైతులకు 436 మందికి 3కోట్ల 23 లక్షల రుణమాఫీ చేసామన్నారు. ఇంకా కొన్ని టెక్నికల్ సమస్యలతో రుణమాఫీ కానీ వారికి కోసం ప్రభుత్వం రుణమాఫీ చేయడానికి కట్టుబడి ఉంది అన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి,ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఏపీవో విజయ లక్ష్మి,కాంగ్రెస్ నాయకులు చిర్ర విజయ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ అంబేద్కర్ విగ్రహం నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల కేంద్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవరణ పునర్నిర్మాణం కొరకై కమిటీ సభ్యుల కోరిక మేరకై కాంగ్రెస్ పార్టీ నేత మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 ఏళ్లుగా సామాన్యులకు రక్షణ గోడ భారత రాజ్యాంగం నేడు రాజ్యాంగ పరిషత్ భారత రాజ్యాంగం ఆమోదం పొందినరోజు .దేశం రాజ్యంగ అమల్లోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశంలోని విభిన్న పరిస్థితులకు, పౌరులకు రక్షణగా ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగనన ద్వారా సామాజిక న్యాయన్ని బలోపేతం చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం పెద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్ , మాజీ సర్పంచ్ దుసరి గణపతి, ఉప్పల మధు, పిట్టల రాజు, కమిటీ సభ్యులు ప్యాట యాక న్న, నీలం బిక్షపతి, కుంటి భీమయ్య, తుడి వెంకటేష్, బోట్ల నర్సయ్య తదితరులు ఉన్నారు.

తిరుమలనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలకేంద్రంలోని తిరుమలనాథస్వామి దేవాలయంలో పవిత్రోత్సవాల పురస్కరించుకుని మంగళవారం సేవకాలం నివేదన హారతి తీర్థ ప్రసాద గోష్ఠి ద్వారాతోరణ పూజ, అగ్ని ఆరాధన, మూల మంత్రహవనం, వేద దివ్యప్రబంధ పారాయణ, నిత్యపూర?హుతి, పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కలకోట రామనుజాచార్యులు, నరేష్, జీడికంటి వరుణ్, ఆరుట్ల మనిదీప్, అమరవది రామ, తూప్రాణి వెంకట శేషు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జీ కొలిపాక సతీష్ సునీత దంపతులు, వర్షిణి, మాజీ వార్డు సభ్యులు కుంభం నరేందర్, హేమలత, దేవకి, నిర్మల, సౌమ్య, విమల యాదమ్మ రాజు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి మండల నూతన ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటుకు మంగళవారం జీవో జారీ చేశారు. రెండు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈవీఎంలపై విశ్వసనీయత ఉండాలి

ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటర్లందరూ ఈవీఎంలపై విశ్వసనీయత ఉంచుకోవాలని ఎన్నికల ప్రక్రియ, భారత ఎన్నికల సంఘం పై నమ్మకం కలిగి, ప్రజాస్వామ్య ప్రాతిపదికగా నిర్వహించే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఒక ప్రకటనలో కోరారు. ఈవీఎంలపై ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏపాల్ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టి వేసిందన్నారు. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీబీ వరాల్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను పరిశీలించి, ఈవీఎంల ట్యాంపరింగ్‌కు సంబంధించిన వాదనలను తిరస్కరించిందన్నారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవీఎంల విశ్వసనీయతను ప్రశ్నించడం తగదని స్పష్టం చేసిందన్నారు. ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంల ట్యాంపరింగ్ గురించి ఎవరూ అనుమానం వ్యక్తం చేయరు కాని ఓటమి జరిగినప్పుడు మాత్రమే ట్యాంపరింగ్ జరిగిందని అనడం సరైందని కాదని ధర్మాసనం వ్యాఖ్యానించిందని కలెక్టర్ తెలిపారు. ఈతీర్పు ఈవీఎంల విశ్వసనీయతకు మద్దతుగా, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగుతుందనడానికి రుజువుగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు.

యూ డైస్‌లో విద్యార్థుల డాటా పూర్తి చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ



ఉమ్మడి మండలంలోని సీఆర్‌పీలతో ఇరు మండలాల ఎంఈవోలు సమీక్షా సమావేశం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించారు. అన్ని పాఠశాలల్లో 2వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల యొక్క వివరాలను త్వరగా చైల్డ్ ఇన్ఫో సైట్ లో పొందు పరచాలని సీఆర్‌పీలకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారి దారులు పరిశుభ్రతను పాటిస్తూ, రుచికరమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి తగిన కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కొత్తగూడ ఎంఈవో గుమ్మడి లక్ష్మీనారాయణ, గంగారం ఎంఈ వో ఆరోజు రమాదేవి, ఎంఐఎస్ సాగర్, ఐఈఆర్‌పీ జమున, శ్రీనివాస్, సీఆర్‌పీలు ఉపేందర్, అశోక్, వెంకన్న, మోహన్, గిరిబాబు, రవీందర్ పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-కొత్తగూడ



మండల విద్యా వనరుల కేంద్రంలో 75వ భారత రాజ్యాంగ వజ్రోత్సవాల సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కొత్తగూడ, గంగారం ఎంఈవోలు గుమ్మడి లక్ష్మినారాయణ, ఆరోజు రమాదేవిలు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు రాజ్యాంగం పట్ల కనీస అవగాహన ఉన్నపుడే పౌరుల హక్కులు, చట్టాలపై గౌరవం పెరిగి మంచి సమాజ నిర్మాణానికి దోహద పడుతున్నదన్నారు. అనంతరం ప్రమాదావశాత్తు మరణించిన గంగారం మండలం పుల్సంవారి గుంపు ఉపాధ్యాయుడు సంద్ర ఉపేందర్‌రావు మృతికి సంతాపం తెలుపుతూ మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వనప్రేమి పులుసం సాంబయ్య, యాప బ్రహ్మయ్య, మల్యం వీరస్వామి, సువర్ణపాక కృష్ణ, పూనెం రామచందర్, తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాల తనిఖీ..

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కస్తూరిబా గాంధీ పాఠశాలను జిల్లా అధికారి రవీందర్ రెడ్డి ఆకస్మికంగా మంగళ వారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. పాఠశాల ప్రాంగణ పరిసరాలు,, డైనింగ్ హాల్, వంటశాలలో వండే పద్ధతి, కూరగాయలను,ప్రతి వస్తువు క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ఈతనిఖీలో ఈసీఎంఓ అజాద్, స్పెషల్ ఆఫీసర్ సునీత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

ప్రైవేట్ ఆస్పత్రుల్లో.. తనిఖీలు..

.నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్ మెంట్ అందించే సేవలకు తీసుకునే రుసుంలకు సంబంధించిన ధరల పట్టికను అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, ఆస్పత్రిలో పనిచేసే సిబ్బంది యొక్క వివరాలను వారి యొక్క అర్హత సర్టిఫికెట్స్ ను ఆస్పత్రులలో ఉంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్‌లను కానీ మార్చినట్లయితే వెంటనే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయానికి వివరాలు ముందు గానే తెలియ పరచాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్ కాంప్లెక్స్ గదుల నిర్మాణం పరిశీలన

నవతెలంగాణ-తొర్రూరు



డివిజన్ కేంద్రంలోని తొర్రూరు హై స్కూల్ కాంప్లెక్స్ గదుల నిర్మాణాన్ని సీఈవో డి.పురుషోత్తం మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనా రాయణ వద్ద ఉన్న రికార్డులను పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులను, గతంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ రోడ్డు వెడల్పులో పది గజాలు వెనకకు కావాలని కిరాయిదారులు గతంలో స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిని కోరినందున ఈ విషయాలపై విచారణ చేసి జిల్లా కలెక్టర్‌కుసమగ్ర నివేదిక అందజేస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే రిపోర్టును ఈనెల 29 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్, జడ్పీఎస్ఎస్ హెడ్మాస్టర్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో నరసింహారావు, ఎంపీవో పూర్ణచందర్ పంచాయతీ కార్యదర్శి నిశాంత్, వినయ్‌లు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గార్ల:



రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్య వాదులు కలిసి పని చేయాలని ఎస్సై జీనత్ కుమార్, పీఏసీఎస్‌చైర్మన్ వల్లమూడి దుర్గా ప్రసాద్ లు అన్నారు. ఇండియాను అడాప్ట్ చేసుకుంది. 1950 నవంబరు 26 నుండి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి అమలులోకి వచ్చి 75 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మండల కేంద్రం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషన్‌నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, విగ్రహ వ్యవస్థాపక అధ్యక్షులు నేతగాని నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మాజీ సర్పంచ్ అజ్మీర బాన్సిలాల్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు బి.నాగేశ్వరరావు, జి.శ్రీను, ఎం.రాముగౌడ్, జి.బాబు, బి.సుందర్, లాయర్ హరి తదితరులు ఉన్నారు.

హమాలీ కార్మికుడి మృతికి సీఐటీయూ నివాళులు

నవతెలంగాణ-గార్ల:



మహావీర్ మిల్లులో గత దశాబ్ద కాలంగా బస్తాలు మోస్తూ జీవనం సాగిస్తున్న హమాలీ కార్మికుడు దొడ్డ నంద (32) మంగళ వారం తెల్లవారుజామున నిద్రలోనే తుదిశ్వాస విడిచారు. నంద మృతదేహంపై సీఐటీయూ మండల అధ్యక్షులు అంబటి వీరస్వామి, నాయకులు ఉప్పరి మల్లయ్య, ప్రవీణ్ కుమార్, సర్వర్, కోటయ్య, రాజు, సర్వయ్య, ఇస్తారి, ప్రసాద్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలువాల సత్యవతి, నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, సీహెచ్.మౌనిక, రాజేష్, ఎస్.నాగరాజులు జెండా కప్పి నివాళులు అర్పించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన హమాలీ కార్మికుడు నందకు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సీఐటీయూ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

మోడీ విధానాలపై వెల్లువెత్తిన నిరసన..

మానుకోట లో కార్మిక రైతు సంఘాల భారీ ప్రదర్శన

నవతెలంగాణ-మహబూబాబాద్



మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను మానుకోవాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా, జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్‌లో భారీ ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం), జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఇచ్చిన దేశవ్యాప్త నిరసనలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ నుండి భారీ ర్యాలీ ప్రారంభమై ముకుంద థియేటర్ ముందు నుండి ఏరియా హాస్పటల్ మీదుగా తహసీల్దార్ కార్యలయం వరకు నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా గుజ్జు దేవేందర్, మేక వీరన్న గునుగంటి రాజన్న, హలవత్ లింగన్న శివారపు శ్రీధర్, బిళ్ళ కంటి సూర్యనారాయణ, సనప పోమ్మయ్య లు వ్యవహరించగా నాయకులు అలువాల వీరన్న మండల వెంకన్న, బి.అజయ్ సారధిరెడ్డి, గౌని ఐలన్న పాయం చిన్న చంద్రన్న, ఎస్‌కే.మాధర్, కంచ వెంకన్నలు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు కార్పొరేట్ కు అనుకూల విధానాలు అమలు చేస్తున్నారన్నారు. కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల మూలంగా దేశ ప్రజలు, రైతులు, కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని మండి పడ్డారు. నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం, కార్మిక హక్కులను కాలరాస్తున్నారన్నారు. అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చట్టం తీసుకురావాలన్నారు. కార్పొరేట్ శక్తుల, బహుళజాతి సంస్థలపై ఉన్న ప్రేమ దేశ ప్రజలపై మోడీ ప్రభుత్వానికి లేదన్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరి కుంట్ల నాగన్న జి.శక్రు, జడ సత్య నారాయణ, రేషపల్లి నవీన్, కొత్తపల్లి రవి, ఎస్‌కే. బాబన్న, పర్వత కోటేష్, ఏపూరి వీరభద్రం, చింతకుంట్ల వెంకన్న, జిట్టబోయిన రామచంద్రు, ఎస్‌కే. తాజ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి రవి

నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- తొర్రూరు



పట్టణాలు, నగరాలు, మహా నగరాలలో పారిశుధ్య సేవలు చేస్తూ జీవితాలను త్యాగం చేస్తున్న మున్సిపల్ కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం తొర్రూర్ మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ మనుషులు ఎవరూ చేయలేని పనిని చేస్తూ ప్రజలను వారి ఆరోగ్యాలను కాపాడుతూ సమాజ సేవ చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిలు మున్సిపల్ కార్మికులకు సన్మానాలు చేస్తూ శాలువలు కప్పితే కార్మికుల కడుపులు నిండవని, సరైన వేతనాలను అందిస్తేనే శ్రమకు తగ్గ ప్రతిఫలం ఉంటుందన్నారు.. మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేస్తూ వారికి అర్హతను బట్టి ప్రమోషన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇచ్చిన తీర్పు అనేక సంవత్సరాలు గడిచినా అమలుకు నోచుకోలేదన్నారు. పాలకులకు చిత్తశుద్ధి కరువైందన్నారు. అనంతరం 19 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బావంతి రామస్వామి, ఉపాధ్యక్షులు మాచర్ల మురళి, గూడేల్లి నవీన్, ఎం.యాకయ్య, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి శివ, సహాయ కార్యదర్శి ధర్మారపు రాజు, వేల్పుల సుగుణ, వెంకన్న, కోశాధికారి ఎర్ర సురేష్, కార్యవర్గ సభ్యులుగా సోమయ్య, రమేష్, చంద్రమ్మ, అనిత, రాములమ్మ, గౌరవ అధ్యక్షులుగా కొత్తపల్లి రవిని ఎన్నుకున్నారు.

నిజాం చెరువులో తప్పుడు ఎఫ్‌టీఎల్ మ్యాప్‌లు

అధికారులకు విన్నవించిన బాధితులు

నవతెలంగాణ-మహబూబాబాద్



నిజాం చెరువులను, తమ నివాస గృహాల ప్లాట్లను, చెరువుశిఖం భూమిలో ఉన్నట్లుగా కొంతమంది అధికారులు తప్పుడు మ్యాప్‌లు సృష్టించారని ఇది నిబంధనలకు విరుద్ధమని ఆమ్యాప్‌లను సరి చేయాలని నిజాం చెరువు ముంపు బాధితులు తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అహ్మద్‌ఖాన్, చిత్తలూరి వెంకటేశ్వర్లు, మడత యాదగిరి, ఆసీఫ్, కదిరే యాదగిరి, గీసగాని కుమార్, మల్లంశ్రీను, అజ్మీరావీరభద్రం, ప్రవీణ్ కుమార్, రాంప్రసాద్, వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం ఎ నేటిపారుదల శాఖ ఈఈ సమ్మిరెడ్డిని కలిసి కోరారు. దీనిపై త్వరలోనే పూర్తి స్థాయిలో విచారణ జరిగే అవకాశం ఉందని, అందరికీ న్యాయం జరిగేలా తనవంతుగా ప్రయత్నిస్తానని ఈఈ సమ్మిరెడ్డి తెలిపినట్లు బాధితులు తెలిపారు.

డీఎస్సీ-2024 ఉపాధ్యాయులకు వేతనాలు ఇప్పించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



యాక్ట్ టూ సర్టిఫికెట్ ఇప్పించి డీఎస్సీ-2024 ఉపాధ్యాయులకు వేతనాలు ఇప్పించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ కోరారు. మంగళవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ వివిధ మండల శాఖల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డికి వినతిపత్రం అందించి రమేష్ మాట్లాడారు. 2024 డీఎస్సీ అభ్యర్థులకు వేతనాలు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు బలాష్టి రమేష్, పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు బొల్లం శ్రీనివాస్, చీకటి ఉపేందర్, మల్లెల సాంబయ్య, సంఘ. శ్రీనివాస్, జి.కిషన్, వివిధ మండలాల బాధ్యులు గణపురం. భిక్షపతి, లింగారెడ్డి, యాకయ్య, యాదగిరి, విజయ్‌కుమార్, శివకుమార్, కాసం శ్రీనివాసరావు, గోనే కార్తీక్, జి.సరిరామ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, విద్యార్థినిలకు భరోసా షీ టీమ్స్

షీటీంఎం ఎస్సై సునంధ

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో మహిళలు, విద్యార్థులకు షీ టీమ్స్ భరోసానిస్తున్నాయని, సమస్యల్లో చిక్కుకున్న మహిళలు, బాలికలు, విద్యార్థినిలు అధైర్య పడకుండా షీ టీమ్స్‌ను ఆశ్రయించాలని షీ టీం ఎస్సై సునంధ తెలిపారు. మంగళవారం మహబూబాబాద్ లోని మోడల్ స్కూల్ లో షీ టీమ్స్, భరోసా ఎహెచ్‌టీయూ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారంగా, అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో షీ టీం ఎస్సై సునంద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. విద్యార్థినివిద్యార్థులకు షీ టీం పోక్సో చట్టాలు, ట్రావెల్ షేప్ యాప్ , బాలల రక్షణ చట్టాల (జువైనల్ యాక్ట్) గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా షీ టీం ఎస్సై సునంధ మాట్లాడుతూ షీ టీంను సంప్రదించి ఫిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ప్రత్యేకంగా మహబూబాబాద్ ప్రధాన కూడలిలలో, చౌరస్తాలలో, మండల కేంద్రాలలో షీ టీం పనిచేస్తుందన్నారు. బాధితులు షీ టీం నెంబర్ 8712656935 కానీ 100 కాల్ చేసి వివరాలు తెలపాలని కోరారు. ఈకార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఉపేందర్‌రావు అధ్యాపక బృందం, షీ టీం సిబ్బంది అరుణ, రమేష్, భరోసా స్టాఫ్ రేణుక తదితరులు పాల్గొన్నారు.



చలి వ్యాధుల నుంచి రక్షించుకోవాలి

సబ్ యూనిట్ అధికారి వడ్డే బోయిన శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్‌వాడీ సబ్ సెంటర్ పరిధిలోని పిల్లలను చలి వ్యాధుల నుంచి రక్షించుకోవాలని పీహెచ్‌సీ సబ్ యూనిట్ అధికారి వడ్డబోయిన శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మహబూబాబాద్‌లోని హనుమంతునిగడ్డ, గోగుల మల్లయ్య బజార్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో సబ్ సెంటర్లను సందర్శించి మాట్లాడి చలి తీవ్రత పెరిగినందున చంటి పిల్లలకు, పెద్ద వయసు వారికి వెచ్చని దుస్తులు, షట్టర్లు, చలి కోట్లు వేయాలని సూచించినారు అలాగే నిమోనియా సంబంధించిన వారికి గది వెచ్చగా ఉండేలా చూడాలని తెలిపారు. అంగన్‌వాడీ సెంటర్ నందు పిల్లలను పరీక్షించి వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలనానరు. మున్సిపల్ సిబ్బందితో స్ప్రే చేయించాలని వార్డ్ కౌన్సిలర్ గోగుల అనురాధకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గోగుల అనురాధ ఎంఎల్‌హెచ్‌పీ దీపిక, ఏఎన్ఎం అరుణ, ఆశాలు కళ్యాణి, కోమల రమ్య, అంగన్‌వాడీటీచర్ అంజలి, ఆయా, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు కానిస్టేబుల్ అంజయ్య ఎంపిక

నవతెలంగాణ-మహబూబాబాద్



జార్ఖండ్ రాష్ట్రంలో రాంచీలో జరిగే జాతీయ స్థాయి ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్‌కి మహబూబాబాద్ జిల్లా నుండి బాంబ్ స్క్వాడ్ కానిస్టేబుల్ అంజయ్య ఎంపికైనట్లు ఎఎస్పీ చెన్నయ్య తెలిపారు. జార్ఖండ్ రాంచీ లో 2025 జనవరి 13 నుండి 17 వరకు జరిగే ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్ 2నెలలు సెక్యూరిటీ వింగ్ మోయినాబాద్‌లో ఇంటలిజెన్స్ ఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో ట్రేనింగ్‌కు ఎంపికయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి బాంబ్ స్క్వాడ్ తనిఖీల్లోలో భాగంగా రూం సెర్చ్ విభాగానికి ఎంపికయ్యారన్నారు. ఈసందర్భంగా అంజయ్యను ఏఎస్పీ అభినందించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ అనిల్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి చిత్రలేఖన పోటీలకు హరిపిరాల విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని హరిపిరాల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎర్రబోయిన రామ్‌చరణ్, తోట మహేష్‌లు జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం బి.వెంకటేశ్వరరావు, డ్రాయింగ్ మాస్టర్ నిమ్మల రవిలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌టీపీసీ వారు ఇటీవల ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్రస్థాయి చిత్రలేఖన ఎంపిక పోటీలలో సుమారు 13 వేల పెయింటింగ్స్ పోటీకి వచ్చాయని, అందులో బెస్ట్ వంద పెయింటింగ్స్ ను ఎంపిక చేసి ఆ విద్యార్థులకు సోమవారం హైదరాబాదులోని ఎన్టీపీసీ భవన్ లో 'సేవ్ ఎనర్జీ ఫర్ ఫ్యూచర్ జనరేషన్' అనే అంశంపై రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీ నిర్వహించినట్లు తెలిపారు. అందులో పాఠశాలకు చెందిన ఎర్రబోయిన రామ్ చరణ్ గ్రూప్-ఏ విభాగంలో రాష్ట్రస్థాయి మొదటి బహుమతి పొంది రూ. 50వేలు నగదు, గ్రూప్- బి విభాగంలో తోట మహేష్, తృతీయ బహుమతి రూ.20వేల నగదు గెలుచుకొని డిసెంబర్ 14న ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి చిత్రలేఖన పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఎంపికైన విద్యార్థులను, డ్రాయింగ్ టీచర్ నిమ్మల రవిని గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.రవి, కె.సుధాకరాచారి, మధుకర్‌రెడ్డి, రాజేశ్వర్, నారాయణ, కుమార్, సంపత్‌కుమార్, సీహెచ్.శంకర్, రవీందర్, తస్లీమా సుల్తానా, మహేందర్, డి.సంపత్, చంద్ర ప్రకాష్ ,ఆంజనేయులు, రాజు గ్రామస్తులు మురళీ, ఉప్పలయ్య, సతీష్ తదితరులు . పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో.. రాజ్యాంగ దినోత్సవం

నవతెలంగాణ-బయ్యారం:



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ కుమారస్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగం గురించి, దాని విలువల గురించి, దానిని రచించిన బిఆర్ అంబేద్కర్ గురించి, 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న భారత రాజ్యాంగంలోని అనేక విషయాల గురించి క్లుప్తంగా విద్యార్థులు వివరించారు. అనంతరం విద్యార్థుల చేత భారత రాజ్యాంగం గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో కె.సంతోష్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వీరారంలో.. రాజ్యాంగ దినోత్సవం..

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీ నిర్మల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా రాజ్యాంగ పీఠికను అందరూ సామూహికంగా పఠించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.మధు, ఎం.రవి, పి.జానకి, కె.మరెడ్డి, వి.వెంకట్, వెంకన్న, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై తిరుపతికి సన్మానం..

నవతెలంగాణ-బయ్యారం:



తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా స్థానిక ఎస్సై తిరుపతి రెండు రివార్డులు తీసుకున్న సందర్భంగా మంగళవారం మండల ఎస్సీకాలనీ, అంబేద్కర్ యువజన సంఘం యూత్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ మండల కార్యదర్శి బరిగల ఉపేందర్, సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్ చెరుకుపల్లి నాగమణినరసయ్య, చెరుకుపల్లి వెంకన్న, బాల్యం రవి, జినక తిరుపతిరావు, పోతురాజు విజయరాజు, కందిపాటి నాగరాజు, నెమలి రఘు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంతోనే సమాన హక్కులు..

హెచ్‌ఎం రామ్మోహన్ రావు

నవతెలంగాణ-మరిపెడ



భారత రాజ్యాంగం ద్వారానే సమానత్వం హక్కులు వచ్చాయని హెచ్‌ఎం రామ్మోహన్ రావు అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటీలోని మరిపెడ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్ అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా అధ్యక్షులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తదుపరి ప్రారంభ ఉపన్యాసంలో వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా సమాన అవకాశాలు లభించాయని చెప్పారు. హక్కులతోపాటు బాధ్యతలు సక్రమంగా నిర్వహించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందనిన్నారు. అ రాజ్యాంగాన్ని రచించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను గురించి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీశైలం, లెనిన్, సారయ్య, ఇతర ఉపాధ్యాయులు జనార్ధనాచారి, నెహ్రూ, బాబురావులు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం స్వప్న, ప్రకాష్ సురేష్, జాహెదా, రాజకుమారి, అనిత, మంజూశ్రీ విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

డాటా ఎంట్రీలో జాగ్రత్తలు తీసుకోవాలి: జడ్పీ సీఈవో

నవతెలంగాణ-దంతాలపల్లి



కుల గణన కుటుంబ సర్వే డాటా ఎంట్రీ ప్రాసెస్ లో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని జెడ్పీ సీఈవో పురుషోత్తం తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే డేటా ఎంట్రీ ప్రాసెస్‌ను పరిశీలించారు. ఎన్యుమరేటర్లకు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు జాగ్రత్తగా డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ చంద్ర రాజేశ్వర్, ఎంపీడీవో వివేక్రం, మండల పంచాయతీ అధికారి అప్సర్ పాషా తదితరులు ఉన్నారు.

దివ్యాంగుల సంక్షేమ సంఘం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఇనుగుర్తి

దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా శాఖ వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తుల మస్కర్ ఆధ్వర్యంలో మంగవారం దివ్యంగుల సంక్షేమ సంఘం ఇనుగుర్తి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మంద చంద్రయ్య, ఉపాధ్యక్షులు బూర సాగర్, ప్రధాన కార్యదర్శి ముత్యాల సుజాత, సహాయ కార్యదర్శి దాసరి రజిత, కోశాధికారి పూర్ణ చందర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఓటరు జాబితా పై అభ్యంతరాలు తెలిపాలి

నవతెలంగాణ-గార్ల:

త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆయా గ్రామపంచాయతీలో ఉప ఓటర్ జాబితా ప్రచురించడం జరిగిందని, ఓటర్ జాబితా పై అభ్యంతరాలు ఉంటే స్థానిక అధికారులకు తెలియజేయాలని ఎంపీడీవో మంగమ్మ కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండలంలోని వివిధ రాజకీయ పార్టీలతో ఉప ఓటర్ జాబితాపై సమావేశం నిర్వహించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈసమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ధనియాకుల రామారావు, గంగావత్ లక్ష్మణ్ నాయక్, కట్టె బోయిన శ్రీనివాస్, శీలంశెట్టి రమేష్, మండ రాము గౌడ్, పి.రమేష్ తదితరులు ఉన్నారు.



ఇన్‌స్పైర్ ప్రదర్శనలో ఆకట్టుకుంటున్న ఇండోర్ పోల్యూషన్ రెడ్యూసింగ్ ప్రాజెక్టు

విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-నెక్కొండ



మండలంలోని అప్పల్ రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దలదుల అఖిల్ రూపొందించిన ఇండోర్ పోల్యూషన్ రెడ్యూసింగ్ ప్రాజెక్టు జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పలువురిని ఆకట్టుకున్నది. జిల్లా స్థాయి ఇన్స్‌పైర్‌విద్య వైజ్ఞానిక ప్రదర్శన నర్సంపేట మండలం మహేశ్వరం శివాని పాఠశాలలో మూడు రోజులపాటు జరుగుతోంది. ఇందులో ఫిజికల్ సైన్స్ గైడ్ టీచర్ బూర్గుపల్లి శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో విద్యార్థి అంతర్గత కాలుష్య నియంత్రణ ప్రాజెక్టును రూపొందించి ప్రదర్శించారు. ఇంటిలో వాడే వివిధ రకాల పరికరాలు, ఉత్ప్రేరకాలతో గాలిలో కాలుష్యం పెరుగుతుందని, బెంజీన్, ఫార్మాల్డిహైడ్ తదితర కారకాలు ఇళ్లలో నివసించే వారిలో శ్వాసకోస వ్యాధులకు, దీర్ఘకాలిక అనారోగ్యానికి కారణమవుతున్నాయని చూపించారు. ఈసమస్యను ఎదుర్కొనేందుకు అంతర్గత కాలుష్యాన్ని నియంత్రించి న్యాచురల్ ప్యూరిఫైర్స్‌గా పేరొందిన ఇండోర్ ప్లాంట్స్‌ను పెంచాలని సూచించారు. తక్కువ ఖర్చుతో గాలి నాణ్యతను మెరుగుపరచుతూ ఇంటికి శోభను తెచ్చిపెడతాయని, ఈమొక్కల వినియోగంపై దృష్టి సారించాలని ప్రాజెక్టు ద్వారా తెలియజెప్పారు. మంగళవారం నాటి ప్రదర్శనలో ఈప్రాజెక్టు పలువురిని ఆకట్టుకోగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రాజెక్టును రూపొందించిన విద్యార్థి అఖిల్, గైడ్ టీచర్ శ్రవణ్‌లను అభినందించి ప్రోత్సహించారు.

ఉద్యమనాయకుడికి పరామర్శ

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ ఉద్యమనాయకుడు, నాగారం వాసి తెలంగాణ శ్రీనివాస్ నాయక్‌ను పలువురు పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకోగా అలంఖానిపేటకు చెందిన సురేష్‌గౌడ్, శేఖర్‌గౌడ్, వెంకన్న, రాజు తదితరులు శ్రీనివాస్‌నాయక్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు.

రాజ్యాంగం భారతీయులందరికీ పవిత్ర గ్రంథం..

నవతెలంగాణ-చెన్నారావుపేట



భారత రాజ్యాంగం భారతీయులందరికీ పవిత్ర గ్రంథమని పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం సునీత అన్నారు. మండలం లోని ఉప్పరపల్లి హైస్కూల్‌లో 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం ఎస్.సునీత అధ్యక్షతన సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్, హంస రామకృష్ణల ఆధ్వర్యంలో రాజ్యాంగదినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా రాజ్యాంగం రాసిన ప్రముఖులను గురించి ఉపన్యాస పోటీలు నిర్వహించి, రంగవల్లులతో రాజ్యాంగం గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా చిత్రీకరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాగి శశిధర్, సీహెచ్ మాధవి, ఎల్.మొగిలి, జి.సుందర్, కె.మాధవి, వర్ధెల్లి సతీష్‌కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జహేద్‌లు పాల్గొన్నారు.

ఆర్‌డీఎఫ్‌లో మోడల్ ఎలక్షన్ ఎన్నికలు

నవతెలంగాణ-పర్వతగిరి

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండలం లోని ఆర్‌డీఎఫ్ కల్లెడ పాఠశాలలో మంగళవారం మోడల్ ఎలక్షన్ ఎన్నికలను నిర్వహించారు. 2024-25 సంవత్సరానికి గాను హెడ్ బాయ్ అండ్ హెడ్ గర్ల్ ఆఫ్ ద స్కూల్ ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అశోకచారి, ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాస్ అసిస్టెంట్ హెడ్మాస్టర్ జి.మహేందర్, కో-ఆర్డినేటర్స్ ఆర్.అనిల్, ఎ.సంతోష్, జి.రమేష్ ఎలక్షన్ ఆఫీసర్స్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు లాడే జయంత్, ఎం.రవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం పాల్గొని ఎన్నికల్లో గెలిచిన విద్యార్థులను సింధుజ, వి.తపస్విని, కె.భరత్, పి.వినయ్ తదితరులను అభినందించారు.

నేడు నీటిసరఫరా బంద్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగర పరిధి ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ దేశాయి పేట పరిధిలో నేడు(బుధవారం) నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు బల్దియా ఈఈ శ్రీరామోజు శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిల్టర్ బెడ్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో మర మ్మతు పనులతో పాటు లీకేజీలు అరికట్టే పనులు కొనసాగు తున్నందున ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ దేశాయిపేట పరిధిలోని ప్రాంతాలలో గల ఆవాసాలకు నేడు నీటి సరఫరా ఉండదని నగర ప్రజలు ఈవిషయా న్ని గమనించి సహకరించాలని ఈఈ కోరారు.

పిల్లలు గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలి

ఎంపీడీవో శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణులకు పౌష్టిక ఆహారాన్ని సకాలంలో అందించాలని, అలాగే వారిపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో శంకర్ నాయక్ సూచించారు. పర్వతగిరి మండలంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు తగు సూచనలు చేశారు. పిల్లలు, గర్భిణీ స్త్రీ పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జాటోతు సుమిత్ర, పంచాయతీ కార్యదర్శి రఘులు పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

మండల పశు వైద్యాధికారి కె.రాజు

నవతెలంగాణ-పర్వతగిరి

పశువుల ఆరోగ్యం పట్ల రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ కె.రాజు తెలిపారు. పర్వతగిరి మండలం లోని దుపతండా గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన గాలికుంటు వ్యాధుల నివారణ టీకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 111పశువులు రాగా 48 ఎదుకురాని 28దూడలకు నట్టల నివారణ మందులు, 8 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపినట్లు తెలిపారు. ఈ శిబిరంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ కె.రఘువీర్, గోపాలమిత్రలు డి.కుమారస్వామి, పి.వెంకటేశ్వర్లు, టి ఉపేందర్, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత

రూ.43 వేల 500 ఆర్థికసాయం అందజేత..

నవతెలంగాణ- చెన్నారావుపేట



అగ్ని ప్రమాదం వల్ల నష్టపోయిన కుటుంబానికి అండగా మిత్ర బృందం ఆర్థికసాయం చేశారు. మండలం లోని అమీనాబాద్ గ్రామానికి చెందిన పోతరాజు మహేష్ తన జీవనాధారమైన టెంట్‌హౌస్ సామాను అగ్ని ప్రమాదానికి గురై రూ.15 లక్షల విలువైన వస్తువులు పూర్తిగా దగ్ధమైన విషయం తెలుసుకున్న మిత్రులు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.43,500 ఆర్థిక సాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో మిత్ర బృందం పాల్గొన్నారు.

బీసీల జనాభా ప్రకారం అవకాశాలు కల్పించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ



బీసీల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలలో, విద్య ఉపాధిలో అవకాశాలు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా నిర్మాణ బాధ్యుడు పంజాల రమేష్ అన్నారు. మంగళవారం శివనగర్ లోని సీపీఐ కార్యాలయంలో ఓర్సు రాజు అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా బాధ్యులు పంజాల రమేష్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్మియా, చింతకింది కుమారస్వామిలు మాట్లాడుతూ దేశంలో భూస్వామ్య పెట్టుబడిదారి వర్గం రాజ్యాంగాన్ని అడ్డుపెట్టుకొని సమాజంలోని బీసీలను, ఉత్పత్తి శక్తులను అణగదొక్కుతూ రాజ్యాంగ ఫలాలను అందనీయకుండా చేస్తున్నారన్నారు. హక్కుల సాధన కోసం బీసీలంతా రాజకీయాలకు, మతాలకు అతీతంగా ఐక్యం కావాలని కోరారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటూనే ప్రజాస్వామ్య బద్ధంగా బీసీల హక్కుల కోసం పోరాటాలకు భవిష్యత్తులో సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు చీకటి ప్రకాష్, చిట్యాల సువర్ణ, శారద, సౌందర్య, సాంబయ్య, స్వామి, నరేందర్, మూర్తి, అనిల్, కిరణ్, రమేష్, శ్రీనివాస్, వినయ్, భద్రయ్యలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలలో పత్తికి మద్దతు ధర కల్పించాలి

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్

సీసీఐ కార్యాలయం ఎదుట రైతు సంఘం ధర్నా

నవతెలంగాణ-కాశిబుగ్గ



రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాలలో పత్తికి కనీస మద్దతు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం తెలంగాణ పత్తి రైతుల సంఘం ఆధ్వర్యంలో వరంగల్ లోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, సీసీఐ అసిస్టెంట్ మేనేజర్ దేవేందర్ రఘువంశీకి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూడ్ శోభన్‌లు మాట్లాడుతూ జాతీయంగా, అంతర్జాతీయంగా పత్తి బేళ్ళ, సీడ్‌కు డిమాండ్ ఉన్నప్పటికీ మార్కెట్‌లో పత్తి రేట్లు నామమాత్రంగా ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. గత సంవత్సరం ఇదే సీజన్‌లో పత్తి ధర క్వింటాకు రూ.9వేలు ఉండగా ప్రస్తుతం రూ.6,800 మించకపోవడంతో రైతులు మంచి ధర కోసం చూస్తున్నారన్నారు. పత్తి పంటకు కేంద్రం మద్దతు ధర రూ. 7521 ప్రకటించినప్పటికీ తేమశాతం, నాణ్యత పేరుతో ధరలు తగ్గిస్తూ సీసీఐ కేంద్రాలలో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. దీంతో పత్తిని అమ్మడానికి రైతులు వెనుకడుగు వేస్తూ ఇళ్లలోనే నిల్వ చేసుకోవడంతో మార్కెట్‌లో కొనుగోళ్లు పడిపోయాయన్నారు. వ్యవసాయ మార్కెట్లలో ప్రవేట్ వ్యాపారులు పత్తిని క్వింటాకు రూ.6400 నుండి రూ. 6800 వరకు మాత్రమే కొనుగోలు చేయడంతో రైతులు క్వింటాకు రూ. 700 నుండి 1100 వరకు నష్టపోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో వాగ్దానం చేసిన విధంగా పత్తి క్వింటాకు రూ.475 బోనస్ ఇవ్వాలన్నారు.

తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక

తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా వరంగల్ జిల్లాకు చెందిన పుచ్చకాయల కృష్ణారెడ్డి ఎన్నికవగా, కో-కన్వీనర్లుగా వాంకుడోతు కోబల్ (భద్రాద్రి కొత్తగూడెం), వాసిరెడ్డి ప్రసాద్ (ఖమ్మం), మార్తినేని పాపారావు (మహబూబాబాద్), భూక్య చందు నాయక్ (జనగాం), చెల్పూరి రాము (కరీంనగర్), కమిటీ సభ్యులుగా తుళ్లూరి నాగేశ్వరరావు (ఖమ్మం), గడ్డిపాటి రాజారావు (మహబూబాబాద్), చల్ల నరసింహారెడ్డి, కడియాల వీరాచారి (వరంగల్), మంగ బీరయ్య(జనగాం), గారేంపల్లి సంతోష్ (కరీంనగర్), మడిగే నాగరాజు (హనుమకొండ)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పత్తి కొనుగోలు కేంద్రాలు సందర్శించాలని, పత్తి రైతుల సమస్యలపై కలెక్టర్ కు వినతి పత్రం అందించాలని, జిల్లా పత్తి రైతుల సదస్సులు ఏర్పాటు చేయాలని తెలంగాణ పత్తి రైతుల రాష్ట్ర సదస్సు కర్తవ్యాలను తీసుకుంది.

దోచుకునే విధానాలు మానకపోతే గుణపాఠం తప్పదు..

రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఉత్పత్తి ఖర్చులను, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి రైతులను, కార్మికులను కూలీలను దోచుకునే విధానాలు మానకపోతే ప్రజా ఉద్యమాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం తప్పదని రైతు కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. మంగళవారం రైతు కార్మిక సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు రైతులు కార్మికులు, కూలీలు భారీ నిరసన ర్యాలీ చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈసందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్, కో-కన్వీనర్లు వీరగోని శంకరయ్య, సోమిడి శ్రీనివాస్, ఇసంపల్లి బాబు, చిర్ర సూరి, ఈర్ల పైడి కార్మిక సంఘాల బాధ్యులు ముక్కెర రామస్వామి, గన్నారపు రమేష్, సుంచు జగదీశ్వర్, అక్కెనపల్లి యాదగిరి, నున్న అప్పారావు, అర్షం అశోక్, బండి కోటేశ్వర్, సుధమల్ల భాస్కర్, కొత్తూరి ఇంద్రసేనలు మాట్లాడుతూ రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంటలు పండించి సమాజం బతకడానికి అహర్నిశలు కష్టపడుతుంటే పండించిన పంటలకు సరైన మార్కెట్ సౌకర్యం కల్పించి ఎరువులు, విత్తనాలు ఇతర ఇన్‌పుట్స్ ఉచితంగా అందించవలసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని విస్మరించి కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా రాయితీలు కల్పిస్తూ రైతుల వ్యవసాయాన్ని దివాలా తీస్తూ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి రైతులను ఆత్మహత్యలకు పురికోల్పుతున్నారని మండిపడ్డారు. మరోవైపు ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి చేసేందుకు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయకుండా వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకువచ్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాల రూపకల్పన చేస్తున్నారని మండిపడ్డారు. కుసుంబ బాబూరావు గంగుల దయాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు చుక్క మొగిలి, మంద రవి, ఓదెల రాజన్న, ఎండీ.మాషుక్, సిరిబొమ్మల భాస్కర్, కందిక చెన్నకేశవులు, మాలోతు సాగర్, బన్న నర్సింగం, ఎలకంటి రాజేందర్, అయిత నగేష్, మల్లికార్జున్ ఐలయ్య, గోవర్ధన్‌చారి, గోవర్ధన్ రాజ్, హంసల్‌రెడ్డి, కొమురయ్య సదానందం, హసీనా, పాషా ఎల్లయ్య, రవి, నర్సయ్య, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమకారుల సంఘం అధ్యక్షునిగా సాగర్‌రెడ్డి ఎన్నిక

నవతెలంగాణ-సంగెం

తెలంగాణా రాష్ట్ర ఉద్యమ కారుల సమితి పరకాల నియోజకవర్గ కన్వీనర్‌గా పూలుగు సాగర్‌రెడ్డిని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి టీఆర్‌యూస్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా నాయకులు మేడిపల్లి శోభన్ బాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించి ఉమ్మడి పరకాల నియోజకవర్గ కన్వీనర్‌గా పూలుగు సాగర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. నియోజక వర్గ సమన్వయ సభ్యులుగా బొంపల్లి దిలీప్‌రావు, యార బాలకృష్ణ, ఊర రవీందర్, రవి యాదవ్, దామెరుప్పుల శంకర్, దామెర మొగిలి, కత్తెరశాల దామోదర్, తరగల ప్రసాద్ జున్న రాజులు ఎన్నికయ్యారు. జిల్లా కమిటీకి పంపడానికి గుర్రం రఘును ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈకార్యక్రమంలో సంగెం మండల కన్వీనర్‌గా ఉండిల రాజు, గీసుగొండ గ్రామీణ మండల కన్వీనర్‌గా సిరిసే శ్రీకాంత్, గీసుగొండ అర్బన్ మండల కన్వీనర్‌గా వి.విజయకుమార్, ఆత్మకూరు మండల కన్వీనర్‌గా అంకతి రవి(ఎర్రన్న), నడికూడ మండల కన్వీనర్‌గా లింగాల తిరుపతి, దామెర మండల కన్వీనం గా పోలేపాక ఆరోగ్యంలు ఎనినకయ్యారు.

మాజీ జడ్పీటీసీ ఇంటి ఎదుట బాధితుల ఆందోళన

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ బాలాజీ నగర్ ప్రాంతానికి చెందిన తూర్పాటి సారయ్య (ప్రస్తుత కార్పొరేటర్ భర్త) ఇంటి ఎదుట మంగళవారం సుందరయ్య నగర్ ప్రాంతానికి చెందిన బాధిత దంపతులు పెట్రోల్ బాటిల్‌తో నిరసన వ్యక్తం చేశారు. బాధితుడు గంద్రాతి భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం బాలాజీ నగర్ ప్రాంతానికి చెందిన మాజీ జడ్పీటీసీ తూర్పాటి సారయ్య తన వద్ద అప్పుగా తీసుకున్న డబ్బులు ఇవ్వడం లేదన్నారు. చివరగా నాలుగు నెలలు వాయిదా పెట్టారని, సారయ్య పెట్టిన వాయిదా కూడా దాటడంతో తాను సారయ్యను డబ్బులు అడగగా తన వద్ద ప్రస్తుతం డబ్బులు లేవని నన్ను ఎవరు ఏమి చేయలేరని సమాధానం చెప్పారని, దీంతో సారయ్య ఇంటిముందు పెట్రోల్ బాటిల్ తో బైఠాయించి నిరసన వ్యక్తం చేసినట్లు అయన తెలిపారు. విషయం తెలిసిన సుమాముల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇరు వర్గాలతో మాట్లాడారు.

రైతులు అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రైతులు నిల్వ చేసే మాంసం పద్ధతులు, ఆధునిక యంత్రాలు విలువ ఆధారిత మాంసం ఉత్పత్తుల గురించి అవగాహన పెంచుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రాజన్న తెలిపారు. ఆత్మ వరంగల్ జిల్లా వారి సౌజన్యంతో కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం విలువ ఆధారిత మాంసం ఉత్పతుల మీద ఆరు రోజులు వృత్తి నైపుణ్యం శిక్షణ కార్యక్రమం పర్వతగిరి మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈకార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రాజన్న మాట్లాడుతూ ఈ యొక్క శిక్షణ కార్యక్రమం ద్వారా రైతులు మాంసం నిల్వ చేసే పద్ధతులు, ఆధునిక యంత్రాలు, విలువ ఆధారిత మాంసం ఉత్పత్తుల గురించి రైతులు అవగాహన పెంచుకోవాలని, ఈయొక్క ఆరు రోజుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. అదేవిధంగా డాక్టర్ అరుణ జ్యోతి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త రైతులకు మాంసం యొక్క ఉత్పత్తుల వల్ల ఉండే ప్రయోజనాలు, మాంస ఉత్పత్తుల పరిశ్రమలు ఎలా ఉన్నాయి ఈ యొక్క వ్యాపార సరళిలో తెలుసుకోవాల్సిన అంశాల గురించి చర్చించారు. ఈకార్యక్రమంలో సెర్ప్ డీపీఎం సరిత, ఏపీఎం కృష్ణమూర్తి, స్థానిక వ్యవసాయ అధికారి ప్రశాంత్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

డాటా ఎంట్రీలో తప్పులు లేకుండా పూర్తి చేయాలి

మండల ప్రత్యేకాధికారి నీరజ

నవతెలంగాణ-పర్వతగిరి



కుల గణన డాటా ఎంట్రీ లో ఎలాంటి తప్పులకు తావులేకుండా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎం.నీరజ ఎన్యుమరేటర్లకు సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ కులగణన డాటా ఎంట్రీని ఆమె పరిశీలించారు. డాటా ఎంట్రీ జరుగుతున్న తీరును పరిశీలించి ఆపరేటర్‌లకు తగు సూచనలు జారీ చేసి, ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా సకాలంలో డాటా ఎంట్రీని పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో మాలోతు శంకర్‌నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫిజికల్ డైరెక్టర్ దేవులకు సన్మానం..



నవతెలంగాణ-నల్లబెల్లి

విద్యార్థులను తీర్చిదిద్దుతూ మండల, జిల్లా, రాష్ట్రస్థాయి జాతీయస్థాయిల్లో అన్ని క్రీడా రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దుతూ ఎంపిక చేయిస్తూ అహర్నిశలు విద్యార్థుల కోసం కృషి చేసిన మండలంలోని మూడుచెక్కలపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.దేవులను మంగళవారం నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించి చిరు జ్ఞాపకాలను అందించారు. ఈకార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఏవో పరశురాములు, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్, పాఠశాల వార్డెన్ వీరమ్మ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు దుప్పట్లు మంకీక్యాంప్‌లు అందజేత

మానవత్వం చాటుకున్న డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి

నవతెలంగాణ-నల్లబెల్లి

రోజురోజుకు పగటి ఉష్ణోగ్రతలు తగ్గిపోయి చలి తీవ్రత ఎక్కువ అవుతున్న క్రమంలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడకూడదని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మంగళవారం దుప్పట్లు అందించి మానవత్వం చాటుకున్నారు. మండలంలోని మూడుచెక్కలపల్లి ఆశ్రమ పాఠశాల బాలికలకు తన సొంత ఖర్చులతో కలెక్టర్ అనుమతితో విద్యార్థులకు దుప్పట్లు, మంకీ క్యాప్‌లు అందించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ ఏవో పరశురాములు, పాఠశాల వార్డెన్ వీరమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి

కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రతిఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణ కోసం కృషి చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ అన్నారు. మండలం లోని అన్నారం షరీఫ్ గ్రామంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నేటి యువత రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలని, రాజ్యాంగాన్ని మనం రక్షించుకున్నట్లయితే దేశాన్ని రక్షించుకున్నట్లేనన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కన్వీనర్ ఆబర్ల రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం లోని చింత నెక్కొండ, గోపనపల్లి గ్రామాల్లో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గటిక సుష్మా మహేష్, మాజీ ఎంపీటీసీయాలాద్రి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్, హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గటిక మల్లయ్య, నాయకులు శ్రీధర్, రఘు, నరేష్, మల్లయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, మిట్టపెల్లి నాగార్జున, మంద రవీందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలో ప్రజా రోడ్డు ఆక్రమణ స్థలాన్ని వర్ధన్నపేట రెవెన్యూ అధికారులు, ఎస్సారెస్పీ అధికారులు మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ రోడ్డు ఆక్రమణపై నవతెలంగాణ పత్రికలో వచ్చిన కథనాలకు అధికారులు స్పందించి ఎస్సారెస్పీ కెనాల్ స్థలంతో పాటు గతంలో ఉన్న రోడ్డు ఏమేరకు ఉందనే వివరాలను సేకరించారు. గతంలో ఉన్న మెటల్ రోడ్డు నమూనాలు ఉన్నట్లు గుర్తించారు. సర్వేయర్ ద్వారా స్థలాలను పరిశీలించారు. రోడ్డు ఆక్రమణపై పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, తహసీల్దార్‌కు నివేదిక సమర్పిస్తామని రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అసిఫ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సారెస్పీ ఏఈ మల్సూర్, గ్రామ రైతులు పలువురు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో.. రాజ్యాంగ దినోత్సవం

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు తెలంగాణ అంబేద్కర్ సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను నరసయ్య, ప్రజాసంఘాల నాయకులు జక్కి శ్రీకాంత్, మహేష్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చూపిన మార్గం పట్ల రాజ్యాంగానికి గౌరవం విలువల పట్ల మెదలాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య రెవల్యూషన్ సోషలిస్ట్ పార్టీ ఆర్ఎస్‌పీ జిల్లా కార్యదర్శి వల్ల కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు దుబ్బ యాకయ్య, వర్ధన్నపేట నియోజకవర్గం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య, ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి, అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, అయిత సమ్మయ్య, రమేష్, సుమల, మంజుల, రాధిక, అనూష, తదితరులు పాల్గొన్నారు.

భారత దేశానికి రాజ్యాంగమే దిక్సూచి

నవతెలంగాణ-రాయపర్తి



భారత దేశానికి రాజ్యాంగమే దిక్సూచి వంటిదని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. భారత రాజ్యాంగం 75వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఐత జంపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చేసిన తహశీల్దార్ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ చైర్మన్ ఐత రాజు మాదిగలు విచ్చేసి మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మాచర్ల పరమేశ్వర్, గారె సందీప్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గారె నరేష్, పిరని ప్రవీణ్, రాము, ప్రశాంత్, మధు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు వివరించేందుకే కళాయాత్ర

తెలంగాణ సాంస్కృతిక సారథి నెల్లుట్ల సుమన్



నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ఏర్పడి ఒక ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు, విజయాలను ప్రజలకు వివరించేందుకు ప్రజా పాలన విజయోత్సవ కళాయాత్రను ప్రారంభించినట్లు తెలంగాణ సాంస్కృతిక సారథి నెల్లుట్ల సుమన్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో, మండలంలోని లెంకలపల్లి, నందిగామ గ్రామాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పల్లె పల్లెకు పాటలు పాడుతూ, నత్యాలు చేస్తూ ప్రజా పాలన విధానాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కళాకారులు యోచన తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, గాదపాక బాబు, బెరిగల రవీందర్, తాళ్లపల్లి అశోక్, మహిళ సంఘా సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొత్తపల్లి గ్రామాన్ని సందర్శించిన సెంట్రల్ అధికారులు

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనితీరుతో పాటు గ్రామపంచాయతీ రికార్డులను సెంట్రల్ పరిశీలించారు. పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, గ్రామంలో జరుగుతున్న ప్రభుత్వ అధికార కార్యక్రమాలపై సెంట్రల్ అధికారులు వివరాలు తెలుసుకున్నారు ప్రభుత్వం ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై వారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంగళవారం వర్ధన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో, వెంకటరమణ, ఎంపిఓ ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు ఎ.రామారావు, పి.మురళీకృష్ణ,రాజు ఈసీలు గ్రామ పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.